తెలంగాణ జాతీయ దినపత్రిక
సంపుటి : 4
సంచిక : 32
పేజీలు - 8
వెల- రూ 5:00
prajamantalu.com

# ప్రజా మంటలు

ఎడిటర్ : సిహెచ్.వి. ప్రభాకర్ రావు

గురువారం 22, జూన్-2023

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak,Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri

## కామినేని గ్రూపులపై ఇడి దాడులు




2లో..

## కాంగ్రెస్‌లో చేరికల కదలిక

- కోమటిరెడ్డితో కలిసి జూపల్లి, పొంగులేటితో చర్చ
- కాంగ్రెస్‌లో చేరాలంటూ ఇద్దరు నేతలకు ఆహ్వానం
- నేడు ఢిల్లీలో రాహుల్‌ను కలవనున్న రేవంత్
- తమ మధ్య విభేదాలు లేవంటూ కోమటిరెడ్డి కొత్తరాగం



హైదరాబాద్,జూన్21(ప్రజామంటలు) : మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి, మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావులు కాంగ్రెస్ పార్టీ లో చేరేందుకు రంగం సిద్దం అయ్యింది. ఈ ఇద్దరు నేతలను కాంగ్రెస్‌లోకి పిసిసి చీఫ్ రేవంత్ రెడ్డి ఆహ్వానించారు. ఎంపి కోమ టిరెడ్డి వెంకట్ రెడ్డితో కలసి వెళ్లిన రేవంత్ వీరిని పార్టీలోకి ఆహ్వానించారు. తాజాగా కాంగ్రెస్ పార్టీ కీలక నేతలతో మరోసారి పొంగులేటి, జూపల్లిల భేటీ జరిగింది. ఈ భేటీ కోసం కోమటిరెడ్డి నివాసానికి రేవంత్ వెళ్లడం ఆసక్తికరంగా మారింది. మీ ఇంటికి వస్తానని కోమటిరెడ్డికి రేవంత్ ముందుగానే సమాచారం ఇచ్చినట్టు తెలుస్తోంది. అక్కడి నుంచి బయలుదేరి ఇద్దరూ కలిసి జూపల్లి నివాసానికి వెళ్ళారు. జూపల్లి నివాసంలో ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి, ఆయన కుమారుడు రాజేష్ రెడ్డితో భేటీ అయ్యారు. జూపల్లి ఇంటి నుంచి తిరిగి నేతలంతా కలిసి పొంగులేటి ఇంటికి చేరుకున్నారు. అక్కడ వారంతా కలిసి చర్చించారు. ఇదిలావుంటే తమ మధ్య రాజకీయ పరంగా ఎలాంటి బేధాభిప్రా యాలు లేవని.. కలసే ఉన్నామని.. కలిసే ఉంటామని కోమటిరెడ్డి వెంకటరెడ్డి స్పష్టం చేశారు.

మిగతా 7లో..

## నారువేసుకునే రైతులకు ఊరట

- నాట్లు ఆలస్యం కాకుండా నిజాం సాగర్ నీరు
- 1500 క్యూసెక్కులు విడుదల చేసిన స్పీకర్ పోచారం
- అవసరమైతే కొండపోచమ్మ నుంచి

2లో..



### కాళేశ్వరం నుంచి రంగనాయక

## సాగర్‌కు నీరు

- 2 టిఎంసిలు విడుదల చేసిన మంత్రి హరీష్ రావు
- వర్షాలు ఆలస్యం కావడంతో నీటి విడుదల
- యోగా నిత్యజీవితంలో భాగం కావాలని పిలుపు



సిద్ది పేట,జూన్21(ప్రజామంటలు) :వర్షాభావ పరిస్థితుల్లో రైతులను ఆదుకోవడమే ప్రథమ కర్తవ్యమని మంత్రి హరీశ్ రావు అన్నారు. రాష్ట్రంలో వర్షాలు ఆలస్యమవ డంతో సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు కాళేశ్వరం ప్రాజెక్టు నుంచి రంగయనాక సాగర్‌లోకి 2టీఎంసీల గోదావరి నీటిని మంత్రి విడుదల చేశారు. దీంతో మల్లన్నసాగర్, కొండపోచమ్మ సాగర్‌కు నీళ్లు వెళ్లనున్నాయి. దీతో కాలువల ద్వారా పంటలకు విడుదల చేస్తారు. మరోవైపు వానాకాలం

మిగతా 7లో..

## వచ్చే ఎన్నికల్లో గెలుపే లక్ష్యం

### రిజర్వ్ డ్ స్థానాల్లో బలపడేలా వ్యూహం

### ఎస్సీ, ఎస్టీ స్థానాలపై కాంగ్రెస్, బిజెపిల గురి



హైదరాబాద్,జూన్21(ప్రజామంటలు) : కాంగ్రెస్, బిజెపిలు ఇప్పుడు ఒకే ఎజెండాతో పనిచేస్తున్నాయి. వచ్చే ఎన్నికల్లో గెలవడమెలా అన్నదే వారి లక్ష్యంగా ఉంది. అందుకే రిజర్వుడు స్థానాలపై గురిపెట్టారు. ఎస్సీ,ఎస్టీ నియోజకవర్గాల్లో వారి ప్రాబల్యం చాటుకోవాలని చూస్తున్నారు. ఆయా నియోజకవర్గాలపై ఫోకస్ పెట్టారు. ఇప్పటికే బిజెపి దీనిపై గట్టిగానే కృషి చేస్తోంది. కాంగ్రెస్ కూడా ఈ స్థానాలపైనే పట్టు కోసం పనిచేస్తోంది. ఎస్సీ, ఎస్టీ నియోజకవర్గాల్లో తాము బలహీనట్లు గుర్తించారు. అందుకే బలపడాలని చూస్తున్నారు. తిరిగి ఆయా నియోజకవర్గాల్లో బలపడాలని ఆరాటపడుతున్నారు. గతంలో పంజాబ్‌లో అమలు చేసిన విధానం సత్ఫలితాలను ఇచ్చిందని, అదే విధానాన్ని తెలంగాణలో అమలు చేయాలని కాంగ్రెస్ ఆరాటపడుతోంది. 'రిజర్వ్ డ్ నియోజకవర్గాల్లో లీడర్ షిప్ డెవలప్ మెంట్ మిషన్' పేరుతో గతంలో కాంగ్రెస్ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించింది. తిరిగి ఇప్పుడు దానినిపునరుద్దరించుకుని ముందుకు సాగాలని కాంగ్రెస్ చూస్తోంది. ఈ నియోజకవర్గాల్లో లీడర్ షిప్ డెవలప్ మెంట్ ద్వారా పార్టీని మరింత పటిష్ఠ పరిచేందుకు రెండు పార్టీలు వ్యూహాలు పన్నుతున్నాయి. దేశంలో బీజేపీ ప్రభుత్వం దళితుల హక్కులను కాలరాస్తోందని కాంగ్రెస్ నేతలు మండిపడ్డారు. రాష్ట్రపతి అభ్యర్థిగా దళితుడిని గెలపించినా వారిపై దాడులు ఆగడం లేదని వాదిస్తోంది.తెలంగాణ రాష్ట్రంలో దళిత, గిరిజనులకు తీరని అన్యాయం చేశారని రేవంత్ ఆరోపించారు. దళితులకు మూడెకరాల వాగ్దానం ఏమైంది? అని నిలదీశారు. ఇచ్చిన హామీలను గాలికొదిలేసిన కేసీఆర్ రిజర్వేషన్ల పేరుతో మరోసారి ప్రజలను వంచిస్తున్నారని అన్నారు. దళితబందు వంచన పథకమే తప్ప వారిని ఉద్దరించేది కాదని వాదిస్తున్నారు. మొదటి సంతకంతోనే రిజర్వేషన్లు ఇస్తామని చెప్పిన ప్రభుత్వం ఇప్పుడు ఏం చేస్తోందని మండిపడ్డారు. జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు రాజ్యాంగ హక్కు

మిగతా 7లో..

## అభివృద్దిని కళ్లతో చూడలేని కాంగ్రెస్



- అభివృద్దిని కళ్లతో చూడలేని కాంగ్రెస్
- దశాబ్ది దగా పేరుతో నిరసలనపై ఆగ్రహం
- ప్రజలు రోమారు వారికి బుద్ది చెబుతారు
- కాంగ్రెస్ తీరుపై మండిపడ్డ మంత్రి జగదీశ్ రెడ్డి
- సూర్యాపేటలో ఒలంపిక్ రన్‌కు పచ్చజెండా

వివరాలు 2లో..

## రాష్ట్రంలో పెట్టుబడుల వెల్లువ

### పెట్టుబడి పెట్టనున్న లాయిడ్స్ సంస్థ

### ట్విట్టర్ ద్వారా తెలియచేసిన కెటిఆర్

హైదరాబాద్,జూన్21(ప్రజామంటలు) :రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు పలు అంతర్జాతీయ సంస్థలు తరలి వస్తున్నాయి. ఇప్పటికే ప్రపంచ దిగ్గజ కంపెనీలు తమ కార్యకలాపాలను హైదరాబాద్ నుంచి ప్రారంభించాయి. తాజాగా బ్రిటన్‌కు చెందిన ప్రఖ్యాత బ్యాంకింగ్ సంస్థ లాయిడ్స్ గ్రూప్ రాష్ట్రంలో పెట్టుబడి పెట్టేందుకు ముందుకు వచ్చింది. ఈ విషయాన్ని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ ట్విట్టర్ వేదికగా ప్రకటించారు. లాయిడ్స్ గ్రూప్ సంస్థ ప్రతినిధులు మంత్రి కేటీఆర్‌తో భేటీ అయ్యారు.తమ సాంకేతిక కేంద్రాన్ని త్వరలో హైదరాబాద్‌లో ప్రారంభించేందుకు లాయిడ్స్ బ్యాంకింగ్ గ్రూప్ ముందుకు వచ్చినట్లు కేటీఆర్ తెలిపారు. తొలి ఆరు నెలల్లోనే 600 మందిని లాయిడ్స్ బ్యాంకింగ్ గ్రూప్ నియమించుకోనుంది. అమెరికా, యూకే పర్యటనల్లో భాగంగా మే 13వ తేదీన లాయిడ్స్ బృందంతో సమావేశమైనట్లు కేటీఆర్ తెలిపారు. అతి తక్కువ వ్యవధిలోనే హైదరాబాద్‌లో తమ కార్యకలాపాలు ప్రారంభించడంపై మంత్రి కేటీఆర్ సంతోషం వ్యక్తం చేశారు. 2.8 కోట్లకు పైగా కస్టమర్లతో రిటైల్ అండ్ వాణిజ్య విభాగాల్లో లాయిడ్స్ సంస్థ సేవలందిస్తుంది.

## ప్రజల ఆశలు కాలరాసిన కెసిఆర్

### ఖమ్మంలో భారీ బహిరంగ సభ పెడతాం: రేవంత్



హైదరాబాద్,జూన్21 : తెలంగాణ ప్రజల ఆశలను సీఎం కేసీఆర్ కాలరాశారని పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఆరోపించారు. జూబ్లీహి ల్స్‌లోని మాజీ ఎంపీ పొంగులేటి నివాసానికి వెళ్లిన రేవంత్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, చిన్నారెడ్డి, మల్లు రవి తదితరులు పొంగులేటి, అతని మిత్రబృందం కాంగ్రెస్‌లో చేరాలని ఆహ్వానించారు.అనంతరం రేవంత్‌రెడ్డి మీడియాతో మాట్లా డుతూ.. కేసీఆర్ వ్యతిరేక రాజకీయ పునరేకీకరణ దిశగా పలువురు నేతలను కాంగ్రెస్‌లోకి ఆహ్వానిస్తున్న ట్టు చెప్పారు. పొంగులేటితో పాటు ఇతర నేతల చేరిక, కలయిక తెలం గాణకు ఉజ్వల భవిష్యత్తును ఇస్తుందన్నారు.'తెలంగాణ ఏర్పాటుకు ప్రొఫెసర్ జయశంకర్ పరితపిం చారు. తెలంగాణ జాతిపితగా జయశంకర్‌ను 4 కోట్ల మంది గౌరవించుకున్నారు. తొలిదశ, మలిదశ ఉద్యమంలో ఆయన క్రియాశీలపాత్ర పోషించారు. తెలంగాణ ఉద్యమానికి సిద్ధాంత కర్తగా పేరుగాంచారు. కానీ, ఆయన ఆశించిన ఫలితాలు రాలేదు. కేసీఆర్ కుటుంబం కోసం తెలంగాణ వనరులను కబ్జా చేశారు. కేసీఆర్ కుటుంబానికి తప్ప ఇతరులకు ప్రయోజనం చేకూరలేదు. రాజకీయ ప్రయోగశాలలో తెలంగాణను వేదికగా మార్చారు. తెలంగాణలో రాజకీయ పరిణామాలపై పార్టీ అధిష్ఠానంతో చర్చిస్తాం. త్వరలో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, సోనియాగాంధీ, రాహుల్ గాంధీతో సమావేశమవుతాం. ఖమ్మంలో కనీవిని ఎరుగని రీతిలో భారీ బహిరంగ సభ నిర్వహిస్తాం' అని రేవంత్‌రెడ్డి తెలిపారు.

## తెలంగాణ ఆలయాల్లో ఆధ్యాత్మిక దినోత్సవం

- ఆలయాలకు మహర్దశ తీసుకు వచ్చిన కెసిఆర్
- 6,641 ఆలయాలకు ధూపదీప నైవేద్య పథకం
- యాదాద్రి కార్యక్రమంలో పాల్గొన్న మంత్రులు



యాదాద్రి,జూన్21 : స్వపరిపాలనలో తెలంగాణ సొంత అస్థిత్వంతో కూడిన ఆధ్యాత్మిక శోభను సంతరించుకుందని రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి అల్లో ఇంద్రకరణ్‌రెడ్డి అన్నారు. దశాబ్ది వేడుకల్లో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా అన్ని ఆలయాల్లో ఆధ్యాత్మిక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. యాదగిరిగుట్ట వ్రత మండపంలో దేవాదాయశాఖ నిర్వహించిన వేడుకల్లో మంత్రులు ఇంద్రకరణ్‌రెడ్డి, జగదీశ్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా కొత్తగా 2,043 దేవాలయాలకు ధూపదీప నైవేద్య పథకం అమలుకు శ్రీకారం చుట్టారు. అర్చకులకు ధూపదీప నైవేద్య నియామక పత్రాలను మంత్రులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాకముందు.. వచ్చిన తర్వాత పరిస్థితులు ఎలా ఉన్నాయో మనమందరం చూస్తున్నామన్నారు. తెలంగాణ ఆవిర్భవించి 9 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ప్రభుత్వం ఘనంగా దశాబ్ది ఉత్సవాలను నిర్వహిస్తుందన్నారు. ఆధ్యాత్మిక చింతన కలిగిన సీఎం కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం ఈ ప్రాంత సంస్కృతి, సాంప్రదాయాలు, ఆలయాలు, పండుగల, వేడుకలకు ప్రాధాన్యం కల్పించడంతో ఆధ్యాత్మిక వైభవం ఉట్టిపడుతుందన్నారు. స్వరాష్ట్రం ఏర్పడిన తర్వాత మన పండుగలకు, వేడుకలకు ప్రపంచ ఖ్యాతి లభించిందన్నారు. ఉమ్మడి పాలనలో తెలంగాణ ప్రాంతం ఆధ్యాత్మికంగా నిరాధారణకు గురైందని, సమైక్య రాష్ట్రంలో కేవలం 1,805 ఆలయాలకు ధూపదీప నైవేద్య పథకం అమలు చేస్తే.. కేసీఆర్ 6,641 ఆలయాలకు ఈ పథకాన్ని విస్తరించారన్నారు. దీంతో అర్చకుల జీవన విధానంలో ఎంతో వృద్ధి కనబడుతుందన్నారు. ధూపదీప నైవేద్య పథకం ద్వారా అర్చకుల వేతనాలను రూ.6వేల నుంచి రూ.10వేలకు

## ప్రజానాడి




## ఆలయాలకు పూర్వవైభవం

- ఆధ్యాత్మిక దినోత్సవంలో పాల్గొన్న ఎర్రబెల్లి

వరంగల్,జూన్21 :ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో ఆలయాలకు పూర్వవైభవం వచ్చిందని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. గతంలో నిర్లక్ష్యానికి గురైన ఆలయాలతో పాటు మన కవులు, కళాకారులకు తెలంగాణ వచ్చాకే తగిన గౌరవం, గుర్తింపు దక్కిందన్నారు. కనీ వినీ ఎరుగని రీతిలో దేవాలయాల అభివృద్ధి జరుగు తుందన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా బుధవారం ఆధ్యాత్మిక దినోత్సవం నిర్వహించారు. సోమేశ్వర లక్ష్మీనా రసింహస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అలాగే కొడకండ్ల చర్చిలో ప్రార్థనలు, తొర్రూరు మసీదు, అన్నారం షరీఫ్‌లో సమాజులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి ఆలయంతో పాటు వేములవాడ రాజన్న, వరంగల్ భద్రకాళి, ఐనవోలు, కొమురవెల్లి మల్లన్న తదితర పురాత దేవాలయాల పునరుద్ధరణ, జీర్ణోద్ధరణ జరుగుతుందన్నారు. ధూప దీప నైవేద్యాలకు నోచని చిన్న చిన్న గుడులు, గోపురాలు నేడు కళకళలాడుతున్నాయన్నారు. సీఎం కేసీఆర్ ఆశీర్వాదంతో పాలకుర్తి, బమ్మెర, వల్మీడి కారిడార్ సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతు న్నామన్నారు.మూడు ఆలయాల పేరున రూ.62.50 కోట్లతో అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయన్నారు. పాలకుర్తి గొప్ప మహిమాన్విత క్షేత్రమన్నారు. ఇక్కడ ఆది కవి సోమనాథుడు పుట్టారన్నారు. పక్కనే ఉన్న బమ్మెరలో పోతన పుట్టాడని, రామాయణం రాసిన వాల్మీకి, పక్కనే వల్మీడిలో కొంతకాలం ఉండి మునులగుట్టల తపస్సు చేశాడని తెలి పారు. పాలకుర్తి కవులు, కళాకారులకు పుట్టిని లని, తొలి తెలుగు ఆది కవి పాల్కురికి సోమ నాథుడు మనవాడుకావడం మన అదృష్టమ న్నారు. ఆయన నడిచిన ఈ నేలలో మనమం తా జన్మించడం మన పూర్వజన్మ సుకృతమ న్నారు. ప్రపంచ తెలుగు మహాసభలు హైదరా బాద్‌లో జరిగిన సమయంలో ఆ ప్రాంగణానికి పాల్కురికి సోమనాథుడు పేరు పెట్టి గౌరవిం చుకున్నామన్నారు. నియోజకవర్గం లోని ప్రతి దేవాలయాన్ని పునరుద్ధరిస్తున్నట్లు వివరించారు. ఎకరం స్థలంలో రూ.3కోట్లతో సేవాలాల్ ఆలయం, రూ.కోటితో చెన్నూరు త్రికూటాల యం, రూ.13.91కోట్లతో సన్నూరు దేవాల యం, రూ.3.55కోట్లతో వాన కొండయ్య లక్ష్మీ నరసింహస్వామి దేవాలయ అభివృద్ధి, పాలకుర్తిలో ప్రత్యేకంగా రూ.25 కోట్లతో పర్యాటక హోటల్ భవన నిర్మాణం చేపడుతున్నట్లు వివరించారు.

# అభివృద్ధిని కళ్లతో చూడలేని కాంగ్రెస్

సూర్యాపేట,జూన్21 : కాంగ్రెస్ పార్టీకి ప్రజలు ఇప్పటికే గటటి బుద్ధి చెపపారని, అందుకే వారు ప్రతిపక్షంలో ఉన్నారని మంత్రి జగదీశ్ రెడ్డి పైరయ్యారు. అయినా ఆ పార్టీ నాయకులు ఇంకా బుద్ధి తెచ్చుకోకపోగా అవాస్తవాలు మాట్లాడుతూ యాత్రలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. ప్రభుత్వం నిర్వహిస్తున్న తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో ఏది అవాస్తవమని నిరసన చేస్తారని ఆ పార్టీ నాయకులను ప్రశ్నించారు. సూర్యాపేట 'దశాబ్ది దగా' పేరుతో కాంగ్రెస్ చేపట్టబోయే నిరసనల అంశంపై మంత్రి జగదీష్ రెడ్డి మండిపడ్డారు. ప్రజలకు సంక్షేమ ఫలాలు అందటం అవాస్తవమని నిరసనా తెలుపుతారా అని నిలదీశారు. తమ ప్రభుత్వం వేసిన రోడ్ల మీద నడుస్తున్న ప్రతిపక్షాలు.. తామిస్తున్న మంచినీళ్లు తాగడం అవాస్తవమా అని మండిపడ్డారు. ఫ్లోరిన్ నీటి నుంచి విముక్తి చేయడం అవాస్తవమా అని విమర్శించారు. ఏ అభివృద్ధి జరగలేదో చెప్పాలని డిమాండ్ చేశారు. అబద్దాలతో ప్రజలను నమ్మిస్తామని మూర్ఖపు భావనలో ప్రతిపక్షాలు ఉన్నాయని ఎద్దేవా చేశారు. చీకట్లో నడిచేవారు వెలుగును సృష్టించలేరని, వెలుగును చూడటం ఇష్టంలేని వారు ఎప్పటికీ చీకట్లోనే ఉండిపోతారన్నారు. ఇదిలావుంటే ఆటలు ఆరోగ్యానికే కాదు సమాజానికి కూడా మేలు చేకూరుస్తాయని నమ్మే నాయకుడు సీఎం కేసీఆర్ అని మంత్రి గుంటకండ్ల జగదీశ్ రెడ్డి అన్నారు. క్రీడల వల్ల దేహదారుఢ్యంతోపాటు స్నేహ సంబంధాలు మెరుగుపడతాయని చెప్పారు. ప్రతిఒక్కరు చిన్ననాటి నుంచే క్రీడల పట్ల మక్కువ పెంచుకోవాలని సూచించారు. ప్రపంచ ఒలింపిక్ రన్ దినోత్సవాన్ని పురస్కరంచుకుని సూర్యాపేట జిల్లా కేంద్రంలో నిర్వహించిన ఒలింపిక్ రన్‌ను మంత్రి జెండా ఊపి ప్రారంభించారు. పట్టణంలోని కొత్త బస్టాండ్ నుంచి ప్రారంభమైన పరుగు ఎంజీ రోడ్డు, శంకర్ విలాస్ సెంటర్ మీదుగా ట్యాంక్‌బండ్ వరకు 2 కిలోమీటర్ల మేర సాగిన ఈ రన్‌లో వందలాదిమంది పాల్గొన్నారు. ఈ



సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. దశాబ్ద కాలంలో క్రీడా రంగంలో స్పష్టమైన మార్పు వచ్చిందన్నారు. ఆటలకు అందలమిస్తున్న ప్రభుత్వం దేశంలో బీఆర్ఎస్ సర్కార్ మాత్రమేనని చెప్పారు. స్టేడియాలు, క్రీడా ప్రాంగణాల నిర్మాణం అందులో భాగమన్నారు. క్రీడాభివృద్ధిలో దేశానికి దిక్సూచి తెలంగాణ అన్నారు. ప్రతి ఒక్కరూ చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలని సూచించారు. గ్రామ స్థాయి నుంచే వివిధ విభాగాల్లో మంచి ప్రతిభ కనబరచి రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు. తెలంగాణలో క్రీడలు సర్వతోముఖాభివృద్ధి సాధిస్తున్నాయని చెప్పారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకెళ్తూ దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నదని తెలిపారు. మిగతా రంగాల్లో వలే క్రీడలకు అధిక ప్రాధాన్యమిస్తూ దేశంలో మొదటి స్థానంలో నిలుపాలన్న సీఎం కేసీఆర్ ఆలోచనలతో ప్రభుత్వం ముందుకెళుతున్నదని వెల్లడించారు. గడిచిన దశాబ్ద కాలంలో రాష్ట్ర క్రీడారంగంలో స్పష్టమైన మార్పు కనిపిస్తున్నదని మంత్రి చెప్పారు. క్రీడారంగాన్ని మరింత బలోపేతం చేసేందుకు స్టేడియాల నిర్మాణం, గ్రామీణ క్రీడా ప్రాంగణాలను భారీ ఎత్తున ఏర్పాటు చేశామన్నారు.

# విస్తారాకు బెస్ట్ ఎయిర్‌లైన్ అవార్డు

న్యూఢిల్లీ,జూన్21 : విస్తారా విమానయాన సంస్థకు వరుసగా మూడో సారి ఇండియన్ బెస్ట్ ఎయిర్‌లైన్ అవార్డు లభించింది. స్కైట్రాక్స్ సంస్థ ఈ అవార్డును ప్రదానం చేసింది. టాటా సన్స్, సింగపూర్ ఎయిర్‌లైన్స్ వెంచర్‌తో నడుస్తున్న విస్తారా సంస్థ ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా 16వ స్థానంలో ఉంది. గత ఏడాదితో పోలిస్తే ప్రపంచవ్యాప్తంగా ఆ విమాన సంస్థ ర్యాంకు నాలుగు స్థానాలు మెరుగుపడింది. దీంతో ప్రపంచ మేటి 20 ఎయిర్‌లైన్స్‌లో వరుసగా రెండో సారి విస్తారా చోటు సంపాదించింది. బెస్ట్ ఎయిర్‌లైన్ ఇన్ ఇండియా అండ్ సౌత్ ఆసియా అవార్డును విస్తారా వరుసగా మూడోసారి గెలుచుకోవడం విశేషం. బెస్ట్ క్యాబిన్ సిబ్బంది, బెస్ట్ బిజినెస్ క్లాస్ ఎయిర్‌లైన్ అవార్డులను కూడా రెండోసారి విస్తారా సంస్థ సొంతం చేసుకున్నది. పారిస్ ఎయిర్ షో 2023 సమయంలో అవార్డులను ప్రకటించారు. ఏషియాలో బెస్ట్ ఎయిర్‌లైన్స్ సంస్థల్లో విస్తారాకు 8వ ర్యాంక్ వచ్చింది.

# తెలంగాణ అమరులస్మారకం ప్రారంభోత్సవం

### శ్రీకాంతాచారి తల్లి శంకరమ్మకు ఆహ్వానం

హైదరాబాద్,జూన్21(ప్రజామంటలు) : తెలంగాణ అమరవీరుడు శ్రీకాంతచారి తల్లి శంకరమ్మకు బీఆర్ఎస్ అధిష్టానం నుంచి పిలుపు వచ్చింది. ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాల మేరకు ఆమెను మంత్రి జగదీష్‌రెడ్డి హైదరాబాద్ తీసుకొస్తున్నారు. అమరవీరుల స్మారక ప్రారంభోత్సవం సందర్బంగా ఆమెను హైదరాబాద్‌కు పిలుస్తున్నట్లు సమాచారం. తెలంగాణ



ఉద్యమంలో శ్రీకాంతాచారి తొలి అమరుడయ్యాడు. గురువారం ట్యాంక్‌బండ్‌పై నిర్మించిన అమరవీరుల స్మారక చిహాన్ని ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రారంభించనున్నారు. దీని కోసం ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసింది. గురువారం సాయంత్రం 6:30 గంటలకు ఈ చిహాన్ని కేసీఆర్ ప్రారంభించనున్నారు. శంకరమ్మతో పాటు అమలరుల కుటుంబ సభ్యులను కూడా ప్రారంభోత్సవానికి ఆహ్వానిస్తున్నారు. ఈ ప్రారంభ కార్యక్రమాన్ని అమరలకు అంకితం చేస్తున్నారు. ఇదిలావుంటే మంత్రి కేటీఆర్ హామీ మేరకు శంకరమ్మకు ఎమ్మెల్సీ పదవి ఇచ్చే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. గవర్నర్ కోటాలో ఆమెకు ఎమ్మెల్సీ పదవి ఇవ్వనున్నట్లు సమాచారం అందుతోంది. ఇందులో భాగంగానే శంకరమ్మను హైదరాబాద్‌కు తీసుకొస్తున్నారని చర్చ నడుస్తోంది. గత కొద్ది రోజులుగా శంకరమ్మ తీవ్ర అసంతృప్తిలో ఉన్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. అమరవీరుల కుటుంబాలను బీఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శలు వెల్లువెత్తాయి. ఈ నేపథ్యంలో శంకరమ్మకు పదవి కట్టబెట్టి విమర్శలకు ఫుల్ స్టాప్ పెట్టాలని అధిష్టానం భావిస్తున్నట్లు తెలుస్తోంది. మరోవైపు సాధారణ ఎన్నికలు కూడా దగ్గర పడుతున్నాయి. ఇప్పటికే అన్ని పార్టీలు ఆ దిశగా సన్నద్ధమవుతున్నాయి. ఈ క్రమంలో అమరులకు ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు తెలుస్తోంది.

# తెలంగాణెలి శ్వాసగా బతికిన ఆచార్య జయశంకర్

### నివాళి అర్పించిన మంత్రి జగదీశ్ రెడ్డి



సూర్యాపేట,జూన్21 : తెలంగాణ కోసం జీవితాన్ని అంకితం చేసి ఆజన్మాంతం బ్రహ్మచారిగా గడిపిన మహనీయుడు ప్రొఫెసర్ జయశంకర్ సార్ మంత్రి జగదీశ్ రెడ్డి అన్నారు. జయశంకర్ సార్ వర్ధంతి సందర్భంగా సూర్యాపేట క్యాంపు కార్యాలయంలో ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్‌తో కలిసి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి మంత్రి జగదీశ్ రెడ్డి ఘనంగా నివాళులు అర్పించారు. జయశంకర్ సార్ సేవలను స్మరించుకున్నారు. నంతరం మాట్లాడుతూ.. ప్రత్యేక రాష్ట్ర ఆకాంక్షలను గల్లీ నుంచి ఢిల్లీ దాకా వ్యాప్తి చేయడంలో సార్ పాత్ర మరవలేనిదన్నారు. 1952లో జయశంకర్ సార్ నాన్ ముల్కీ ఉద్యమంలో, తర్వాత ఇడ్లీ సాంబార్ గోబ్యాక్ ఉద్యమం, 1969 తెలంగాణ ఉద్యమంలో పాల్గొని ఎందరికో ఆదర్శంగా నిలిచారన్నారు. ఎవరూ మాట్లాడటానికి సాహసించని కాలంలోనే 1954 విశాలాంధ్ర ప్రతిపాదనను ఎండగట్టిన ధీశాలి జయశంకర్ సార్ అని కొనియాడారు. విద్యార్థి దశ నుంచే తెలంగాణకు జరుగుతున్న అన్యాయాల పట్ల, అసమానతల పట్ల తీవ్రంగా పోరాటం చేశారన్నారు. నీళ్లు, నిధులు, నియామకాలు సార్ కల అని.. సీఎం కేసీఆర్ దానిని నిజం చేసిచూపించారని ప్రశంసించారు.

# రాష్ట్రవ్యాప్తంగా పలుచోట్ల యోగా దినోత్సవం

హైదరాబాద్,జూన్21(ప్రజామంటలు) :అంతర్జాతీయ యోగ దినోత్సవాన్ని రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించారు. పలుచోట్ల నేతలు కూడా ప్రజలతో, విద్యార్థులతో కలసి యోగా చేశారు. సిద్దిపేటలో జరిగిన వేడుకల్లో మంత్రి హరీశ్ రావు పాల్గొన్నారు. కామారెడ్డి జిల్లాలోని లింగంపేట మండల కేంద్రంలోని 500 ఏండ్ల కాలంనాటి చారిత్రక నాగన్న మెట్లబావిలో కేజీబీవీ విద్యార్థులు యోగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్ ధోత్రే, ఎస్పీ శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో జరిగిన యోగా దినోత్సవంలో మంత్రి శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు. ములుగు జిల్లాలోని చారిత్రక రామప్ప దేవాలయం వద్ద అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహించారు. పెద్దపల్లి పట్టణంలో నిర్వహించిన వేడుకల్లో పలువురు న్యాయవాదులు, ప్రజాప్రనిథులు పాల్గొన్నారు.

# యాదాద్రిలోనూ బంగార్ డాలర్ల విక్రయం

### చిరుధన్యాలతో ప్రసాదాల విక్రయం ప్రారంభం

యాదాద్రి,జూన్21(ప్రజామంటలు) : యాదాద్రిలో చిరుధాన్యాల ప్రసాదం బంగారం, వెండి నాణెళిల(డాలర్) విక్రయాల.. వెబ్ పోర్టల్, ఆన్‌లైన్ టికెట్ సేవలను దేవాదాయ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి ప్రారంభించారు. అంతకుముందు యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహస్వామిని దేవాదాయ శాఖ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి దర్శించుకున్నారు. స్వామివారి దర్శనానికి వచ్చిన మంత్రికి దేవాదాయ శాఖ కమిషనర్ అనిల్ కుమార్, ఆలయ ఈఓ,అర్చకులు స్వాగతం పలికారు. గర్భాల యంలోని స్వయంభువు శ్రీలక్ష్మీనరసింహ స్వామిని దర్శించుకుని.. స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దర్శనానంతరం ఆలయ ప్రధాన అర్చకులు వేదాశీర్వచనం అందజేశారు. అనంతరం బంగారు నాణెంను ఈవో గీత.. వెండి నాణెంను ఆలయ అనువం శిక ధర్మకర్త బి. నరసింహ మూర్తి.. చిరుధాన్యాల లడ్డూను దేవా దాయ ధర్మాదాయ శాఖ అదనపు కమిషనర్ జ్యోతి కొనుగోలు చేయగా వారికి మంత్రి అందజేశారు. బంగారు డాలర్ 3 గ్రాముల ధర రూ.21,000 లుగా నిర్ణయించగా.. వెండి 5 గ్రాములు రూ.1,000, మిల్లెట్ ప్రసాదం 80 గ్రాములు రూ. 40./ లుగా దేవస్థానం నిర్ణయించింది.

# కామినేని గ్రూపులపై ఇడి దాడులు

### కామినేని గ్రూపులపై ఇడి దాడులు

### ఆస్పత్రులు, కార్యాలయాల్లో సోదాలు

హైదరాబాద్,జూన్21(ప్రజామంటలు) : హైదరాబాద్‌లో మరోసారి ఈడీ రైడ్స్ కలకలం రేపుతున్నాయి. ఇటీవలే పలువురు బీఆర్ఎస్ నేతల ఇళ్లు, కార్యాలయాలపై దాడులను ఈడీ నిర్వహించిన విషయం తెలిసిందే. వారిని విచారణకు సైతం రమ్మంటూ నోటీసులు జారీ చేసింది. బుధవారం బషీర్ బాగ్‌లోని ఈడీ కార్యాలయం నుంచి ఈడీ అధికారులు 11 బృందాలుగా వెళ్లారు. భారీగా సీఆర్పీఎఫ్ బలగాలతో ఈడీ బృందాలు బయలుదేరాయి. హైదరాబాద్‌తో పాటు నల్గొండ, రంగారెడ్డి, మహబూబ్నగర్, మేడ్చల్, ఖమ్మం జిల్లాలో ఈడీ రైడ్స్ జరిగే అవకాశం ఉంది. ఈ క్రమంలో తాజాగా కామినేని గ్రూప్‌పై ఈడీ సోదాలు నిర్వహిస్తోంది. కామినేని గ్రూప్ చైర్మన్, ఎండీ నివాసాలపై సోదాలు జరుగుతున్నాయి. తెలంగాణలో మొత్తంగా 15చోట్ల ఈడీ సోదాలు నిర్వహి స్తోంది. ఎస్వీఎస్ మెడికల్ కాలేజ్‌లో సైతం సోదాలు జరుగుతున్నాయి. అలాగే మెడిసిటీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ కళాశాలలో ఈడీ సోదాలు నిర్వహిస్తోంది. షామీర్‌పేటలోని మెడిసిటీ





కళాశాలలో ఏరియా అధికారులు సోదాలు చేస్తున్నారు. అలాగే.. ఫిల్మ్ నగర్ లోని ప్రతిమా కార్పొరేట్ కార్యాలయంపై సోదాలు నిర్వహిస్తోంది. ఈడీ అధికారులు రెండు టీమ్స్‌గా విడిపోయి సోదాలు నిర్వహిస్తున్నారు. ప్రతిమా గ్రూప్‌కి చెందిన ఆర్థిక లావాదేవీలపై ప్రశ్నిస్తున్నారు.కామినేని ఆస్పత్రి ఛైర్మన్ సూర్యనారాయణ, ఎండీ శ్రీధర్ నివాసాలపై ఈడీ అధికారులు సోదాలు నిర్వహించారు. కేవలం ఇళ్లలోనే కాకుండా కార్యాలయాల్లో కూడా తనిఖీలు చేపడుతున్నట్లు తెలుస్తోంది. అలాగే మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని ఎస్వీఎస్ మెడికల్ కళాశాలలో కూడా ఈడి అధికారుల సోదాలు చేపట్టారు. ఉదయం నుంచి ఈ తనిఖీలు సాగుతున్నాయి. మెడికల్ కళాశాలతోపాటు యాజమాన్యం ఆస్తులపై ఆరా తీస్తున్నారు. షామీర్ పేటలోని మెడిసిటీ కళాశాల ఏరియాలో అధికారులు దాడులు చేస్తున్నారు. ఫిల్మ్ నగర్ లోని ప్రతిమా కార్పొరేట్ కార్యాలయంపై ఈడీ అధికారులు సోదాలు చేస్తున్నారు. మొత్తం రెండు టీంలుగా విడిపోయి మరీ అధికారులు సోదాలు నిర్వహిస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 15 చోట్ల ఈడీ సోదాలు కొనసాగుతున్నాయి. బషీర్ బాగ్ లోని ఈడీ ఆఫీసు నుంచి 11 బృందాలుగా ఈడీ అధికారులు బుధవారం ఉదయం బయలుదేరారు. ఈడీ బృందాలతోపాటు సీఆర్పీఎఫ్ బలగాలు కూడా వారి వెంట ఉన్నాయి. భాగ్యనగరంతో పాటు నల్లొండ, రంగారెడ్డి, మహబూబ్ నగర్, మేడ్చల్ జిల్లాల్లో ఈడీ రైడ్స్ జరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. కార్ఖానా, చౌటుప్పల్, జడ్చర్ల, పీవీ ఎక్స్ ప్రెస్ వే, గచ్చిబౌలి, ఓఆర్ఆర్, శామీర్ పేట వైపు ఈడీ బృందాలు వెళ్లాయి.

# గంగులవి దొంగరాజకీయాలు

### దేవాలయాల్లో బండితో గంగుల రాజీకీయం

### విమర్శలపై మండిపడ్డ మాజీ ఎంపి పొన్నం

కరీంనగర్‌జూన్21(ప్రజామంటలు) :

గంగుల దొంగ రాజకీయాలు చేస్తారని మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. దున్నపోతులా బలిసి రైతుల గురించి పట్టించుకోవట్లేదని విరుచుకుపడ్డారు. బీజేపీ నేత బండి సంజయ్, మంత్రి గంగుల ఆలయాల్లో కలుసుకుంటున్నారని పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. మంత్రి గంగుల కమలాకర్ వ్యాఖ్యలపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. మంత్రి గంగుల కమలాకర్ మగాడివైతే టీడీపీలో ఉండి గెలవాలని సవాల్ విసిరారు. బుధవారం పొన్నం మీడియాతో మాట్లాడుతూ... ఔట్ డేటెడ్ అని మీ వినోద్ రావుని అన్నవా గంగుల అంటూ ప్రశ్నించారు. నా ఓటమి గురించి మాట్లాడుతున్నావ్.. సీఎం కూతురు కవిత ఓడిపోలేదా అని వ్యాఖ్యలు చేశారు. ఏడుగురు ఎమ్మెల్యేలు ఉన్న కరీంనగర్ పార్లమెంట్‌లో వినోద్ కుమర్ ఎంపీగా ఓడిపోలేదా అని నిలదీశారు.దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ప్రభుత్వం రోజుకో పండుగను నిర్వహించడంపైనా మాజీ ఎంపీ విమర్శలు గుప్పించారు. దశాబ్ది ఉత్సవాల్లో ముఖ్యమంత్రి కేసీఆర్ బెల్ట్ షాప్‌ల పండుగ మరిచిపోయారు అంటూ పొన్నం ప్రభాకర్ ఎద్దేవా చేశారు. మంగళవారం పొన్నం ప్రభాకర్‌పై మంత్రి గంగుల కమలాకర్ విమర్శలు గుప్పించిన విషయం తెలిసిందే. మున్సిపల్ ఎన్నికల్లోనే పొన్నం విలువ బయటపడిందని... కనీసం కార్పోరేటర్‌ను కూడా గెలిపించుకోలేదని ఎద్దేవా చేశారు.



ఎంఐఎం మాత్రమే కాదని.. తన మీద కేఏ పాల్, షర్మిల కూడా పోటీ చేయవచ్చన్నారు. తన పని తాను చేసుకుంటానని.. తన జోలికి వస్తే విడిచిపెట్టబోనని హెచ్చరించారు. తన మీద పొన్నం ప్రభాకర్, బండి సంజయ్ కేసులు వేశారన్నారు. వారిద్దరూ ఒక్కటేనన్నారు. ఈడీ, ఐటీ, సీబీఐ విచారణలో ఏమీ తేలలేదన్నారు. ఎన్నికల ముందు గానా బజానాలు రావడం సహజమేనన్నారు. బీఆర్ఎస్ 60 శాతం, కాంగ్రెస్, బీజేపీ రెండు కలిపి నలభై శాతమేనని గంగుల అన్నారు.

# వర్షంలో ఇళ్లకూల్చివేత

- చంటిబిడ్డతో వర్షంలోనే నిలబడ్డ బాధితురాలు
- సంఘటనతో చలించిన మహిళా ఎమ్మెల్యే
- సంబంధిత ఇంజనీర్ చెంప వాయగొట్టిన ఎమ్మెల్యే

ముంబై,జూన్21 : మహారాష్ట్రలో ఓ మహిళా ఎమ్మెల్యే అందరి ముందూ ఓ ఇంజనీర్ చెంప చెళ్లుమనిపించింది. ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది.థానే జిల్లా మీరా భయందర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఆక్రమణలను అధికారులు కూల్చివేత చేపట్టారు. ఇందులో భాగంగానే కాషిమిరాలోని పెంకర్ పెడా ప్రాంతంలో గల అక్రమ నిర్మాణాలను ఇంజనీర్ లు శుభమ్ పాటిల్, సోనీ ఆధ్వర్యంలో కూల్చివేశారు. అయితే వర్షం కురుస్తున్న సమయంలో కూల్చివేతలు చేపట్టడంతో ఆరు నెలల చిన్నారి సహా వృద్ధులు వర్షంలోనే గడపాల్సి వచ్చింది. ఈ విషయం తెలుసుకున్న మీరా భయందర్ ఎమ్మెల్యే గీతా జైన్ అక్కడికి చేరుకున్నారు. ఘటనపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇద్దరు ఇంజినీర్లతో వాగ్వాదానికి దిగారు. నిర్మాణాలను ఎలా కూలుస్తారంటూ వారిపై మండిపడ్డారు. ఈ క్రమంలో కాంట్రాక్ట్ పద్ధతిన పనిచేస్తున్న జూనియర్ సివిల్ ఇంజినీర్ శుభమ్ పాటిల్‌పై చేయిచేసుకున్నారు. ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం వైరల్ అవుతోంది. ఇది చూసిన నెటిజన్లు ఎమ్మెల్యే తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆక్రమణల కూల్చివేతలో తప్పేముంది..? అంటూ ప్రశ్నల వర్షం కురిపిస్తున్నారు. ఇంజినీర్ పై చేయి చేసుకున్న ఎమ్మెల్యేపై తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. అయితే, తన చర్యను ఎమ్మెల్యే సమర్థించుకోవడం గమనార్హం.

# గద్దర్ ప్రజాపార్టీ పేరుతో పార్టీ రిజస్ట్రేషన్

- తెలంగాణలో దోపిడీ దొరల పాలన
- కెసిఆర్‌ను గద్దె దించాల్సిన అసవరం వచ్చింది
- మీడియాతో గద్దర్ వెల్లడి

న్యూఢిల్లీ,జూన్21 : తెలంగాణలో ప్రజాగాయకుడు గద్దర్ నాయకత్వంలో మరో రాజకీయ పార్టీ తెరపైకి వచ్చింది. గద్దర్ ప్రజా పార్టీ పేరుతో నూతన రాజకీయ పార్టీని ఏర్పాటు చేయాలని గద్దర్ నిర్ణయించారు. ఈ మేరకు బుధవారం ఉదయం పార్టీ రిజిస్ట్రేషన్ కోసం కేంద్ర ఎన్నికల సంఘం అధికారులను ఆయన కలిశారు. గద్దర్ ప్రజా పార్టీ పేరుతో కేంద్ర ఎన్నికల సంఘానికి దరఖాస్తు చేశారు. నెలరోజుల్లో రిజిస్ట్రేషన్



ప్రక్రియ పూర్తికానుంది. కేంద్ర ఎన్నికల సంఘం అధికారులతో సమావేశానికి ముందు ఏపీ తెలంగాణ భవన్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద గద్దర్ నివాళులర్పించారు. కేంద్ర సంఘంల అధికారులతో భేటీ అనంతరం గద్దర్ మీడియాతో మాట్లాడుతూ... నేను ఇప్పుడు ఎక్కడి నుంచి పోటీ చేయాలనేది పార్టీ నిర్ణయిస్తుంది. బంగారు తెలంగాణ కాలేదు, పుచ్చిపోయిన తెలంగాణ చేశారు. కేసీఆర్ విధానాలు తప్పు. ధరణి పేరుతో కేసీఆర్ భూములు మింగాడు. పదేళ్ల తెలంగాణలో ప్రజలు కోరుకున్న పరిపాలన అందలేదు. దొరల పరిపాలన జరుగుతోంది. 77 ఏళ్ల వయసులో దోపిడీ పార్టీ పోవాలని ప్రజా పార్టీ పెట్టాను. భారత రాజ్యాంగం తీసుకొని ఓట్ల యుద్దానికి సిద్ధం కావాలి. ఓటును బ్లాక్ మనీ నుంచి బయటకు తేవాలి. ఇప్పటి వరకు అజ్ఞాతవాసం నుంచి ప్రజలను చైతన్యం చేశా. ఇక నుంచి పార్లమెంటరీ పంథాను నమ్ముకుని బయలుదేరా. ఇది శాంతి యుద్ధం... ఓట్ల యుద్ధం. పార్టీ నిర్మాణం కోసం గ్రామ గ్రామానికి వెళ్తా. సచ్చే ముందు సత్యమే చెపుతున్నా. నేను భావ విప్లవకారుడిని, అయిదేళ్ళ అడవిలో ఉన్న. ప్రజలకు స్వేచ్ఛ కావాలి.. నీరు, ఉద్యోగాలు, కావాలని గద్దర్ పేర్కొన్నారు.

# నారువేసుకునే రైతులకు ఊరట

కామారెడ్డిజూన్21(ప్రజామంటలు) : వర్షాలు ఆలస్యమైనప్పటికీ రైతులు ఇబ్బంది పడకుండా నాట్లు వేసుకోవాలన్నదే సిఎం కెసిఆర్ లక్ష్యమని స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి అన్నారు. అందుకోసం సాగునీటి విడుదలకు ఆదేశారని అన్నారు. ఈ మేరకు నిజాంసాగర్ ప్రాజెక్టు ఆయకట్టు రైతులకు ప్రభుత్వం భరోసా కల్పించింది. ప్రాజెక్టు పరిధిలో సాగుకు రైతన్నలు సిద్ధమై, ఇప్పటికే నారుమళ్లు వేసుకున్న తరుణంలో ఇంకా వర్షాల జాడ లేకపోవడంతో ఆందోళన చెందుతున్నారు. ఈ నేపథ్యంలో బుధవారం ఉదయం వానాకాలం సీజన్ కోసం నిజాంసాగర్ ప్రాజెక్టు నుంచి 1500 క్యూసెక్కుల నీటిని శాసనసభాపతి పోచారం శ్రీనివాస్ రెడ్డి విడుదల చేశారు. అనంతరం మాట్లాడుతూ సాగర్‌లో ప్రస్తుతం 5 టీఎంసీల నీరు ఉందని తెలిపారు. అవసరమైతే మరో 5 టీఎంసీల నీటిని కొండపోచమ్మ సాగర్ నుంచి తెప్పించి.. ఆయకట్టు కింద ఉన్న 1.5 లక్షల ఎకరాలకు నీరు అందిస్తామన్నారు. దీనికి ముఖ్యమంత్రి కేసీఆర్ ఇప్పటికే అంగీకరించారని వెల్లడించారు.సోమవారం ముఖ్యమంత్రి కేసీఆర్‌ను కలిసిన స్పీకర్ పోచారం.. నిజాంసాగర్ ఆయకట్టు కింద నారు మడులు వేసుకున్నారని, ఇక్కడ ముందస్తు సాగు చేసుకుంటారని నీటిని విడుదల చేయాలని కోరారు. వెంటనే స్పందించిన సీఎం కేసీఆర్.. సాగర్ నుంచి నీటి విడుదలకు అంగీకరించారు. ప్రాజెక్టు ఆయకట్టు కింద నిజాంసాగర్, బాన్సువాడ, బీర్కూర్, వర్ని, నస్రుల్లాబాద్, కోటగిరి, చందూర్ మండలాల్లోని రైతులు వరి నారు పోసుకున్నారు. ఆయా భూములకు వరినాట్ల కోసం సాగర్ నుంచి ప్రధాన కాలువ ద్వారా నీటిని అందించనున్నారు. నాట్లతో పాటు మూడు తడులకు సరిపడా నీరు నిజాంసాగర్‌లో ఉన్నందున మూడు విడుతల్లో నీటని విడుదల చేయనున్నారు. ప్రస్తుతం నిజాంసాగర్‌లో 5 టీఎంసీల నీరు నిల్వ ఉంది. ఈ నీరు పంటల సాగుకు మూడు తడులకు సరిపోతుంది. ఒకవేళ వర్షాభావ పరిస్థితులు ఏర్పడిన పక్షంలో నిజాంసాగర్‌లో నీరు నిల్వ ఉండడం కష్టమే. దీంతో ముందస్తు జాగ్రత్తగా స్పీకర్ పోచారం ..సీఎం కేసీఆర్ దృష్టికి ఈ విషయం తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన సీఎం నిజాంసాగర్‌కు కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా కొండ పోచమ్మ సాగర్‌ను నింపి అక్కడి నుంచి 5 టీఎంసీల నీటిని నిజాం సాగర్‌కు పంపిస్తామని హామీ ఇచ్చారు. కొండపోచమ్మసాగర్‌లో ప్రస్తుతం 9 టీఎంసీల నీరు ఉంది. అవసరమైతే ఇంకొన్ని టీఎంసీల నీటిని కాళేశ్వరం లిఫ్ట్ ద్వారా నింపేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. దీంతో వానకాలంలో నిజాంసాగర్ ప్రాజెక్టు ఆయకట్టు పరిధిలోని భూ ములకు సరిపడా నీరు నిల్వ ఉంటుంది. మంజీరా పరీవాహక ప్రాంతాల్లో వర్షాలు పుష్కలంగా కురిసిన పక్షంలో నిజాంసాగర్‌లోకి నీరు వస్తుంది. లేని పక్షంలో కొండపోచమ్మ సాగర్ నుంచి నీరు రానున్నది. దీంతో రైతులు నిర్భయంగా పంటలను సాగు చేయడానికి సిద్ధమవుతున్నారు. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 1405.00 అడుగులు (17.80 టీ ఎంసీ లు) కాగా.. ప్రస్తుతం 1391.93 అడుగుల (4.94 టీఎంసీలు)వద్ద ఉన్నదని డీఈఈ శ్రావణ్‌కుమార్ తెలిపారు.

## నిరుపేదలకు ఉచిత కంటి ఆపరేషన్లు చేసిన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్



జగిత్యాల జూన్ 21 (ప్రజామంటలు): పావని కంటి ఆసుపత్రి మరియు ఆపి, రోటరీ క్లబ్ జగిత్యాల వారి ఆధ్వర్యంలో జగిత్యాల నియోజక వర్గంలోని వివిధ గ్రామాలకు చెందిన 17 మంది నిరుపేదలకు ఉచిత కంటి ఆపరేషన్లు చేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్. ఈ కార్యక్రమంలో డా. విజయ్, నాయకులు బాలే శంకర్, మహేశ్వర రావు, కూతురు రాజేష్, తొలిప్రేమ శ్రీనివాస్, పవన్ గౌడ్, శ్రీనివాస్ రావు, కూతురు శేఖర్, వంశీ, ప్రభాకర్, ఇమ్రాన్, ఆసుపత్రి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## జయశంకర్ సార్ 12వ వర్ధంతి



జగిత్యాల జూన్ 21 (ప్రజామంటలు): జగిత్యాల పట్టణ ఎస్.కే.ఎన్.ఆర్. డిగ్రీ కళాశాల వద్ద తెలంగాణ సిద్ధాంత కర్త ప్రొఫెసర్ జయ శంకర్ సార్ 12వ వర్ధంతి సందర్భంగా వారి విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించిన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్, మున్సిపల్ ఛైర్మెన్ గోలి శ్రీనివాస్. స్థానిక కౌన్సిలర్ లు తోట మల్లికార్జున్, కూసరి అనిల్, పిట్ట ధర్మరాజు, నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నీటి సరఫరా పనులను పర్యవేక్షించిన మున్సిపల్ చైర్ పర్సన్ గోలి శ్రీనివాస్



జగిత్యాల జూన్ 21 (ప్రజామంటలు): పట్టణములో వార్డు 13 వార్డు 30ల యందు నీటి సరఫరా లో కలుషిత నీరు వస్తున్నాయని ఫిర్యాదు రాగా మున్సిపల్ చైర్ పర్సన్ గోలి శ్రీనివాస్ మున్సిపల్ కమిషనర్, డి.ఈ. లతో వార్డుల యందు నీటి సరఫరా పనులను పర్యవేక్షిం చినారు. వార్డు యందు సరఫరా అయిన నీటిలో క్లోరినేషన్ పరీక్షలు నిర్వహించి, మున్సిపల్ ద్వారా సరఫరా అవుతున్న నీటిలో ఎలాంటి సమస్యలు లేవని ప్రజలకు అవగాహన కల్పించారు. అలాగే వార్డు యందు నీటి సరఫరా పనులను పర్యవేక్షించినారు. మున్సిపల్ కమిషనర్ నరేష్,డి. ఈ.రాజేశ్వర్,మున్సిపల్ వాటర్ లైన్ మెన్స్ సిబ్బంది ఉన్నారు.

## నిజాం పాలనను గద్దె దించాలి

### చాయ్ పే చర్చలో పాల్గొన్న బీజేపీ నాయకులు సురభి నవీన్



కోరుట్ల టౌన్ జూన్ 21 (ప్రజామంటలు): బీజేపీ రాష్ట్ర నాయకులు సురభి నవీన్ కోరుట్ల పట్టణంలో చేపట్టిన చాయ్ పే కార్యక్రమంలో భాగంగా ఈరోజు పట్టణంలో తిరుగుతూ ప్రజలతో మమేకమై బీజేపీ ప్రభుత్వ పథకాలను వివరిస్తూ తెలంగాణ లో బీఆర్ఎస్ ప్రభుత్వం నిజాం పాలనను గుర్తు తెస్తుందని ఈ నిరంకుశ పాలనకు చరమ గీతం పాడాలని సూచించారు. బీజేపీ ప్రభుత్వ ఏర్పాటుకు అందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు పీసరి నర్సయ్య, పోతుగంటి శ్రీనివాస్, రాచకొండ శ్రీనివాస్, తిరుమల్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా ఆధ్యాత్మిక దినోత్సవం



కోరుట్ల టౌన్ జూన్ 21 (ప్రజామంటలు): తెలంగాణ ఏర్పడి పది సంవత్సరాలు అవుతున్న సందర్భంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఈరోజు ఆధ్యాత్మిక దినోత్సవాన్ని నిర్వహించారు. కోరుట్ల పట్టణ, మండల పరిధిలోని అన్నిగ్రామాలలోని దేవాలయాల్లో ఉదయం నుండే ప్రత్యేక పూజలు, హెూమాలు చేశారు. ఈ సందర్భంగా వివిధ దేవాలయాల్లోని అర్చకులు రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, పాడి పంటలతో కళకళలాడుతూ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని అకాంక్షించారు. ఈ సందర్భంగా రాష్ట్ర దూప, దీప నైవేద్య అధ్యక్షులు ఏటూరి ఆంజనేయ చారి మాట్లాడుతూ.... అన్ని దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహింప జేశామని కెసిఆర్ ప్రభుత్వం అర్చకుల ఆదుకోవడంలో వారి బాగోగులు చూడడం లో ఎన్నడు వెనుకాడలేదని అర్చకుల సంక్షేమానికి ముఖ్యమంత్రి కెసిఆర్ పాటుపడుతున్నారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వానికి అర్చకుల పక్షాన కృతజ్ఞతలు తెలిపారు.

# విమర్శలు - ప్రతి విమర్శలు మానండి... బహిరంగ చర్చలకు సిద్ధం కండి

- మంత్రి కొప్పులకు, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డిలకు
- తె.జ.స. జిల్లా అధ్యక్షులు చుక్క గంగారెడ్డి పిలుపు
- అనవసరంగా ప్రజలను, కార్యకర్తలను అయోమయానికి గురి చేయొద్దు







జగిత్యాల జూన్ 21 (ప్రజామంటలు): తెలంగాణ రాష్ట్ర సంక్షేమ శాఖల మంత్రి కొప్పుల ఈశ్వర్, పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి లు ఒకరిపై ఒకరు విమర్శలు - ప్రతి విమర్శలు మాని బహిరంగ చర్చలకు సిద్ధం కావాలని సీనియర్ జర్నలిస్ట్, తెలంగాణ జనసమితి జగిత్యాల జిల్లా అధ్యక్షులు చుక్క గంగారెడ్డి బుధవారం పిలుపునిచ్చారు. స్వార్ధ రాజకీయాల కోసం వ్యక్తిగత విమర్శలు అవసరమా...? అని ఆయన ప్రశ్నించారు. అభివృద్ధి పనుల మీద, విచ్చలవిడిగా పెరిగిపోతున్న అవినీతి - అక్రమాలపైన దృష్టి పెట్టాల్సింది పోయి స్వలాభం కోసం, స్వార్ధ రాజకీయం కోసం వ్యక్తిగత విమర్శలు చేసుకుంటూ అనవసరంగా ప్రజలను, మీ - మీ పార్టీల కార్యకర్తలను అయోమయానికి గురి చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. ఒక బాధ్యత గల ప్రజాప్రతినిధులు గా ఉన్నత పదవుల్లో ఉండి వారి స్థాయిని మైమరచి, దిగజారిన మాటలతో విమర్శలు - ప్రతి విమర్శలు చేసుకోవడం సమంజసమేనా...? అని హితవు పలికారు. బహిరంగ చర్చలకు సిద్ధమా....? అంటే.... నీవు సిద్ధమా...?? అంటూ ఒకరికొకరు సవాళ్లు విసురుకున్న మీరిద్దరూ (కొప్పుల ఈశ్వర్, టి.జీవన్ రెడ్డి లు) బహిరంగ చర్చకు హాజరై వాస్తవాలు మాత్రమే మాట్లాడాలని ఆయన కోరారు. మీ బహిరంగ చర్చలు సఫలం అయితేనే మీ వల్ల ప్రజల్లో, కార్యకర్తల్లో నెలకొన్న అయోమయం, ఆందోళన, అనుమానాలు తీరుతాయని ఆయన సూచించారు. ఒకవేళ మంత్రి కొప్పుల ఈశ్వర్ గానీ, ఎమ్మెల్సీ టి.జీవన్ రెడ్డి గానీ బహిరంగ చర్చలకు సిద్ధం కాకపోతే రానున్న ఎన్నికల్లో ప్రజలు మీకు తగిన గుణపాఠం చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని చుక్క గంగారెడ్డి హెచ్చరించారు. ఆవులు - ఆవులు కొట్లాడి లాగెల కాళ్ళు విరగ్గొట్టినట్లు మీ ఇద్దరి సవాళ్ళు - ప్రతి సవాళ్లు, విమర్శలు - ప్రతి విమర్శలు గ్రామాల్లో అమాయక కార్యకర్తలకు తగాదాలు సృష్టిస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. సమాజంలో గానీ, ప్రజల్లో గానీ రాష్ట్ర వ్యాప్తంగా మంచి పేరు ప్రఖ్యాతులు గాంచిన మంత్రి కొప్పుల ఈశ్వర్, ఎమ్మెల్సీ టి.జీవన్ రెడ్డి లు వెంటనే బహిరంగ చర్చలకు సిద్ధమై మీవల్ల ప్రజల్లో, కార్యకర్తల్లో నెలకొని ఉన్న అనుమానాలను నివృత్తి చేసి, ప్రజలను, మీమీ పార్టీల కార్యకర్తలను, నాయకులను అయోమయం నుండి బయటకి తీసుకురావాల్సిన బాధ్యత మీ పైననే ఉందని చుక్క గంగారెడ్డి తెలిపారు.

## దూప దీప నైవేద్యం క్రింద 16 మంది అర్చకులకు ప్రొసీడింగ్స్ అందజేత

### ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్



సారంగాపూర్ జూన్ 21 (ప్రజామంటలు): తెలంగాణ ప్రభుత్వ పాలనలో విద్య, వైద్యం, వ్యవసాయం, సాగునీరు, త్రాగునీరు, సంక్షేమం, అభివృద్ధి వంటి రంగాలలో దేశంలోనే మన రాష్ట్రం ప్రథమ స్థానంలో ఉందని శాసన సభ్యులు డా. సంజయ్ కుమార్ అన్నారు. బుధవారం రోజున సారంగాపూర్ మండలం పెంబట్ల శ్రీ దుబ్బ రాజ రాజేశ్వర స్వామి దేవాలయంలో దూప దీప నైవేద్యం క్రింద 16 మంది అర్చకులకు ఉత్తర్వులను అందించారు. తొలుత ఎమ్మెల్యే కు ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో వేద మంత్రాలతో స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించి, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి నేతృత్వంలో రాష్ట్రం సుభిక్షంగా, సుఖ సంతోషాలతో, అభివృద్ధి చెందాలని పండితులు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సిఎం పరిపాలనలో గడచిన 9 సంవత్సరాల కాలంలో రాష్ట్ర అభివృద్ధి సాధించిన ప్రగతి వివరాలు తెలియజేసేందుకు దశాబ్ది ఉత్సవాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. జగిత్యాల నియోజక వర్గంలో 88 లక్షలతో పలు దేవాలయాలలో అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని ఆయన వివరించారు. అన్ని మతాలకు అభివృద్ధి ఫలాలను అందించారని తెలిపారు. జగిత్యాల జిల్లాలో కొత్తగా 66 మందికి దూప దీప నైవేద్యం క్రింద అర్చకుల వేతనాలు పెంచామని, అందులో భాగంగా జగిత్యాల నియోజక వర్గంలో 16 మందికి కొత్తగా మంజూరు ఉత్తర్వులు అందిస్తున్నామని తెలిపారు. రానున్న రోజుల్లో మరిన్ని దేవాలయ అర్చకుల వేతనాలను పెంచడానికి కృషి చేస్తానని తెలిపారు. కొండగట్టు, వేములవాడ, ధర్మపురి వంటి దేవాలయాల అభివృద్ధికి కోట్లాది నిధులు సమకూరుస్తామని ప్రకటించారని ఈ సందర్భంగా తెలిపారు. అనంతరం 16 మంది అర్చకులకు ప్రొసీడింగ్స్ ఉత్తర్వులను ఎమ్మె ల్యే అందజేశారు. ఈ కార్యక్రమాలలో వ్యవస్థాపక ధర్మకర్త శంకరయ్య, ఈఓ వేణుగోపాల్, డిబిసిడిఓ సాయిబాబా, ఎంపిపి, ఎంపీడీఓ, ధర్మకర్తల మండలి సభ్యులు, గ్రామస్తులు, పాల్గొన్నారు.

## డీడీఎన్ అర్చకులకు ప్రొసీడింగ్స్ అందజేసిన కోరుట్ల ఎమ్మెల్యే



కోరుట్ల టౌన్ జూన్ 21 (ప్రజామంటలు): తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా బుధవారం మెట్‌పల్లి మండలం గండి హనుమాన్ దేవాలయంలో ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యా సాగర్ రావు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం దూప, దీప నైవేద్య పతకం క్రింద అర్హులైన 20 దేవాలయాల అర్చకులకు ప్రొసీడింగ్స్ అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... కెసిఆర్ హయాంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం దేవాలయాల అభివృద్ధికి కోట్ల రూపాయలు వెచ్చించ్చిందని ఇందుకు నిదర్శనం యాదాద్రి దేవాలయం అని పేర్కొన్నారు. రాష్ట్రం సుభిక్షం ఉండాలని కోరారు. నాడు ఉమ్మడి రాష్ట్రం నందు తెలంగాణ ప్రాంతంలో ఆదాయ వనరులు లేని ప్రాచిన చరిత్రక దేవాలయలలో నిత్య ధూప దీప నైవేద్యం పెట్టేవారు లేక ఆలయాలు శిధిలావస్థకు చేరుకున్నవి, నెలకు రూ.2500 రూ. 1500 అర్చక స్వామికి, రూ. 1000 దీప ధూప నైవేద్యనకు చొప్పున ఆర్థిక సహాయం అందించడం జరిగుతుందని తెలిపారు. 2014 సంవత్సరములో రాష్ట్రం ఆవిర్భావించాక అట్టి ఆర్థిక సహాయయున ఆలయాలకు వర్తింప చేయడమే కాకుండా నెలకు అందించుచును రూ2500 ను రూ 6000 లకు పెంచడం జరిగింది అని అన్నారు. ఈ పథకమును గ్రామంలో ఉండే దేవాలయాలతో పాటు మండల, జిల్లా, నగరాలలో వున్న దేవాలయాలకు కూడా వర్తింపచే యడం జరుగుచున్నదని ఎమ్మెల్యే తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అర్చకులు, నాయకులు పాల్గొన్నారు.

## గీత విద్యాలయములో నిర్వహించిన యోగా డే

### పాల్గొన్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ డా.బోగ. శ్రావణి



జగిత్యాల జూన్ 21 (ప్రజామంటలు): మన మనసును ఆత్మను శరీరాన్ని ఏకం చేసే ప్రక్రియ సాధనయే యోగ అన్నారు. మానసిక సంతులనం కొరకు ఆరోగ్యం కొరకు యోగాను కూడా ప్రపంచానికి అందించిన ఘనత మన భారత దేశానిదని గుర్తు చేశారు. అంతర్జాతీయ యోగ దినోత్సవము ప్రతి సంవత్సరం జూన్ 21 న జరుపుకుంటారు. 2014 సెప్టెంబరు 27న భారత ప్రధాని నరేంద్రమోదీ ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం ప్రతి సంవత్సరం జూన్ 21న జరుపుకొనుట గురించి ప్రతిపాదన చేశారు. ఈ తీర్మానానికి 193 ఐరాస ప్రతినిధులలో 175 మంది మద్దతు ఇచ్చారు. భద్రతా మండలి శాశ్వత సభ్యులుగా ఉన్న అమెరికా , ఇంగ్లాండ్ , చైనా , ఫ్రాన్స్ , రష్యా వంటి దేశాలు కూడా ఈ తీర్మానానికి సహ ప్రతినిధులు. విస్తృతమైన చర్చల తరువాత డిసెంబర్ 2014 లో ఆమోదించబడింది. 2015 జూన్ 21 న, మొదటి అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ప్రపంచవ్యాప్తంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా అందరికీ యోగా దినోత్సవ శుభాకాంక్షలు శ్రావణి తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి జగిత్యాల జిల్లా అధ్యక్షులు పైడిపల్లి సత్యనారాయణ రావు , జగిత్యాల పట్టణ అధ్యక్షులు వీరభత్తిని అనిల్ కుమార్, జిల్లా బీజేవైఎం జిల్లా అధ్యక్షులు రెంటం జగదీష్, జిల్లా ప్రధాన కార్యదర్శి రాగిళ్ల సత్యనారాయణ, మహిళా మోర్చా పట్టణ అధ్యక్షురాలు మమత, మహిళా మోర్చా జిల్లా జనరల్ సెక్రెటరీ కళావతి, చేనేత సెల్ కన్వీనర్ కొక్కు గణేష్, బీజేవైఎం అధ్యక్షులు మెరుగు ఉమేష్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమ ఆకాంక్షలను విస్మరిస్తున్న ప్రభుత్వం

### తెలంగాణ ఉద్యమకారులు



హుజురాబాద్ జూన్ 21 (ప్రజామంటలు): మలిదశ తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో నీళ్లు, నిధులు, నియామకాలతో పాటు సబ్బండ వర్గాల ప్రజలు ఆత్మగౌరవంతో జీవించే హక్కు కోసం జరిపిన చారిత్రాత్మకమైన పోరాటమని, వందలాది మంది యువతీ యువకుల ఆత్మ బలిదానాల, అన్నివర్గాల ప్రజల త్యాగాల పునాదులమీద ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిందని హుజురాబాద్ ప్రాంతానికి చెందిన తెలంగాణ ఉద్యమ కారులు పేర్కొన్నారు. తొలి, మలిదశ తెలంగాణ ఉద్యమకారుడు ఆవునూరి సమ్మ య్య అధ్యక్షతన హుజురాబాద్ జే.ఏ.సి.లో క్రియాశీల పాత్ర నిర్వహించిన ఉద్యమకారులు బుధవారం నాడిక్కడ సమావేశమ య్యా రు. తెలంగాణ ఆత్మలైన కాళోజీ నారాయణరావు, ప్రో. కె. జయశంకర్, కొండా లక్ష్మణ్ బాపూజీ, ప్రో. కేశవరావు జాదవ్, బియ్యాల జనార్ధనరావు లాంటి వారితో పాటు ఉద్యమాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లిన ఎందరో వాగ్గేయకారుల, కవుల, రచయితల ప్రస్తావన లేకుండా స్వరాష్ట్రం లో దశాబ్ది ఉత్సవాలు జరగడం బాధాకరమని వారు పేర్కొన్నారు. కొట్లాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో గత తొమ్మిదేళ్లుగా పాలకులు రాజ్యాంగం ద్వారా ప్రజలకు సంక్రమించిన భావప్రకటన స్వేచ్ఛ హక్కును తుంగలో తొక్కివేసి నియంతృత్వ పాలనను కొనసాగిస్తున్నారని, అలాగే సహజ వనరులైన ఇసుక, గ్రానైట్ దోపిడీ యథేచ్ఛగా కొనసాగుతున్నప్పటికి పాలకులు ఉదాసీనంగా ఉండటం పట్ల ఉద్యమ కారులు తమ ఆవేదనను వ్యక్తం చేశారు. కౌలు రైతుల పట్ల ప్రభుత్వం వివక్షను చూపడంతో రైతుల ఆత్మహత్యలు పెరిగిపోయాయని, రైతు పండించిన ధాన్యాన్ని రక్షించి,కొనుగోలు చేసే విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తమ బాధ్యతలను విస్మరించాయని వారు ఆరోపించారు. కేంద్రప్రభుత్వంలోని పాలకు లు కులాలు, మతాల పేరిట ప్రజల మధ్య అగాధం సృష్టించి పాలనను కొనసాగిస్తుంటే, రాష్ట్ర పాలకులు నిర్బంధ పద్ధతులను అవలంబిస్తు పాలనను కొనసాగిస్తున్నారని, కేంద్ర,రాష్ట్ర పాలకుల్లో అసహనం మితిమీరిపోయిందని వారు తమ ఆవేదనను వ్యక్తం చేశారు. అంతకుముందు తెలంగాణ ఉద్యమకారులు పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద తెలంగాణ అమరులకు నివాళులు అర్పించారు. ప్రజలు ప్రజా స్వామిక రాష్ట్రాన్ని కోరుకుం టున్నారని, ప్రజల ఆకాంక్షలకు అండగా నిలుస్తామని ఉద్యమకారులు పెద్దఎత్తున నినాదాలు చేసారు. తెలంగాణ ఉద్యమ రాష్ట్ర నాయకులు, ప్రముఖ న్యాయవాది ముక్కెర రాజు, డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ పల్కల ఈశ్వర్ రెడ్డి, రైతు నాయకులు గోపగాని లింగయ్య, మాదిగ మేధావుల ఫోరమ్ నాయకులు వేల్పు ల రత్నం, మాల మహానాడు నాయకులు పాక సతీష్, భారత్ బచావో ఉద్యమ నాయకులు భీమోజు సదానందం, సత్తిరెడ్డి, లెక్చరర్ల ఫోరమ్ ప్రతినిధి డా. టి. శేఖర్, తెలంగాణ ఉద్యమకారులు టి.వి. ప్రసాద్, పొడిశెట్టి వెంకటరాజం పాల్గొన్నారు.

## పజ్జొన్న చొప్పతిని నాము వచ్చి మృతి చెందిన పాడి ఆవులు



చిల్పూర్ జూన్ 21 (ప్రజామంటలు): మండలంలోని కృష్ణాజిగూడెం గ్రామానికి చెందిన జక్కుల కుమార్ కు చెందిన పాడి ఆవులు బుధవారం పశువులకు మేత కోసం అలికిన పజ్జొన్న చొప్ప తిని నాము వచ్చి మృతి చెందాయి. దాదాపు రెండు ఆవుల విలువ లక్ష ముప్పయి వేల రూపాయలు ఉంటుందని రైతుకు ఒకేసారి రెండు ఆవులు చనిపోవడం తిరని నష్టం వటింల్లిదని కావున ప్రభుత్వం తరుపున జక్కుల కుమార్ కు నష్టపరిహారం చెల్లించాలని ప్రభుత్వం ఇప్పటికైన స్పందించి పాడి పశువులకు ఇన్సూరెన్స్ పథకం ప్రవేశపెట్టాలని విజయ డైరి చేర్మెన్ సాదం రమేష్ కోరారు.

## జనగామలో అంతర్జాతీయ యోగోత్సవం



జనగామ జూన్ 21 (ప్రజామంటలు): 9వ అంతర్జాతీయ యోగా దినోత్సవ సందర్భంగా బుధవారం బతుకమ్మ కుంట నందు బజరంగ్ యోగ సంస్థాన్ (స్థాపకులు: గీతేష్ బజాజ్, యోగా గురువు) గ్రూప్ ద్వారా జనగామలో యోగోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బజరంగ్ యోగ సంస్థాన్ పిలుపుమేరకు ఎంతోమంది జనగామ వాసులు పాల్గొని ఆరోగ్యవంతమైన జనగామ ఆపై ఆరోగ్యవంతమైన దేశ నిర్మాణ ప్రతిజ్ఞలో పాల్గొన్నారు. అందరూ కలిసి సామూహికంగా యోగ చేశారు. మానసిక, శారీరక, ఆధ్యాత్మిక దృఢత్వానికి యోగ ఎంతో అవసరమని యోగా శిక్షకులు గీతేష్ బజాజ్ తెలిపారు. స్థానిక బాణాపురం హనుమాన్ దేవాలయం నిర్వాహకులు విజయ్ కుమార్ బజాజ్ , బిజెపి జిల్లా అధ్యక్షులు ఆరుట్ల దశమంత్ రెడ్డి, పాల్గొన్నారు.

## జయశంకర్ 12వ వర్ధంతి



జనగామ జూన్ 21 (ప్రజామంటలు): తెలంగాణ జాతిపిత ఉద్యమ నేత సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ 12వ వర్ధంతి జనగామ జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం, దీగోజు నరసింహచారి ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. కార్పెంటర్స్ అసోసియేషన్ అధ్యక్షులు దీగోజు సాంబచారి మాట్లాడుతూ.... రెండు దఫాలుగా గెలిచిన కేసీఆర్ ప్రభుత్వం విశ్వబ్రాహ్మణులకు చేసింది శూన్యమేనని అన్నారు. విశ్వబ్రాహ్మణులకు ప్రభుత్వం తరఫున లబ్ది ఉండే పథకాలను ప్రవేశపెట్టాలని, అలాగే జయశంకర్ సర్ విగ్రహాన్ని ట్యాంకు బండ్ పై ఏర్పాటు చేయాలని అన్నారు. జయశంకర్ ఆశయాలను కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘ ఉపాధ్యక్షులు సిద్ధిరాములు, యూత్ అధ్యక్షులు సరబోజు రాజు, ప్రచార కార్యదర్శి చెల్లోజు నవీన్, మహిళా అధ్యక్షురాలు గంగాభవాని, సుత్తోజు వీరాచారి, బత్తోజు హరి కృష్ణ,కాసోజుసంతోష్,సిద్దోజురమేష్, నరసింహచారి పాల్గొన్నారు.



కురుమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు యెగ్గే మల్లేశం కురుమ, రాష్ట్ర ఉపాధ్యక్షులు సేవెల్లి సంపత్ కురుమ, జనగామ జిల్లా అధ్యక్షులు కంచె రాములు కురుమ చేతుల మీదుగా కురుమ సంఘం జనగామ జిల్లా మొదటి ఉపాధ్యక్షులుగా మోటే శ్రీనివాస్ కు ఏకగ్రీవంగా ఎన్నుకొని నియామక పత్రాలు అందజేశారు.

# టెక్నాలజీ పెరగడంతో విపత్తులు గుర్తిస్తున్నాం !

అంతరిక్ష పరిశోధనలు పెరగడంతో నాసా,ఇస్రోలు వాతావరణ అధ్యయనంలో అనేక విషయాలు ముందే తెలియ చేస్తున్నాయి. సముద్రాల్లో వచ్చే మార్పులను పసిగడుతున్నాయి. వాతావరణ హెచ్చరికలను చేస్తున్నాయి. దీంతో వదరలు, తుఫాన్లను ముందే పసిగట్టి జాగ్రత్త పడడంలో పరిశోధనలు, ఉపగ్రహాలు ఎంతగానో తోడ్పడుతున్నాయి. ఈ క్రమంలో అంతరిక్షంలో వాతావరణ ఉపగ్రహాల సంఖ్య బాగా పెరిగిన కారణంగా తుపాన్ల రాకడను 60గంటల ముందే పసిగట్టే స్థాయికి మన సమర్థత హెచ్చింది. అందువల్ల, బంగాళాఖాతం నుంచో, అరేబియా సముద్రం నుంచో తుపాను ముప్పు ఉన్నప్పుడు ముందే హెచ్చరికలు చేస్తోంది. దీంతో ప్రాణనష్టాన్ని పరిమితం చేయగలుగుతున్నామని నిపుణులు అంటున్నారు. అయితే, అరేబియా సముద్రం తీవ్రస్థాయి తుపానులకు కేంద్రం కావడం ఆందోళన కలిగిస్తోంది. గత నాలుగు దశాబ్దాలతో పోల్చితే భూతాపం పెరుగుదల కారణంగా ఈ సముద్రజలాల ఉష్ణోగ్రత ఒకటిన్నర డిగ్రీల వరకూ హెచ్చి వరుస తుఫానులకు కారణంగా మారుతోంది. ఇదో ప్రమాదకరమైన పరిణామంగా గుర్తించాలి. పర్యావరణ విధ్వంసమే దీనికి కూడా కారణమని గుర్తించాలి. ఇటీవల గుజరాత్‌ను కుమ్మేసిన బిపర్‌జోయ్ తుఫాన్ భారీ నష్టాన్ని మిగిల్చింది. భవిష్యత్తులో కూడా బిపర్‌జోయ్ తరహా తుపానులు రావని చెప్పలేం. ఇలాంటి సందర్భంలో సమర్థంగా ఎదుర్కోవాలంటే తగిన వ్యూహం అవసరం. వ్యవస్థ కూడా ముఖ్యమే. తీరప్రాంతాల పరిరక్షణకు ఉద్దేశించిన నియమనిబంధనలను వమ్ముచేయడం మాని, వాటిని సమర్థవంతంగా అమలుచేయడం ముఖ్యం. ప్రధానంగా సముద్రం నుంచి వచ్చే గాలులును నియంత్రించే మడ అడవులను పూర్తిగా ధ్వంసం చేసాం. అలాగే సుముద్రాలకు అభిముఖంగా ఉన్న కొండలను, గుట్టలను తొలిచేసి మైదానాలుగా మార్చాం. విశాఖలో కొండల తవ్వకం ఎంతప్రమాదమో మనం గుర్తించడం లేదు. అలాగే కాకినాడలో మడ అడవులను విధ్వసం చేశాం. పూర్తిగా తెగనరికేశాం. ప్రకృతిలో తనకుకుతానుగా ఏర్పరచుకున్న రక్షణ కవచాలను మనం తొలగిస్తూ వస్తున్నాం. ఇలాంటి వాటిని ధ్వంసం చేయడం వల్ల కలిగే అనర్థాలను గుర్తించడం లేదు. బిపర్‌జోయ్ ప్రత్యక్షంగానూ, పరోక్షంగానూ పెద్ద విపత్తునే సృష్టించింది. దీని ప్రభావంతో జరగాల్సిన నష్టం జరిగింది. గుజరాత్‌లో భయపడి నంతస్థాయిలో కాకున్నా భారీ నష్టాన్ని మిగల్చింది. దాని కదలికలను, ఉధృతిని ఐఎండి కనీసం నాలుగురోజుల ముందుగానే అంచనావేయగలిగింది. గుజరాత్ తీరప్రాంత జిల్లాలను అతలాకుతలం చేసి, రాజస్థాన్‌ను వరదలతోనూ ముంచెత్తిన బిపర్‌జోయ్ గండం నుంచి గట్టెక్కాం. కేంద్రరాష్ట్ర ప్రభుత్వాల సమష్టికృషితో మానవనష్టాన్ని ఆ రాష్ట్రం బాగానే నియంత్రించ గలిగింది. వందలాది చెట్లకు కత్తెరవేయడం నుంచి కనీసం లక్షమందిని సహాయక శిబిరాలకు తరలించడం వరకూ, భద్రతాదళాలు, సహాయక బృందాలు భారీసంఖ్యలో మోహరించడం వంటి చర్యలు విపత్తును సమర్థంగా ఎదుర్కోవడానికి దోహదపడ్డాయి. వేలాది విద్యుత్ స్తంభాలు నేలకొరగడంతో వందలాది గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిచిపోవడం వంటి కష్టాలను ఎదుర్కోక తప్పలేదు. ఎంతగా పరిశోధనలు జరిగినా నష్టాన్ని నివారించుకోవడం మినహా అడ్డుకోవడం సాధ్యం కావడం లేదు. అంటే పర్యావరణ విధ్వంసం వల్ల సముద్రాలు ప్రకోపిస్తున్నాయి. సముద్రం నీటి ఉష్ణోగ్రతలు పెరిగి తుఫాన్లను కొని తెచ్చుకుంటున్నాం. రుతుపవనాల మీద బిపర్‌జోయ్ ప్రభావం స్పష్టంగా కనిపిస్తోంది. దీని ప్రభావం ఉండబోదని వాతావరణ శాస్త్రవేత్తలు ముందుగా అన్నప్పటికీ, ఇప్పుడు దానిదెబ్బతోనే రుతుపవనాలు వెనకపట్టు పట్టాయని అంగీకరించక తప్పడం లేదు. ఈ తుపాను ప్రభావంతో ఇప్పుడు వడగాడ్పులతో మరణాలు నమోదవుతున్నాయి. ఉత్తర్‌ప్రదేశ్, బిహార్ పాటు జార్ఖండ్, చత్తీస్‌గఢ్, మహారాష్ట్ర, తెలంగాణ వంటి రాష్ట్రాల్లో తీవ్ర ఎండలు దాపురించాయి. తీవ్ర వర్షలోటును ఎదుర్కొంటున్నాయి. రుతుపవన గాలుల ప్రయాణాన్ని ఈ తుపాను ప్రభావితం చేయడంతో వర్షం కురవకపోవడంతో పాటు తీవ్రమైన వేడిమిని అనుభవించాల్సి వస్తున్నది. రుతుపవనాలకు అవసరమైన తేమను ఈ తుపాను హరించడంతో తొలకరిపై తీవ్ర ప్రభావం చూపుతోంది. ఎండలతో పాటు అత్యధిక రేడియేషన్ వ్యాపిస్తోంది. నైరుతి రుతుపవనాల ప్రవేశం ఒక వారం ఆలస్యం కావడంతో పాటు నేటికీ ఎండాకాలం ఛాయలు తగ్గలేదు. సరికదా ఎండకాలాన్ని మించిన ఎండలు దంచికొడుతున్నాయి. పర్యావరణ విధ్వంసం కారణంగా భూమి వేడెక్కుతోంది. బిపర్ జోయ్ వెళ్లిపోయినా ఇంకా దాని ప్రభావం మాత్రం పోవడం లేదు. జూన్ 21 వచ్చినా చుక్క చినుకు రాలలేదు. వానచినుకుకోసం ఆకాశంకేసి చూస్తున్న అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. పసిఫిక్ మహాసముద్రం ఎల్‌నినోతో భయపెట్టింది. సరిగ్గా వానలు కురిసే సమయానికి బిపర్‌జోయ్ ముంచుకొచ్చి తీవ్ర నష్టాన్ని మిగిల్చింది. కురవబోయే వర్షాలు మరింత ఆలస్యం అయ్యేలా చేసింది. రుతుపవనాల విస్తరణతో త్వరలోనే వర్షాలు కురుస్తాయంటూ భారత వాతావరణశాఖ ఇస్తున్న హామీలు ఏవీ లెక్కప్రకారం జరగడం లేదు. రుతుపవనాలు ప్రవేశించిన కాలం కావడంతో ఇప్పటికే భారీగా వర్షాలు దంచికొట్టాల్సి ఉండాల్సింది.

జూన్ మూడోవారం దాటిపోతున్నా చాలా రాష్ట్రాలు తొలకరి పలకరింపు కోసం అల్లాడి పోతున్నాయి. ముఖ్యంగా తీవ్రమైన వడగాడ్పులతో పెద్దసంఖ్యలో ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారు. జూన్‌లో ఇలాంటి ఎండలకు ప్రజలు బలవుతున్న ఘటనలు బహుశా ఇదే ప్రథమం కావచ్చు. ఇదంతా మానవ తప్పిదం కారణంగా జరుగుతున్న విపరీతంగా గుర్తించాలి. ఉపగ్రహాల ద్వారా ముప్పును గుర్తించ వచ్చేమో కానీ ముప్పును నివారించలేం. అది మన చేతుల్లోనే ఉంది. అధిక జనాభాకు తోడు పర్యావరణ విధ్వంసం ఆపకపోతే మనతరాలే తీవ్ర ముప్పును ఎదుర్కోక తప్పదు.

# బోనాలు తెలంగాణ సంస్కృతికి ప్రతీక

గ్రామదేవతల పూజలకు ఉద్దేశిత మైనది, తెలుగు జానపదుల సంస్కృతిక వైభవానికి ఉత్తుంగ శిఖరంలా నిలుస్తున్నది బోనాల పండుగ. ఇది తెలంగాణ సాంప్రదాయాల ప్రత్యేకతను, విశిష్టతను చాటిచెప్పే పండగ. జూలై లేదా ఆగస్టు మాసంలో వచ్చే ఆషాడం వచ్చిందంటే, తెలంగాణ లోని అన్ని ప్రాంతాలలో జాతర సందడి నెలకొంటుంది. ఎక్కడ చూసినా భక్తిశ్రద్ధలతో మహిళలు సమర్పించే బోనాలే దర్శన మిస్తాయి. ప్రాచీన కాలంలో ఋతువులు మారి, ఆషాడంలో వర్షాలు కురిసి, వాతావరణ మార్పులతో, కలరా ప్లేగు లాంటి మహమ్మారి వ్యాధులు సంక్రమించే క్రమంలో, వైద్య సౌకర్యాలు లేని స్థితిలో, దేవతలను కొలవడం జరిగేది. 1813 లో భాగ్యనగరంలో వేలాది మంది గురైన సందర్భంలో, మహంకాళిని కొలవడం వల్ల వ్యాధి తగ్గుముఖం పట్టిందని, అప్పటి నుండి రాష్ట్ర రాజధాని లోనూ, బోనాల పండుగ నిర్వహిస్తున్నట్లు వాడుక.



గోల్కొండ కోటలో జగదాంబికా ఆలయంలో, అబుల్ హసన్ తానీషా పాలనా సమయంలో, ప్రధాని సైనికాధికారులుగా ఉన్న అక్కన్న, మాదన్నల కాలంలో, బోనాల ఉత్సవాలు ప్రారంభమైనట్లు కథనాలు. 1908లో మూసీకి వరదలు వచ్చినప్పుడు, నిజాం మీర్ మెహబూబ్ అలీ ఖాన్, మంత్రి కిషన్ ప్రసాద్ ను, ఏమి చేయాలని సలహా కోరగా, ఇది అమ్మవారి ఆగ్రహం ఫలితమేనని, ఆమెను శాంతింప చేయడానికి, పూజలు నిర్వహించాలని మంత్రి, ప్రభువుకు వివరించిన సందర్భంలో, నిజాం ప్రభువు లాల్ దర్వాజా సింహ వాహిని మహంకాళి అమ్మవారికి పసుపు, కుంకుమ, గాజులు, ముత్యాలు, పట్టు వస్త్రాలు, సమర్పించి పూజలు నిర్వహించిన ఫలితంగా, వరదలు తగ్గుముఖం పట్టాయని చెబుతారు. తర్వాత కాలంలో, స్థానికులు సదరు ఆలయాన్ని పునరుద్ధరించి, 1968లో కంచి కామకోటి పీఠాధిపతి జగద్గురువులచే, విగ్రహ ప్రతిష్ట చేయించడం జరిగింది. 7వ నిజాం కాలం నుండి, సికింద్రాబాద్ మహంకాళి అమ్మవారి ఆలయం లో, బోనాల ఉత్సవాలు జరుగు తున్నాయి. హైదరాబాద్ లో ప్రస్తుతం వందలాది చిన్న, పెద్ద ఆలయాలలో ఉత్సవాలు కొనసాగు తున్నాయి.

తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఆవిర్భావ అనంతరం, తెలంగాణ సాంస్కృతిక వారసత్వ అనుసరణీయమైన పండగైన బోనాలను, "రాష్ట్ర పండుగ"గా నిర్వహిస్తున్నారు. "భోజనం" ప్రకృతి కాగా "బోనం" వికృతి. జానపదులు తమకు ఇష్టమైన గ్రామ దేవతలకు సమర్పించే "నివేదనలే బోనాలు". పోచమ్మ, ఎల్లమ్మ, పెద్దమ్మ, అంకాలమ్మ, డొక్కలమ్మ, పోలేరమ్మ, మారెమ్మ, నాయకమ్మ, మొదలైన పేర్లతో పిలిచే దేవతల గుళ్ళను, ఈ సందర్భంగా దేదీప్య మానంగా అలంకరిస్తారు. బోనాన్ని కొత్త కుండలో వండి, దానితోపాటు పాలు, పెరుగు, బెల్లం, కొన్ని చోట్ల ఉల్లిపాయలతో కలిపిన బోనాన్ని, మట్టి లేక రాగి కుండలో నుంచి తమ తలపై ఉంచుకొని, ఆటగాళ్ళతో, డప్పుల తదితర వాద్యాలతో, గుడికి చేరుకుంటారు. ఈ బోనాల కుండలను, చిన్న చిన్న వేప రెమ్మలతో, పసుపు, కుంకుమ లేక తడి తెల్ల ముగ్గుతో, అలంకారం చేసి, దానిపై దీపాన్ని ఉంచుతారు. ఆషాడ మాసంలో అమ్మవారు తన పుట్టింటికి వెళుతుందని గ్రామీణుల విశ్వాసం. అందుకే తమ కూతురు తమ సొంత ఇంటికి లేదా ఆమె పుట్టింటికి వచ్చిన భావనతో ప్రేమానురాగాలు, పుట్టి పడగా, భక్తిశ్రద్ధలను మేళవించి, బోనాలను నివేదిస్తారు. గత కొంత కాలంలో వేరు వేరు ప్రాంతాలలో దీనిని "పెద్ద పండగ", "ఊర పండగ" లాంటి పేర్లతో పిలిచేవారు. తర్వాతి కాలాన బోనాలుగా పిలుస్తున్నారు.

పూర్వకాలంలో దుష్టశక్తులను పారద్రోలేందుకు, ఆలయ ప్రాంగణం బలి ఇవ్వడం జరిగేది. నేడు యాటల పేరున మేకలను లేదా కోడిపుంజులను బలి ఇవ్వడం ఆచారమైంది. పండుగ సందర్భంగా, స్త్రీలు కొత్త బట్టలు, పట్టు చీరలు, నగలు ధరించి, బోనాలు మోస్తూ వెళుతుండగా, మోసుకెళ్తున్న కొందరికి పూనకం (అమ్మవారు ఆ వహిస్తారని నమ్మక) రాగా, వారిని శాంతింప చేసేందుకు, ఆలయ సమీపాన వారి పాదాలపై నీళ్ళు కుమ్మరిస్తారు. అమ్మవారి ఇ సోదరుడైన పోతరాజును, ప్రతిబింబించే ఒక బలిష్టకాయుడు, ఒంటిపై పసుపు, నుదుటిపై కుంకుమ, కాళ్ళకు గజ్జలు కలిగి, చిన్న ధోవతి ధరించి, వాద్య ధ్వనులకు అనుగుణంగా నర్తిస్తాడు. పూజారంభకునిగా, భక్త జన రక్షకునిగా భావించబడతాడు. కొరడాలతో కొట్టుకుంటూ, వేపాకులను చుట్టుకుని, పూనకం వచ్చిన భక్తులను, అమ్మవారి సన్నిధికి తీసుకెళ్తాడు. అమ్మవారికి నివేదన అనంతరం విందు భోజనాలు ఆరగిస్తారు. ఈ కార్యక్రమంలో జాతర అనంతరం, పోతరాజుకూ పూనకం రాగా, వికృతమైన ఆగ్రహాన్ని శాంత పరచుటకు, కొమ్ములున్న మేకపోతును అందించగా, పోతరాజు తన దంతాలతో, మేక తల మొండెం వేరు చేసి, పైకి ఎగరవేస్తారు. పండుగ మొదటి రోజు నుండి, చివరి నిమజ్జనం దాకా, అత్యంత భక్తి తత్పరతతో వాతావరణం ఉంటుంది. బోనాల సమర్పణ వల్ల, ప్రధానంగా దేవతలు శాంతించి, అంటురోగాల బారిన పడకుండా కాపాడుతానని భక్తుల విశ్వాసం.

బోనాల ఉత్సవాలు గోల్కొండ జగదాంబిక అమ్మవారి ఆలయంలో ఈ నెల 22వ తేదీ గురు వారం ప్రారంభం కానున్నాయి. ప్రతి గురు, ఆదివారం బోనాల సమర్పణ, పూజలు జరుగుతాయి. జూన్ 25, జూలై 2,9,16 తేదీలలో బోనాలు, 10న రంగం, 16న పాత బస్తీలో నిర్వహించ నున్నారు. జూలై 6న ఘటం ప్రారంభం కానున్నది. రాష్ట్ర ప్రభుత్వం బోనాల నిర్వహణకు 15కోట్లు కేటాయించింది. గోల్కొండ జగదాంబిక, సికింద్రాబాద్ లోని ఉజ్జయిని మహంకాళి, పాత బస్తీలోని శ్రీ అక్కన్న మాదన్నల ఆలయాలతో పాటు పాత బస్తీ లోని 26 ఆలయాలకు రాష్ట్ర ప్రభుత్వం పక్షాన పట్టు వస్త్రాలు సమర్పించ నున్నారు.



(రామ కిష్టయ్య సంగన భట్ల)
94405 95494




## సాహితీ ప్రేమికులకు ప్రత్యేకం

"ప్రజా మంటలు" తెలంగాణ జాతీయ దినపత్రికలో ప్రతి రోజు ఒక కథను ప్రచురిస్తున్నాం. ముఖ్యంగా బాలల కథలకే ప్రాధాన్యత ఇస్తున్నవిషయాన్ని గమనించి ఉంటారు. ఇందులో ప్రచురించిన కథలలో, ఎంపిక చేసిన వాటిని "యూ ట్యూబ్ " లో కూడా పెట్టగలము. కథకులు ఈ విషయాన్ని గమనించి, సంభాషణలు చిన్నవిగా, వర్ణన తక్కువగా, సూటిగా విష యాన్ని చెప్పే కథలను పంపండి. రచయితలు తమ కథలను mantalukathalu@gmail.coఎకు పంపవచ్చు..

–ఎడిటర్

# మచ్చ







వసంతసేనుడు విజయపురి రాజ్యానికి రాజు.ఆయన కళాపోషకుడు. సాహిత్యం, సంగీతం,చిత్రలేఖనాలంటే గౌరవం. కళాకారులను ఘనంగా సత్కరించేవాడు.ఇది తెలిసి కుందనుడనే చిత్రకారుడు రాజు దర్శనార్థం రాజధానికి బయలుదేరాడు. ఎవరి రూపాన్నయినా యధాతథంగా చిత్రించడంలో వాడికి గొప్ప ప్రావీణ్యముంది. వాడొకసారి ఏదో ఊరేగింపులో రాజును చూశాడు. గుర్తుంచుకుని రాజు చిత్రపటాన్ని తయారుచేశాడు. కుందనుడు రాజధానికి చేరుకుని ఒక సత్రంలో బసచేశాడు. అక్కడ కుందనుడికి ఇద్దరు పండితులు తటస్థపడ్డారు. వాళ్ళు కుందనుడి గురించి విని" రాజదర్శనం సులభం కాదు. కాపలావాళ్ళు విరివిగా లంచాలడుగుతున్నారు.ఆ లంచం ఇచ్చుకోలేక వెనక్కి పోతున్నాం."అన్నారు."రాజుకీ విషయం ఎవరూ పిర్యాదు చేయలేదా?"అన్నాడు కుందనుడు. "రాజసేవకులతో గొడవపడటం ప్రమాదం. మన మాట విని రాజు కొందరిని శిక్షించినా అందరూ అలాంటి వారే కదా!వాళ్ళు మన మీద పగ తీర్చుకుంటారు. అయినా కాపలా వాళ్ళకు లంచమివ్వగల్గితే రాజిచ్చే కానుకలు అంతకు పదిరెట్లుంటాయి. అందువల్ల ఎవరూ నొచ్చుకోవడంలేదు. ఇవ్వగలవాళ్ళు ఇచ్చి వెడుతున్నారు." అన్నారు పండితులు."మీరు సత్రంలోనే ఉండండి. నేను రేపు రాజదర్శనం చేసుకుని, తర్వాత మీకూ రాజదర్శనం కల్గిస్తాను. ముందు నా బొమ్మ చూసి బాగుందో లేదో చెప్పండి." అన్నాడు కుందనుడు.పండితులాబొమ్మను చూసి "నువ్వు సామాన్యుడవు కాదు. చిత్రం చాలా గొప్పగా ఉంది.రాజు నీకు ఘనసత్కారం చేస్తాడు."అన్నారు.మర్నాడు కుందనుడు రాజభటులకు లంచమిచ్చి రాజదర్శనం సంపాదించి రాజుకు చిత్రపటాన్ని చూపించాడు.వసంతసేనుడాచిత్రాన్ని చూసి అమితానందపడి "నా బొమ్మను చాలా అద్భుతంగా గీశావు. నీకు ఏం కావాలో అడుగు ఇవ్వగలను"అన్నాడు."ప్రభూ!నేను ధనకాంక్షతో ఇక్కడికి రాలేదు. ఒకసారి మిమ్మల్ని చూశాను. ఆ గుర్తుతో మీ చిత్రాన్ని గీశాను. ఈ చిత్రాన్ని మీతో పోల్చుకుని నా జ్ఞాపకశక్తిని పరీక్షించుకోవాలనీ,మీలో మార్పుల్ని తెలుసుకోవాలనీ వచ్చాను. ఆ ప్రకారం ఈ చిత్రంలో చిన్నమార్పు చేయవలసి ఉంది. నాకు రంగులు, కుంచె తెప్పించండి." అన్నాడు కుందనుడు.ఆ బొమ్మలో ఇంకా ఏ మార్పులు చేస్తాడోనని రాజు కుతూహలపడి వాడడిగినవి తెప్పించాడు. కుందనుడు కుంచెను నల్లరంగులో ముంచి రాజు బుగ్గ మీద చిన్న మచ్చను పెట్టాడు. అదే కుందనుడు చేసిన మార్పు.వసంతసేనుడు తెల్లబోయి "నా ముఖం మీద మచ్చలేదే!"అన్నాడు."నేనూ అలాగే అనుకున్నాను ప్రభూ!కానీ ఇక్కడికి వచ్చాక మీ భటులద్వారా మీకీ మచ్చ వచ్చిందని తెలిసింది. వాళ్ళు దురాశతో అందరినీ లంచమడుగుతూ మీకు చెడ్డ పేరు తెస్తున్నారు. రాజభటుల గురించి తెలుసుకోక పోవటం కూడా మచ్చ అవుతుంది."అంటూ తన అనుభవాలన్నీ ఏకరువు పెట్టాడు. ఇది వింటూనే రాజు ముఖం గంభీరంగా మారిపోయింది.ఆయన కుందనుడి వంక మెప్పుకోలుగా చూసి"నీ ధైర్యసాహసాలు అభినందనీయం. లంచగొండి ఉద్యోగులతో అర్హులకు అన్ని విషయాల్లో అన్యాయం జరుగుతుంది. ఇక మీదట ఇలాంటివి జరగకుండా నా బాధ్యతగా భావిస్తాను. నేనది సాధించే వరకూ నీ బొమ్మనే అద్దంలో ప్రతిబింబంగా భావిస్తాను."అంటూసత్రంలోని పండితులక్కూడా కబురంపాడు.ఆ తర్వాత ఏడాదితిరక్కుండానే కుందనుడు మళ్ళీ వసంతసేనుడి బొమ్మ వేశాడు.ఆ బొమ్మ ముఖంలో ఈసారి మచ్చలేదు.

**డి.కె.చదువులబాబు.ప్రొద్దుటూరు**
**కడపజిల్లా, 9440703716**

# తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య జయశంకర్

## ప్రత్యేక రాష్ట్రం కోసం పరితపించిన మహనీయుడు

వరంగల్,వరంగల్,జూన్21(ప్రజామంటలు) : తెలంగాణ ఉద్యమానికే తన జీవితాన్ని అంకితం చేసి ఆజన్మబ్రహ్మచారిగా మిగిలిపోయిన మహా మనిషి ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సార్. తెలంగాణ సిద్ధాంతకర్తగా పేరుపొందిన ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ ఆగష్టు 6, 1934న వరంగల్ జిల్లా ఆత్మకూరు మండలం అక్కంపేటలో జన్మించారు. ఆర్థికశాస్త్రంలో పీహెచ్‌డి పట్టా పొంది, ప్రిన్సిపాల్‌గా, రిజిస్ట్రార్‌గా పనిచేసి కాకతీయ విశ్వవిద్యాలయం వైస్-ఛాన్సలర్ వరకు ఉన్నత పదవులు పొందారు. తెలుగు, ఉర్దూ, హిందీ, ఇంగ్లీషు భాషల్లో మంచి ప్రావీణ్యం ఉన్న జయశంకర్ తెలంగాణ ఉద్యమానికే తన జీవితాన్ని అంకితం చేసి ఆజన్మ బ్రహ్మచారిగా జీవించారు. 1969 తెలంగాణ ఉద్యమంలోనూ, అంతకు ముందు నాన్ ముల్కీ ఉద్యమంలో, సాంబార్- ఇడ్లీ గోబ్యాక్ ఉద్యమంలో పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ ఏర్పాటులో కె.చంద్రశేఖరరావుకు సలహాదారుగా, మార్గదర్శిగా వెన్నంటి నిలిచారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఆవశ్యకతపై పలు పుస్తకాలు రచించారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కళ్ళారా చూడాలని ఉందని తరుచుగా చెప్పిన జయశంకర్ ఆ కల నేరవేరకుండానే 2011, జూన్ 21న ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుకు ముందే మరణించారు. బెనారస్, అలీగఢ్ విశ్వవిద్యాలయాలనుంచి ఆర్థికశాస్త్రంలో పట్టా అందుకున్న జయశంకర్ ఓయూలో పీహెచ్‌డీ చేశారు. 1975 నుంచి 1979 వరకు వరంగల్ సీకేఎం కళాశాల ప్రిన్సిపాల్‌గా పనిచేశాడు. 1979 నుంచి 1981 వరకు కేయూ రిజిస్ట్రార్‌గా, 1982 నుంచి 1991 వరకు సీఫెల్ రిజిస్ట్రార్‌గా, 1991 నుంచి 1994 వరకు కాకతీయ విశ్వవిద్యాలయం ఉపకులపతి గా పనిచేశారు.



1969 తెలంగాణా ఉద్యమంలో జయశంకర్ చురుగ్గా పాల్గొన్నారు. అంతకుముందు 1952లో నాన్ ముల్కీ ఉద్యమంలో, సాంబార్-ఇడ్లీ గోబ్యాక్ ఉద్యమంలో కూడా పాల్గొన్నారు. 1954లో తెలంగాణ, ఆంధ్ర రాష్ట్రాల విలీనాన్ని వ్యతిరేకిస్తూ విద్యార్థి నాయకుడిగా ఆయన ఫజల్ అలీ కమిషన్‌కు నివేదిక ఇచ్చారు. 2001 నుంచి కె.చంద్రశేఖరరావుకు సలహాదారుగా, మార్గదర్శిగా తోడ్పాటు అందించారు. తెలంగాణా రాష్ట్ర ఏర్పాటు ఆవశ్యకతపై ఆయన పలు పుస్తకాలు రాశారు. తెలంగాణలోనే కాకుండా, దేశంలోని ఇతర ప్రాంతాల్లో, విదేశాల్లో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఆవశ్యకత గురించి ప్రసంగాలు చేశారు. జయశంకర్ తన ఆస్తిని, జీవితాన్ని తెలంగాణ కోసం అంకితం చేశారు. ఇప్పుడైతే నాకు ఒకే కోరిక మిగిలింది. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కళ్ళారా చూడాలి, తర్వాత మరణించాలని అనేవారు. :తెలంగాణ రాష్ట్ర అవతరణ అనంతరం ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయానికి పేరుమార్చి ఆచార్య జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయంగా పేరుపెట్టారు. అలాగే 2016 అక్టోభరు 11న తెలంగాణలో కొత్తగా ఏర్పాటుచేసిన 21 జిల్లాలలో ఒక జిల్లాకు జయశంకర్ భూపాలపల్లి జిల్లాగా నామకరణం చేసారు.

ప్రజా మంటలు
తెలంగాణ జాతీయ దినపత్రిక

నిర్భయంగా ప్రజా సమస్యలను రాయగలరా?

ప్రజల సమస్యలను నిర్భయంగా, నిష్పక్షపాతంగా రాయగలనని అనుకొంటే, మీ రచనలకు మేము వేదిక కల్పిస్తాం. మామూలు విలేఖరిగా కాకుండా, ప్రజల వైపు నిలబడగల యువకులకు ఇదే మా ఆహ్వానం. మీ గురించి కింది నంబర్లకు వాట్సాప్ చేయండి.

మేము కోరుకొనే పట్టణాలు, మండలాలు :

1.ఉమ్మడి కరీంనగర్,జిల్లాలో : -

1. మెటుపల్లి 2. కరీంనగర్, 3. పెద్దపల్లి, 4. గోదావరిఖని, 5. సిరిసిల్ల, 6. వేములవాడ, 7. హుజూరాబాద్,

2.ఉమ్మడి నిజామాబాద్ జిల్లాల్లో :

1.నిజామాబాద్ టౌన్, 2. నిజామాబాద్, రూరల్, 3. కామారెడ్డి, 4. ఆర్మూర్, 5. బోధన, 6. బాన్సువాడ,

సంప్రదించాల్సిన ఫోన్ నం. 8106184733, 9381533338

# జనగామ పట్టణ అభివృద్ధిలో ఆకుల పెంటయ్య పాత్ర కీలకం



జనగామ జూన్ 21 (ప్రజామంటలు): తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు కార్మిక ఉద్యమ నేత జనగామ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్, మాజీ ఇన్చార్జి చైర్మన్ ఆకుల పెంటయ్య పాత్ర జనగామ పట్టణ అభివృద్ధిలో కీలకమైనదని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మోకు కనకా రెడ్డి అన్నారు. బుధవారం స్థానిక గ్రేయిన్ మార్కెట్ వద్ద అమరజీవి కార్మిక పక్షపాతి ఆకుల పెంటయ్య స్తూప, విగ్రహావిష్కరణ కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈసందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి మాట్లాడుతూ.... జనగామ మాజీ ఎమ్మెల్యే సాయుధ పోరాట యోధుడు అమరజీవి కామ్రేడ్ ఎసిరెడ్డి నరసింహారెడ్డి సహచరునిగా సాయుధ పోరాట కాలంలో జనగామ పట్టణంలో సాయుధ దళాలకు సమాచారాన్ని అందిస్తూ సాయుధ దళ నాయకుల కుటుంబాలకు సమాచారం చేరవేస్తూ ఉద్యమంలో కీలక కొరియర్గా కోర్టు కేసులు జైలు శిక్షలు పడ్డ కామ్రేడ్ల యోగక్షేమాలు ప్రధాన బాధ్యతగా ఆకుల పెంటయ్య పార్టీ అప్పగించిన బాధ్యతలను నిర్వర్తించాలని తెలిపారు. సాయుధ పోరాట విరమణ అనంతరం సిపిఎం జనగామ ప్రాంతంలో విస్తరించే దాంట్లో ఏసి రెడ్డికి చేదోడువాదోడుగా ఉంటూ డివిజన్ కమిటీలో అనేక బాధ్యతలు నిర్వహించారని తెలిపారు. ముఖ్యంగా జనగామ పట్టణంలో మరియు ఈ ప్రాంతంలో హామాలి కార్మికుల సమస్యలపై యాజమాన్యాలతో రాజీ లేకుండా పోరాటాల నిర్వహించి అలాగే యాజమాన్యాలను కూడా మెప్పించాడని అన్నారు. వారి సేవలు కార్మిక వర్గం కు ఎంతో మేలు చేశాయని తెలిపారు. షాప్స్ అండ్ గ్రేయిన్ మార్కెట్ హమాలీ యూనియన్ స్థాపించి వారికోసం భవనిర్మానం చేపట్టారని అలాగే వారి భవిష్యత్తు కోసం భవిష్యత్తు నిధిని కూడా ఏర్పాటు చేసి కార్మికుద్యమాలకు ఎంతో స్ఫూర్తిదాయకంగా నిల్చారని వారి సేవలను కొనియాడారు. గ్రేయిన్ మార్కెట్ ప్రాంతంలో వారి స్థూప నిర్మాణం చేపట్టడం జరిగిందని అలాగే విగ్రహాన్ని ఏర్పాటు చేశామని, ఆవిష్కరణ ఈనెల 27 వారి 11 వ వర్ధంతి సందర్భంగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరవుతున్నారని పెంటయ్య అభిమానులు కార్మికులు వ్యాపార వర్గాలు సిపిఎం కార్యకర్తలు వేలాదిగా పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు, సాంబరాజు యాదగిరి, జిల్లా కమిటీ సభ్యులు బూడిది గోపి, పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్, జిల్లా కమిటీ సభ్యులు ఎండి అజార్, సీనియర్ నాయకులు ఎండి దస్తగీర్, రైతు సంఘం జిల్లా కార్యదర్శి భూక్యా చందు నాయక్, పెంటయ్య కుమారులు ఆకుల శ్రీనివాసరావు, ఆకుల వేణుగోపాలరావు తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ యోగా దినోత్సవం



తరిగొప్పుల జూన్ 21 (ప్రజామంటలు): అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు ఆవుల శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో యోగ గురువు గునిగంటి యాదగిరి సమక్షంలో తరిగొప్పుల జడ్పిహెచ్ఎస్ అవారణం లో యోగా ఆసనాలు చేయడం జరిగింది. తదనంతరం వారు మాట్లాడుతూ యోగా అనేది మన దినచర్యలో ఒక భాగం కావాలని అదేవిధంగా యోగా చేయడం వలన మానసిక పరిపక్వత సిద్ధిస్తుందని మనసు ఉత్తేజితం అవుతుందని అన్నారు. ముఖ్యంగా యువకులు చెడు వ్యసనాలకు గురికాకుండా యోగాబ్యాసనతో సంపూర్ణ ఆరోగ్యంతో విద్యలో రాణించాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో దమ్మన్నగాని మాధవరెడ్డి, పబ్బోజు రాం బ్రహ్మచారి, తలకొక్కుల శ్రీనివాస్, కొన్నే రాజు, జంగ వీరకుమార్, మేకల కిష్టయ్య, కర్ణ కంటి శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## దశాబ్ది ఉత్సవాలలో భాగంగా ఆధ్యాత్మిక దినోత్సవ వైభవం



జనగామ జూన్ 21 (ప్రజామంటలు): తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా ఆధ్యాత్మిక దినోత్సవ వైభవం ప్రముఖ అమ్మబావి ఉప్పలమ్మ గుడిలో పూజలు దేవీ భక్త బృందం చే అమ్మవారి నామస్మరణ వైభవోపేతంగా నిర్వహించారు. ఉప్పలమ్మ దేవాలయం ముస్తాబు చేశారు. బిఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలు చెంచారపు పల్లవి సోమి రెడ్డి మాట్లాడుతూ మళ్లీ బిఆర్ఎస్ విజయమని, కేసిఆర్ మూడవసారి ముఖ్య మంత్రిగా విజయకేతనం ఎగరవేస్తారని అన్నారు. జనగామ అభివృద్ధిలో ముందు కృషిచేసిన ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి అత్యధిక మెజార్టీతో గెలవాలని పూజలు పల్లవి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో చిన్నం వంశీ, అర్చకులు పవన్ శర్మ పాల్గొన్నారు.



9వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా గుంతకల్ పట్టణంలో పతంజలి యోగ పరివార్ యోగా గురువు చింతాముని స్వామి ఆధ్వర్యంలో స్థానిక రైల్వే గ్రౌండ్ లో నిర్వహించిన యోగ దినోత్సవంలో యోగ సభ్యులతో కలిసి పాల్గొన్నారు.



జనగామ జిల్లా విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ మాతృ సంఘం, పట్టణ స్వర్ణ కార సంఘం ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతి. పాల్గొన్న నారోజు రామేశ్వర చారి, ఆకోజు ఆంజనేయులు, మారోజు ఆనంద్, పొతుకనూరి వెంకటేశ్వర్లు, వలబోజు చక్రపాణి, జాజాల వెంకటరత్నం నారోజు గోపి, వరబోధ సత్యనారాయణ, కేశోజు మాధవ్ కుమార్, చిన్నోజు ఆంజనేయులు, జక్కోజు శ్రీనివాస్, సిరికొండ వెంకటేశ్వర్లు, పానుగంటి వెంకట్ రమణ.

## యోగా తోనే సంపూర్ణ ఆరోగ్యం



భీమదేవరపల్లి జూన్ 21 (ప్రజామంటలు): జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని బుధవారం స్థానిక ఎస్.ఆర్.కె. పాఠశాలలో విద్యార్థులు, ఉపాధ్యాయులు కొన్ని యోగాసనాల ప్రదర్శన నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపల్ కాశిరెడ్డి ఆదిరెడ్డి మాట్లాడుతూ యోగా మనిషి ఆరోగ్యానికి ఎంతైనా అవసరమని చెప్పారు. వ్యాయామ ఉపాధ్యాయులు రవళి మాట్లాడుతూ విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం కవిత, శ్వేత, కృష్ణ, స్వాతి, మానస, పాల్గొన్నారు.



తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో సందర్భంగా హిందూ ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో భాగంగా స్థానిక ఉప్పలమ్మ గుడి పక్కనగల గోశాలలో గోపూజ. ఉప్పలమ్మ గుడి అమ్మవారిని పూలతో, మామిడి తోర ణాలతో అలంకరించి అమ్మవారికి దీపం, ధూపం, నైవేద్యం సమర్పించి పూజ నిర్వహణ. ఉప్పలమ్మ గుడి అయ్య పవన్ శర్మ, భక్తులు.

# ప్రపంచం యోగా దినోత్సవం





కోరుట్లటౌన్జూన్ 21 (ప్రజామంటలు): ప్రపంచ యోగా దినోత్సవం సందర్భంగా కోరుట్ల పట్టణంలో వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో యోగా దినోత్సవం నిర్వహించారు ఈ సందర్భంగా ముఖ్య అతిథి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సురభి నవీన్ మాట్లాడుతూ.... వేల సంవత్సరాల నుండి భారతదేశంలో యోగ ఒక అంతర్భాగంగా ఉందని యోగా అంటే మనస్సుకు, శరీరానికి సంబంధించిన ఒక ప్రక్రియ. మానవుని యొక్క అనంతమైన మేధాశక్తి, ఆత్మశక్తి ల కలయికనే యోగ. సనాతన భారతీయ ధర్మం ప్రపంచానికి అందించిన ఒక గొప్ప వరం యోగా అని పేర్కొన్నారు. అటువంటి యోగాను మళ్ళీ ప్రపంచదేశాలకు సైతం పరిచయం చేసి మన దేశ సంస్కృతిని, సంప్రదాయలను నేర్పిన మౌన ముని మన ప్రధాని మోదీ అని తెలిపారు ఈ రోజును అంతర్జాతీయ యోగా దినోత్సవంగా ఒక ప్రపంచపండగ లలో యోగా ను అగ్ర భాగంలో నిలిపి భారత ఖ్యాతిని ప్రపంచ నలుదిశలా వ్యాపించడంలో ప్రధాని నరేంద్ర మోదీ కృషి మరపురానిదని అన్నారు. బీజేపీ సీనియర్ నాయకులు యోగ గురువు రాచమడుగు శ్రీనివాస్ రావు పర్యవేక్షణలో యోగా ఆసనాలు వేయడం, ఒక వేడుక లాగా జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో వాకర్స్ అధ్యక్షులు పడాల నారాయణ గౌడ్, బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు సుధవేణి మహేష్, పట్టణప్రధానకార్యదర్శులు పోతుగంటి శ్రీనివాస్, మోలుమూరి రాజ మురళి, కౌన్సిలర్ మాడవేణి నరేష్, దాసరి రాజశేఖర్, సీనియర్ నాయకులు పీసరి నర్సయ్య, తిరుమల వాసు, ఎర్ర రాజేందర్, జ్ఞనేశ్వర్, వాకర్స్ సభ్యులు, ప్రదీప్, ఆలకుంట నరేష్, కుంట తిరుమల్ స్వామీ, రాజవీర్, పిస్సంశెట్టి శ్రీనివాస్, బెళ్ళాల సత్యం, సతీష్ రావు, గుంటుక నాగరాజు, గోనె వినయ్ మొదలగు వాకర్స్ మరియు బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

# అనాధ పిల్లలకి చేయూత



ఎ.ఎస్.ఆర్. నగర్ జూన్ 21 (ప్రజామంటలు): హార్ట్ టు హెల్ప్ చారిటబుల్ ఆధ్వర్యంలో బుధవారం నాడు 9వ క్లాస్ రవళి, 7వ క్లాస్ ప్రణవి ఇద్దరు అనాధ పిల్లలకి 30 నోటు పుస్తకాలు, 2 బ్యాగులు, 2 జతలు బూట్లు (షూలు), 2 జామెంట్రీ బాక్స్, 1 బాక్స్ పెన్నులు, 2 బాక్స్ పెన్సిల్, 2 స్కేళ్ళు, ఎరేజర్, షాపనర్ అందజేసినట్లు ట్రస్ట్ అధ్యక్షులు మూడే రవి నాయక్ తెలిపారు. ఇసిఐఎల్, ఎ.ఎస్.ఆర్ నగర్ ఉండే శీలం జలసా రావు అనారోగ్య కారణంగా రెండు సంవత్సరాల క్రితం చనిపోయారు. తల్లి కూడా మతిస్థిమితం సరిగా లేనందున ఇంటి నుంచి వెళ్లిపోయింది. రవళి, ప్రణవి ఇద్దరమ్మాయిలు అమ్మమ్మ సుజాత దగ్గర ఉంటూ ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్నారు. సుజాత గుడి దగ్గర పూలు అమ్ముకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటూన్నారు. కొంతకాలం నుంచి సుజాతకి అనారోగ్య బారినపడి అన్ని విధాల ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సమీప కాలనీవాసులు వాళ్ళ ధీన పరిస్థితిని మాకు తెలియడంతో మేము స్పందించి ఈ రోజు ఇద్దరమ్మాయిలకు చదువుకు సంబంధించిన స్టడీ మెటీరియల్ అందజేదినట్లు రవి తెలిపారు. రాబోయే రోజుల్లో ఈ పిల్లలకి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు కుల్లాయి నాయక్, జయరాం నాయక్ లు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ యోగా దినోత్సవ శుభాకాంక్షలు

### బిజెపి రాష్ట్ర నాయకులు బొజ్జపల్లి సుభాష్



చిలుపూర్ జూన్ 21 (ప్రజామంటలు): మండలంలోని ఫతేపూర్ గ్రామం లో బిజెపి మండల కన్వీనర్ గుగులోతు మధు ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలకు ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర నాయకులు బొజ్జపల్లి సుభాష్ హాజరై హనుమకొండ జిల్లా ఓబిసి మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి గాజుల సంపత్, బిజెపి కార్యకర్తలకు యోగాసనాలు, యోగ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... వేల సంవత్సరాల నుండి భారతదేశంలో యోగ ఒక అంతర్భాగం. యోగ అంటే చిత్తవృత్తి నిరోధంమానవుని యొక్క అనంతమైన మేధాశక్తి , ఆత్మశక్తిల కలయికనే యోగ. సనాతన భారతీయ ధర్మం ప్రపంచానికి అందించిన ఒక గొప్ప వరం యోగా. మానసిక ఒత్తిళ్లను దూరం చేస్తూ,ఆనందాన్ని శారీరక సంపదనిచ్చే దివ్య ఔషధం యోగా. కావున ప్రతి ఒకరు ప్రతి రోజు యోగ చైయాలని కోరుకుంటూ...ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కార్యకర్తలు మోర్చా తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో చిల్పూర్ మండల ప్రధాన కార్యదర్శి గాలి రాజు, గుగులోతు మధు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మిక దినోత్సవం ఉన్నపుర చర్చిలో ప్రార్ధనలు



జనగామ జూన్ 21 (ప్రజామంటలు): జనగామ జిల్లా తెలంగాణ దశాబ్ది ఉత్సవాలో బాగంగా ఆధ్యాత్మిక దినోత్సవం సందర్భంగా జనగామ జిల్లా కేంద్రంలోని ఉన్నపుర బాప్టిస్ట్ చర్చిలో క్రైస్తవ దైవజనులు ప్రార్థనలు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న పాలన అభివృద్ధి, ప్రజల క్షేమం, నిరంతరం కృషి చేస్తున్న నాయకులు, అధికారుల కొరకు, జనగామను అభివృద్ధి పథంలో నడిపిస్తున్న జనగామ శాసన సభ్యులు ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి మరోసారి గెల్చి ప్రజలకు తన సేవలు అందించాలని ఉన్నపుర బాప్టిస్ట్ చర్చ్ దైవజనులు ఫిలిప్ పాస్టర్ ప్రార్థన చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న జనగామ మున్సిపల్ చైర్పర్సన్ పోకల జమున లింగయ్య , మున్సిపల్ కమిషనర్, బీఆర్ఎస్ టౌన్ ప్రెసిడెంట్ తాళ్ల సురేష్ రెడ్డి, టిఆర్ఎస్ సీనియర్ నాయకులు పసుల ఎబెల్, బక్క లక్ష్మణ్, రావెళ్ల రవి, తిప్పారపు ఆనంద్, పానుగంటి ప్రవీణ్, బక్క ప్రవీణ్, మామిడి లాజర్, తిప్పారాపు విజయ్, మరియ, రాజు కుమార్ రోడ్రిక్స్ దైవజనులు మోజెస్ పాస్టర్ నల్లజాన్ మేడ దైవసాయం, తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచానికి యోగాను పరిచయం చేసింది భారత దేశమే

### అంతర్జాతీయ యోగా దినోత్సవంలో

### హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్



హుస్నాబాద్ 21 మార్చి (ప్రజామంటలు): అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా హుస్నాబాద్ పట్టణంలోని ఎల్లమ్మ చెరువు కట్టపై విద్యార్థులు, ప్రజలు, మహిళలు అందరూ కలిసి యోగాసనాలు వేశారు, ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ.... ప్రతి ఒక్కరి జీవితంలో యోగ ఒక భాగం కావాలని, యోగాతో మానసిక, శారీరక ఆరోగ్యాన్ని పొందవచ్చని యోగాకు వయస్సుతో నిమిత్తం లేదని, ప్రపంచానికి యోగాను పరిచయం చేసింది మన భారత దేశమేనని ఈ సందర్భంగా మనందరం సగర్వంగా, మన దేశ వారసత్వ సంపదను భావితరాలకు అందించాల్సిన అవసరం ఉందన్నారు. అలాగే ప్రతి సంవత్సరం యోగ దినోత్సవాన్ని జరుపుకుందామని అందులో ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు కూడా అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ ఆకుల రజిత, వైస్ చైర్ పర్సన్ అయిలేని అనిత, మార్కెట్ కమిటీ చైర్మన్ ఎడవల్లి శైలజ, మున్సిపల్ కౌన్సిలర్ బొజ రమాదేవి, సిఐ కిరణ్, ఎస్ఐ మహేష్ ,అధికారులు తదితరులు పాల్గొనారు.



తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం దశాబ్ది ఉత్సవాలలో ఆధ్యాత్మిక దినోత్సవం సందర్భంగా రాయికల్ లోని చర్చ్ లో ప్రత్యేక ప్రార్థనలలో పాల్గొన్న ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్. పాల్గొన్న మున్సిపల్ ఛైర్మెన్ మోర హనుమండ్లు, ఎంపీటీసీ జిల్లా ఫోరం అధ్యక్షులు నాగరాజు, సీనియర్ నాయకులు సురేందర్ నాయక్,అనిల్,కౌన్సిలర్ మహేందర్, కమిషనర్ సంతోష్, తదితరులు.



తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా (ఆధ్యాత్మిక దినోత్సవం) శ్రీ పాలకుర్తి సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి సమావేశంలో పాల్గొన్న రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి గ్రామీణ మంచినీటి సరఫరా శాఖ మిషన్ భగీరథ చైర్మన్ ఎర్రబెల్లి దయాకర్ రావు, అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ (రెవెన్యూ) ఆలయ చైర్మన్ రామచంద్రయ్య శర్మ, ఆలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ లక్ష్మీప్రసన్న, సభ్యులు నరసింహారెడ్డి.



తెలంగాణ సిద్ధాంత కర్త ప్రొ. కొత్తపల్లి జయశంకర్ వర్ధంతి సందర్భంగా వారి విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ గోలి శ్రీనివాస్. వీరి వెంట మున్సిపల్ కమిషనర్ నరేష్, డి.ఈ. రాజేశ్వర్ మరియు కౌన్సిలర్లు ఉన్నారు.

## ఘనంగా యోగా దినోత్సవ వేడుకలు పాల్గొన్న ఎమ్మెల్సీ కౌశిక్ రెడ్డి



హుజరాబాద్ జూన్ 21 (ప్రజామంటలు): పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో బుధవారం యోగా దినోత్సవ వేడుకలను ఎమ్మెల్సీ కౌశిక్ రెడ్డి ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కౌశిక్ రెడ్డి వాకర్ అసోసియేషన్ సభ్యులతో ఆసనాలు వేసి యోగ ప్రాముఖ్యతను చాటిచెప్పారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్, కౌన్సిలర్ తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, పిడి సారయ్య, వాకర్స్ అసోసియేషన్ సభ్యులు, బిఆర్ఎస్ నాయకులు తాళ్లపల్లి రమేష్ గౌడ్, మక్కపల్లి రమేష్ పాల్గొన్నారు.

## ఆధ్యాత్మిక దినోత్సవం



చిల్పూర్ జూన్ 21 (ప్రజామంటలు): తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా నేడు ఆధ్యాత్మిక దినోత్సవం సందర్భంగా చిల్పుర్ మండలంలోని చిన్న పెండ్యాల గ్రామంలో హనుమాన్ దేవాలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజలు మరియు హెూమం కార్యక్రమంలో పాల్గొన్ని ప్రత్యేక పూజలు చేసి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ఆధ్వర్యంలో రాష్ట్రం అభివృద్ధిలో ముందుకు సాగడం జరుగుతుందని తెలిపిన జనగామ జిల్లా పరిషత్ చైర్మన్ బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పాగాల సంపత్ రెడ్డి. ఈ కార్యక్రమంలో సర్పంచుల ఫోరం అధ్యక్షులు లింగారెడ్డి, యంపిటిసి ఉమా సమ్మయ్య, మండల రైతు కోఆర్డినేటర్ జనగాం యాదగిరి, నాయకులు దామోదర్ అర్చకులు కరుణాకర్ శర్మ మరియు ఇతర నాయకులు, గ్రామస్తులు, అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

## యోగా దినోత్సవ వేడుకలు





రాయికల్ జూన్ 21 ( ప్రజా మంటలు): రాయికల్ పట్టణంలోని ప్రగతి హైస్కూల్ లో అంతర్జాతీయ యోగా దినోత్సవం ను పురస్కరించుకొని వేడుకలను ఘనంగా ఏర్పాటు చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలె జయశ్రీ శేఖర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరి జీవితంలో యోగ ప్రాధాన్యత ఎంతో ఉంటుందని, యోగా వల్ల మానసిక ప్రశాంతత, ఏకాగ్రత, బుద్ధి బలము, రోగనిరోధక శక్తి పెరుగుతుందని విద్యార్థులకు సూచించారు. తదనంతరము విద్యార్థులచే ధ్యానము, యోగ ఆసనాలు చేపించారు. పాఠశాల కరస్పాండెంట్ బాలె జయశ్రీ శేఖర్, అకాడమిక్ డైరెక్టర్ నిఖిల్ కుమార్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ పరిరక్షణలో న్యాయ విద్యార్థులు ముందుండాలి

### మాజీ చీఫ్ జస్టిస్



హనుమకొండ జూన్ 21 (ప్రజామంటలు): కాకతీయ విశ్వవిద్యాలయ న్యాయ కళాశాల మరియు దివగంత కొలిపాక ప్రకాశరావు శత జయంతి కమిటీ అద్వర్యంలో నిర్వహించిన దివంగత క్రిమినల్ లాయర్ కొలిపాక ప్రకాశరావు శతజయంతి సభ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వై. పద్మజ రాణి అధ్యక్షతన, కళాశాల మూట్ కోర్ట్ ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. కాకతీయ విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ టి. శ్రీనివాసరావు మాట్లాడుతూ.... గొప్ప మానవతావాది కొలిపాక ప్రకాశరావు అన్నారు. యువ న్యాయవాదులు కొలిపాక ప్రకాశరావు ను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. న్యాయ కళాశాల విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ టెక్నాలజీ ప్రపంచంలో వేగంగా క్రైమ్ పెరిగిందన్నారు. క్రైమ్ తన బాట మార్చుకుంది గనుక విద్యార్థులు కూడా తదనుగుణంగా తమ సామర్థ్యాన్ని పెంచేందుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమములో కీలక ఉపన్యాసం చేసిన కర్ణాటక రాష్ట్ర హైకోర్ట్ మాజీ చీఫ్ జస్టిస్ డాక్టర్ భాస్కర రావు మాట్లాడుతూ రాజ్యాంగ పరిరక్షణలో న్యాయ విద్యార్థులు ముందు వరుసలో ఉండాలి అన్నారు. విలువల పెంపు తో క్రైమ్ తగ్గింపు సాధ్యం అన్నారు, న్యాయ విద్యార్థులు తమ వృత్తిని ఆసక్తి తో నిర్వహించి కలలను సాకారం చేసుకోనీ సమాజం పై బాధ్యత కలిగి ఉండాలి అన్నారు. విశ్వవిద్యాలయ పరిధిలోని న్యాయ కళాశాలల మధ్య మూట్ కోర్ట్ పోటి నిర్వహించినట్లు విజేతలకు దివంగత క్రిమినల్ లాయర్ కొలిపాక ప్రకాశరావు కుటుంబ సభ్యులు మూట్ కోర్ట్ మొదటి బహుమతి పొందిన విశ్వవిద్యలయ న్యాయ కళాశాల మరియు ఆదర్శ న్యాయ కళాశాల విద్యార్థులకు ప్రైజ్ లు అందజేశారు. ప్రతి సంవత్సరం మూట్ కోర్ట్ పోటీలను నిర్వహించటానికి సిద్ధంగా ఉనట్లు కళాశాల డిజిటల్ లైబ్రరీ కి ఒక కంప్యూటర్ బహుకరించినట్లు కొలిపాక ప్రకాశరావు కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమం లో ప్రముఖ సీనియర్ న్యాయవాది వద్ది రాజు వెంకటేశ్వర్లు, వద్దిరాజు గణేష్ తో పాటు కళాశాల బోధనా సిబ్బంది డాక్టర్ ఎన్ సుదర్శన్, పద్మజ, వేదశ్రీ, సుజాత, ప్రభాకర్, ప్రసన్న, హరిప్రసాద్, విశ్రాంత ఆచార్యలు ఆచార్య విజయచంద్ర, ఆచార్య సుధాకర్, దివంగత కొలిపాక ప్రకాశరావు కుటుంబ సభ్యులు లక్ష్మీకాంతం, లీల, మంజుల, అరుణ్ జ్యోతి, స్నేహలత, రాధిక, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విడుదల చేసిన సావనీర్ ను అతిథులు ఆవిష్కరించారు.

## వనిత క్లబ్ గ్రేటర్ జనగామ ఆధ్వర్యంలో సర్వీస్ ఆక్టివిటీస్



జనగామ జూన్ 21 (ప్రజామంటలు): వనిత క్లబ్ గ్రేటర్ జనగామ ఆధ్వర్యంలో ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ గాయత్రి సూచన మేరకు పదిమందికి నెలకు సరిపడా కిరణం సామాను ఒక రైతు కుటుంబానికి విత్తనాలు, యూరియా, ఒక పది మందికి చీరలు ఒక ఆర్మీ మేజర్ సన్మానం చేయాలని పిలుపునిచ్చారు. ఈనేనపద్యంలో వనిత క్లబ్ గ్రేటర్ జనగామ ఆధ్వర్యంలో ప్రతి ఒక్క సర్వీస్ ఆక్టివిటీస్ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గార్లపాటి శ్రీనివాస్, ఇంటర్నేషనల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ రీజియన్ చైర్మన్ గార్లపాటి వెంకటేశ్వర్లు హాజరైనారు. ఎక్స్టెన్షన్ చైర్మన్ డాక్టర్ గంగిశెట్టి ప్రమోద్ కుమార్ జన్మ దిన సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్య క్రమంలో వనిత క్లబ్ గ్రేటర్ అధ్యక్షురాలు డాక్టర్ మాదముశెట్టి వరూ ధిని కార్యదర్శి గంగిశెట్టి అనూజ కోశాధికారి పులిగిళ్ళ నాగమణి, కల్మ ల్మాచర్లబిక్షపతి, గట్టు వెంకటేశ్వర్లు పడకండి రవీందర్ పాల్గొన్నారు.

## శ్రీరామ మందిరములో ఘనంగా ఆధ్యాత్మిక దినోత్సవ వేడుకలు



జగిత్యాల జూన్ 21 (ప్రజామంటలు): తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్స వాలలో భాగంగా పట్టణంలోని బ్రాహ్మణ వీధి శ్రీరామ మందిరంలో "ఆధ్యాత్మిక దినోత్సవ" వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా మందిరము ఆవరణను సాంప్రదాయ బద్ధంగా అలంకరిం చారు. శ్రీ సీతారామచంద్రస్వామి మరియు పరివార దేవతలను పంచా మృతాలతో అభిషేకించి వివిధ రకాల పుష్పాలతో అలంకరించారు. విచ్చేసిన భక్తులకు తీర్థ ప్రసాద వితరణ చేశారు. ఆలయ అర్చకులు బట్టాజి గోపాల్ శర్మ వైదిక క్రతువులు నిర్వహించారు.

## అంగన్వాడీ కేంద్రంలో యోగా డే వేడుకలు



జగిత్యాల రూరల్ జూన్ 21 (ప్రజామంటలు): అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా జగిత్యాల మండలం మోరపల్లి గ్రామంలోని అంగన్వాడి కేంద్రం-2 లో యోగా డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. అంగన్వాడీ టీచర్ సంకోజు పద్మారాణి లబ్ధిదారులైన మహిళలకు యోగా చేయడం వల్ల కలిగే లాభాలను వివరించారు. బడిబాట కార్యక్రమంలో భాగంగా నూతనంగా అంగన్వాడి స్కూల్ కి వస్తున్న విద్యార్థులకు సంప్రదాయ పద్ధతిలో నుదుటన కుంకుమ బొట్టు పెట్టి స్కూల్ కి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని మహిళలు, ప్రీ స్కూల్ పిల్లలు పాల్గొన్నారు.

## ప్రొ. జయశంకర్ సార్ కన్న కలల స్వప్నం



### నేటి తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలు

### జగిత్యాల జెడ్పీ చైర్ పర్సన్ దావ వసంత

జగిత్యాల జూన్ 21 (ప్రజామంటలు): ఆచార్య కొత్తపల్లి జయశంకర్ వర్ధంతి సందర్భంగా బుధవారం జగిత్యాల జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో ఆచార్య జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన జెడ్పీ చైర్ పర్సన్ దావ వసంత. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... ప్రజల గుండెల్లో ఆయన ఎప్పుడూ నిలిచే ఉంటారన్నారు. తెలంగాణ ఉద్యమం కోసం, ఉద్యమ భావజాల ప్రసరణ కోసం తన జీవితాన్నే అర్పించిన మహనీయుడు ప్రొఫెసర్ జయశంకర్ సార్ అని పేర్కొన్నారు. ఆచార్య జయశంకర్ సార్ ఆశయాలను ఒక్కొక్కటిగా నెరవేస్తున్నామని, ఆయన కలగన్న బంగారు తెలంగాణ రాష్ట్ర నిర్మాణ లక్ష్యంగా ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో పనిచేస్తున్నమన్నారు. జీవితాంతం తెలంగాణ ఉద్యమ భావజాల వ్యాప్తి కోసం కృషి చేసిన ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సార్ వర్ధంతి సందర్భంగా వారిని స్మరించుకుంటూ ఘన నివాళులు అర్పిస్తున్నాము అని అన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యులు నాగం భూమయ్య, జెడ్పీ సీఈవో రామానుజనాచార్యులు జిల్లా పరిషత్, పంచాయతీరాజ్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## దేవాలయాల్లో, చర్చిలో ప్రత్యేక పూజలు



తరిగొప్పుల జూన్ 21 (ప్రజామంటలు): తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో ( ఆధ్యాత్మిక దినోత్సవం) లో భాగంగా గ్రామ సర్పంచ్ దామెర ప్రభుదాస్ ఆధ్వర్యంలో మండలం లోని దేవాలయాల్లో మరియు చర్చిలో ప్రత్యేక పూజలు (ప్రార్థనలు) నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి అర్జుల మధుసూదన్ రెడ్డి, ఉప సర్పంచ్ అంకం శ్రీనివాస్, కార్యదర్శి భాగ్యలక్ష్మి వార్డు సభ్యులు ఏఎన్ఎం వసంత, అంగన్వాడి టీచర్లు, ఆశ వర్కర్లు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# చైతన్య సభలను జయప్రదం చేయండి

### కేజీకేఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు



తరిగొప్పుల జూన్ 21 (ప్రజామంటలు): మండల కేంద్రంలో కల్లు గీత కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు జొన్నగాని శ్రీనివాస్ మండల అధ్యక్షుడు తాళ్లపల్లి పోచయ్య ఆధ్వర్యంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు హాజరై కరపత్రం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్రంలో కల్లుగీత కార్మికులందరినీ రాజకీయ పార్టీలకు కతీతంగా ఐక్యం చేస్తూ హక్కుల సాధన కోసం కృషి చేస్తున్న కార్యకర్తల చైతన్య సభలు నిర్వహించడం జరుగుతుంది అలాగే 2022 అక్టోబర్ 19, 20, 21 తేదీల్లో రాష్ట్ర మహాసభలు యాదగిరిగుట్టలో అత్యంత జయప్రదంగా నిర్వహించాము. వేలాది మందితో బహిరంగ సభ చరిత్రలో ఎన్నడు జరగని విధంగా రాష్ట్రంలో కల్లు గీత కార్మికుల సమస్యలను చర్చించి 25 తీర్మానాలు చేసి ప్రభుత్వానికి ఇచ్చాం. ఆ తర్వాత బిఆర్ఎస్ పార్టీ నిర్వహించిన గౌడ ఆత్మీయ సమ్మేళనంలో కేటీఆర్ కొన్ని హామీలు ఇచ్చారు. గీతన్న బంధు, ద్విచక్ర వాహనాలు, సేఫ్టీ మొకూ సొసైటీలకు లిక్కర్ షాప్ లో రిజర్వేషన్ వెంటనే అమలు చేస్తామన్నారు. వారు ఇచ్చిన హామీలను అమలు చేయాలని సంఘం ఆందోళలు నిర్వహిస్తున్నది 2022 డిసెంబర్ 13న 65 ఏళ్ల ఉద్యమ యాత్ర జయప్రదంగా హైదరాబాద్ లో నిర్వహించమన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి బాల్నే వేంకట మల్లయ్య మాట్లాడుతూ.... కల్లుగీత కార్మికుల కోసం పనిచేస్తున్న సంఘం కల్లు గీత కార్మిక సంఘం అని అన్నారు. కార్యకర్తలు ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొని మారుతున్న కాలానికి అనుగుణంగా పనిచేస్తూ సంఘాన్ని నిలబెడుతున్నామన్నారు. కార్యకర్తలను మరింత చైతన్యవంతులను చేసి సంఘాన్ని బలోపేతం చేసేందుకు హక్కుల సాధనాలకు ఉద్యమాన్ని నిర్వహించేందుకు ఈ చైతన్య సభలను జనగామ జిల్లా కేంద్రంలో వైష్ణవి ఏసీ ఫంక్షన్ హాల్లో నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో తాళ్ల పెల్లి పెద్దరాజు, కొయ్యడ శంకరయ్య, జాగీర మల్లయ్య, తాళ్లపల్లి మల్లేశం, తీగల లింగం, జాగీరు పరుశరాములు, శ్రీనివాస్, జాగీరు లక్ష్మీనారాయణ, తాళ్లపల్లి బక్కయ్య, జాగిరి సత్తయ్య, రాజు, వెంకటేశ్వర్లు, ఐలయ్య, కొయ్యడ చంద్రమౌళి, తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ లో చేరిన కాంగ్రెస్ నాయకులు



రాయికల్ జూన్ 21 (ప్రజామంటలు): రాయికల్ మండల ధర్మాజిపేట్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు వేముల నర్సయ్య, కనికరపు రాజేందర్, పోతు నర్సయ్య, శనిగరపు సుమన్, మామిడిపల్లి గంగరాజం, వారి అనుచరులు 20 మంది బిఆర్ఎస్ పార్టీ అభివృద్ధి సంక్షేమ పథకాల పట్ల ఆకర్షితులై పార్టీలో చేరగా రాయికల్ పట్టణంలో పార్టీ కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీ కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కోల శ్రీనివాస్, ధర్మాజిపేట్ సర్పంచ్ స్నేహ హరీష్, ఉప సర్పంచ్, మండలం యూత్ అధ్యక్షులు వెంకటేష్ గౌడ్, సీనియర్ నాయకులు సురేందర్ నాయక్, సర్పంచుల ఫోరం శ్రీనివాస్, మాజీ ఏఎంసి డైరెక్టర్ మల్లేశం, ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి తిరుపతి, యూత్ నాయకులు అభికృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## యోగాతో మానసిక, శారీరక ప్రశాంతత

### సర్దార్ పటేల్ కాలేజీలో యోగా డే వేడుకలు




సికింద్రాబాద్ జూన్ 21 (ప్రజామంటలు): పద్మారావునగర్ లోని సర్దార్ పటేల్ డిగ్రీ, పీజీ కాలేజీలో బుధవారం యోగా డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాలలో విద్యార్థులు, సిబ్బంది పలు యోగ ఆసనాలు వేశారు. యోగా శిక్షకులు బి. రాజశేఖర్ రెడ్డి యోగా తో కలుగు ప్రయోజనాలను వివరించారు. నేటి ఆధునిక కాలంలో హార్ట్ ఎటాక్, డయాబెటిస్ , తదితర వ్యాధుల బారిన పడుతున్న వేళ, యోగా ను ఓ అలవాటుగా మార్చుకొని నిత్యం యోగా చేస్తే మానసిక, శారీరక ప్రశాంతత కలుగుతుందన్నారు. ఎలాంటి రోగాలు దరిచేరవన్నారు. ప్రిన్సిపాల్ డా. ఎన్. హేమలత, వైస్ ప్రిన్సిపాల్ అమర్ నాథ్ శర్మ, అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ రాహుల్, తెలుగు డిపార్ట్ మెంట్ హెచ్.వో.డీ డా. రమేశ్, ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ జీవన్ రెడ్డికి తెలంగాణ గల్ఫ్ వర్కర్స్ జేఏసీ వినతి



జగిత్యాల జూన్ 21( ప్రజామంటలు): జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్ లో బుధవారం గల్ఫ్ కార్మికుల జేఏసీ నాయకులు పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డిని కలిసి, వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మాట్లాడుతూ.... సొంత ఊరిలో కట్టుకున్న భార్యను, కన్న పిల్లలను వదిలి ఉపాధి కోసం గల్ఫ్ బాట పట్టి దేశం కాని దేశంలో అసువులు బాసితే ప్రభుత్వం నుండి ఒక్క రూపాయి కూడా ఇవ్వకపోవడం బాధాకరం అన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో రాజకీయాలకు అతీతంగా గల్ఫ్ కార్మికులు జేఏసీగా ఏర్పడి ఉద్యమానికి మద్దతు తెలిపి, రాష్ట్ర ఏర్పాటులో కీలక పాత్ర పోషించారని గుర్తు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రం కోసం ఉద్యమించిన గల్ఫ్ కార్మికులను ఇటు రాష్ట్ర ప్రభుత్వం గానీ,దేశానికి లక్షల కోట్ల విదేశీమారక ద్రవ్యం సమకుర్చుతున్నా అటు కేంద్రం గానీ గల్ఫ్ కార్మికులను పట్టించుకోవడము లేదని అన్నారు."గల్ఫ్ కార్మికుల పిల్లలకు గురుకులాల్లో విద్యా సౌకర్యం కల్పించాలి". ఇల్లు లేని గల్ఫ్ కార్మిక కుటుంబానికి గృహ వసతి కల్పించాలి. గల్ఫ్ నుంచి తిరిగి వచ్చి స్థానికంగా స్థిరపడిన కార్మికులకు ప్రభుత్వం నుండి స్వయం ఉపాధి కింద ఆర్థిక సాయం అందించి ఉపాధి కల్పించాలి.. గల్ఫ్ బీమా అమలు చేయాలని డిమాండ్ చేశారు. వినతిపత్రం సమర్పించిన వారిలో గల్ఫ్ కార్మికుల జేఏసీ చైర్మన్ గుగ్గిల్ల రవి గౌడ్, ప్రధాన కార్యదర్శి పరికిపండ్ల స్వదేశ్ ఉన్నారు.

# ఏ.ఐ.ఎస్.బి. 73వ వార్షికోత్సవాలను జయప్రదం చేయండి

### హుజురాబాద్ వార్షికోత్సవాల పోస్టర్ల ఆవిష్కరణ

### ఏ.ఐ.ఎస్.బి. రాష్ట్ర కార్యదర్శి మొలుగూరి హరికృష్ణ




హుజురాబాద్ జూన్ 21 (ప్రజామంటలు): అఖిల భారత విద్యార్థి బ్లాక్ ఏ.ఐ.ఎస్.బి. 73 వ వార్షికోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం హుజురాబాద్ లోని (ఎ.సి. హాస్టల్ ) లో ఈ సందర్భంగా ఏఐఎస్‌బి రాష్ట్ర కార్యదర్శి మొలుగూరి హరికృష్ణ మాట్లాడుతూ.... ఏఐఎస్‌బి 1951 జూన్ 25 న బెంగాల్ రాష్ట్రం లో ఏర్పడి నేతాజీ ఆలోచన విధానంతో సోషలిజం, శాంతి, అభ్యుదయం అనే నినాదాలతో గత 72 సంవత్సరాలుగా భారత దేశంలో విద్యార్థుల్లో జాతీయ భావాలను పెంపొందిస్తూ నేతాజీ సుభాష్ చంద్రబోస్ కలలు కన్న భారతదేశ నిర్మాణం కై ఉద్యమిస్తు విద్యారంగ సమస్యలపై పోరాటాలు కొనసాగిస్తుంది అని మొలుగూరి హరికృష్ణ అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఏ.ఐ.ఎస్.బి. శ్రేణులు జూన్ 25 న 73 వ వార్షికోత్సవాలను ఘనంగా నిర్వహించాలని ఆయన పిలుపునిచ్చారు అదేవిధంగా ఆయన మాట్లాడుతూ.... కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యా వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేస్తూ విద్యారంగ సమస్యలకు నిలయంగా మారాయన్నారు. ప్రభుత్వ విద్యాసంస్థలను కాపాడుకునే భాధ్యత పూర్తిగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఉంటుందని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యా రంగ సమస్యలను పరిష్కరించకపోతే ఏఐఎస్‌బి విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలను చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్‌బి హుజురాబాద్ డివిజన్ నాయకులు బుర్ర అజయ్ కుమార్, నాయకులు అజయ్, శ్రీకాంత్, మనీష్, శ్రీనివాస్, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

## దూప దీప నైవేద్య ఉత్తర్వులు అందజేత



ధర్మపురి జూన్ 21 (ప్రజామంటలు): నియోజకవర్గంలో సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ ప్రత్యేక చొరవతో గ్రామీణ ప్రాంతాల్లో 24 దేవాలయాలకు దూప దీపం నైవేద్యం పథకాన్ని వర్తింపజేస్తు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. తెలంగాణ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించు కుని దూప దీపం నైవేద్యం ఉత్తర్వుల పత్రాలను సంబంధిత దేవాల యంపూజారులకు సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ అందజేశారు.

# అటవీక్షేత్రంలోని అమృత్ సరోవర్ వద్ద యోగా దినోత్సవం



సారంగాపూర్ జూన్ 21( ప్రజామంటలు): వసుదైక కుటుంబం కోసం యోగ అనే ఇతి వృత్తంతో ఈ ఏడాది అంతర్జాతీయ యోగ దినోత్స వాన్ని జరుపుకుంటున్నాం. ప్రపంచ ప్రజలు యావన్మంది ఆరోగ్యంగా, సుఖ సంతోషాలతో జీవనం సాగించాలన్నది ఈ ఏడాది యోగ దినోత్సవ ముఖ్యోద్దేశ్యం.యోగా సకారాత్మక శక్తిని తెస్తుంది. ప్రపంచం మొత్తాన్ని ఒకే పెద్ద కుటుంబంగా చూడటం, విశ్వసించటమే వసుదైక కుటుంబ భావన. ఈ విధంగా చూసినప్పుడు సంప్రదాయ భారత ఆచర ణావిధానమైన యోగా "సర్వే భవంతు సుఖినః సర్వే సంతు నిరామయ" (అందరూ సంతోషంగా ఉండాలి, అందరూ రోగ రహితంగా ఉండాలి) అనే ప్రార్థన ఒక శక్తిమంతమైన చోదక శక్తిగా మారుస్తుంది. ఈ నేపథ్యంలో... ప్రభుత్వ ఆదేశాల మేరకు జగిత్యాల జిల్లా లోని 56 అమృత్ సరోవర్ ల పేరిట చెరువులు కుంటల వద్ద యోగా దినోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు ఇందులో భాగంగా సారంగాపూర్ మండల కేంద్రం బతుకమ్మ కుంట అటవీక్షేత్రంలో బుధవారం యోగా దినోత్సవం నిర్వహించారు. జిల్లా అటవీ శాఖా ధికారి బి.వెంకటేశ్వర రావు, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి కె. లక్ష్మినారాయణల ఆధ్వర్యంలో నిర్వహించిన మండల పరిషత్ అభివృద్ధి అధికారితో పాటుగా, రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా కమిటీ సభ్యులు సిరిసిల్ల శ్రీనివాస్, సారంగాపూర్ సర్పంచ్ గుర్రాల రాజేందర్ రెడ్డి, పాత్రికేయులు జైపాల్ రెడ్డి , కస్తూరిబాగాంధి బాలికల పాఠశాల విద్యార్థినులు, అధ్యాపకబృందం పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 'వసుదైక కుటుంబం కోసం యోగా' అనేది కేవలం ఒక రోజుకు పరిమితమయ్యే అంశం కాదనీ... ఎంతో ఆలోచించి, చర్చించి, ఎంతో ప్రభావశీలంగా ఉండేలా ప్రధాని నరేంద్ర మోడి ఆలోచించి రూపుదిద్దారనీ యోగా ప్రతి ఒక్కరిలో ఒక మానసిక స్థైర్యంతో పాటు ఆరోగ్య పరిరక్షణ కు ఎంతో దోహదపడుతుందన్నారు.

## అంతర్జాతీయ యోగ దినోత్సవం



ఎల్కాతుర్తి జూన్ 21 (ప్రజామంటలు): ఎల్కతుర్తి లోని ఆల్టిట్యుడ్ హై స్కూల్ లో యోగ డే ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణ సేవ సమితి నుండి ఆచర్య విష్ణు పాల్గొని విద్యార్థులకు యొగాసనాలు నెర్పించారు.వందెమాతరం ఫౌండేషన్ నుండి విష్ణు గారు పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులు యోగా ని రోజు వారి ధినచర్యలొ భాగంగా చేర్చుకోవాలని వివరించారు. స్కూల్ కరస్పాండెంట్ పుస్కూరి కార్తీక్ మాట్లాడుతూ.... యోగ యొక్క ప్రాముఖ్యతను వివరించారు. యెగా వలన మానసికంగా శారీరకంగా ఎంతో మేలు చేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాద్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# గాంధీ మెడికల్ కాలేజీలో యోగా రిసెర్చ్ ల్యాబ్ ప్రారంభం

### యోగా ప్రయోజనాలపై శాస్త్రీయ పద్ధతిలో విశ్లేషణ

### డీఎంఈ డా. కె. రమేశ్ రెడ్డి



సికింద్రాబాద్ జూన్ 21 (ప్రజామంటలు): గాంధీ మెడికల్ కాలేజీలో ఫిజియాలజీ విభాగం ఆధ్వర్యంలో యోగా రిసెర్చ్ ల్యాబ్ ను బుధవారం డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ (డీఎంఈ) ప్రొఫెసర్ రమేష్‌రెడ్డి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా డీఎంఈ రమేష్‌రెడ్డి మాట్లాడుతూ.... నూతనంగా ప్రారంభించిన యోగా రిసెర్చ్ ల్యాబ్ ద్వారా యోగా వలన కలిగే లాభాలను మరింత విస్తృతంగా, శాస్త్రీయ పద్ధతుల్లో విశ్లేషించే అవకాశం కలుగుతుందన్నారు. ప్రస్తుత సమాజంలో ప్రతి ఒక్కరు వివిధ కారణాలతో మానసిక ఒత్తిడికి గురై, చిన్నవయసులోనే బీపీ, సుగర్, హార్ట్ ఎటాక్ తదితర ప్రమాదకర వ్యాధుల బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. యోగాను ప్రతి ఒక్కరు అలవాటుగా మార్చుకొని, యోగాను నిత్యం చేస్తే ఆరోగ్యవంతమైన జీవనం సొంతం అవుతుందన్నారు. ఇంటర్నేషనల్ యోగా డే ను పురస్కరించుకుని అవేర్నెస్ ప్రొగ్రామ్ ను నిర్వహించారు. డాక్టర్లు, మెడిసన్ స్టూడెట్స్ ప్రదర్శించిన యోగాసనాలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. గాంధీ ఆస్పత్రి సూపరింటెండెంట్ ప్రొఫెసర్. రాజారావు, డిప్యూటీ సూపరింటెండెంట్ శోభన్ బాబు, వైస్ ప్రిన్సిపాల్ కృష్ణ మోహన్, ఫిజియాలజీ హెచ్ఓడీ ప్రొఫెసర్ రమాదేవి, ఎంపీహెచ్ఈవో ఎం.శ్రీనివాస్ లతో పాటు పలువురు హెచ్ఓడీలు, వైద్యులు, వైద్య విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

## స్థానిక ప్రభుత్వాల ఆదేశాలు పాటిస్తాం

### ట్విట్టర్ ఓనర్ ఎలన్ మస్క్ వెల్లడి

### ప్రధానితో భేటీలో పలు అంశాలపైచర్చ

న్యూయార్క్,జూన్21 : భారత్‌లో రైతులు ఉద్యమం చేస్తున్న సమయంలో.. ట్విట్టర్‌పై ఆ దేశం ఆంక్షలు విధించినట్లు మాజీ సీఈవో జాక్ డార్సీ ఆరోపణలు చేసిన విషయం తెలిసిందే. ఆ ఆరోపణలపై ట్విట్టర్ సంస్థ ఓనర్ ఎలన్ మస్క్స్పందించారు. స్థానిక ప్రభుత్వ ఆదేశాలను తాము పాటిస్తామని మస్క్ అన్నారు. తమ వద్ద ఎటువంటి ఆప్షన్ లేదని, స్థానిక ప్రభుత్వ చట్టాలను గౌరవిస్తామని ఆయన అన్నారు. దేశం ఏదైనా.. స్థానిక చట్టాలను గౌరవిస్తూ వాటిని అనుసరించడమే శ్రేయస్కరం అని మస్క్ తెలిపారు. చట్టాలను వ్యతిరేకించడం సముచితం కాదన్నారు. వేర్వేరు ప్రభుత్వాలకు వేర్వేరు నియమాలు, నియంత్రణలు ఉంటాయని, చట్టం ప్రకారం స్వేచ్ఛను అందించేందుకు తమ వంతు ప్రయత్నం చేస్తూ ఉంటామని మస్క్ అన్నారు. అమెరికా పర్యటనలో ఉన్న భారత ప్రధాని మోదీని కలిసిన తర్వాత మస్క్ ఈ అభిప్రాయాలు వ్యక్తం చేశారు.

## యోగాను ప్రపంచానికి చాటిన నెహ్రూ

### యోగా దినోత్సవం సందర్భంగా థరూర్ ట్వీట్

న్యూఢిల్లీ,జూన్21 : యోగా ప్రాధాన్యతను ప్రపంచానికి చాటిచెప్పిన మరొకరిని కూడా ప్రపంచ యోగా దినోత్సవం సందర్భంగా కూడా మనం గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఉందనికాంగ్రెస్ సీనియర్ నేత శశిధరూర్ అన్నారు. యోగా అవసరాన్ని మొట్టమొదట గుర్తించి, విశ్వవ్యాప్తం చేసేందుకు మాజీ ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ కృషి చేశారని శశిధరూర్ అన్నారు. వరల్డ్ యోగాడే సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నెహ్రూ యోగా చేస్తున్న ఫొటోను షేర్ చేస్తూ.. 'ప్రపంచ స్థాయిలో యోగాకు గుర్తింపు తెచ్చేందుకు జాతీయ విధానాలను రూపొందించిన నెహ్రూ గారికి కృతజ్ఞతలు. శారీరక ధృఢత్వంతోపాటు మానసికంగా చైతన్యం, ఉల్లాసాన్ని అందించే అత్యంత ప్రాచీన విద్య యోగాను మనందరం ఆచరిద్దాం' అని కాంగ్రెస్ పార్టీ ట్వీట్ చేసింది. కాంగ్రెస్ పార్టీ ట్వీట్‌కు కొనసాగింపుగా శశిధరూర్ స్పందించారు. ప్రపంచ స్థాయిలో యోగా ప్రాచుర్యాన్ని తెలియజెప్పడంలో కృషి చేసిన ప్రస్తుత ప్రభుత్వంతోపాటు ప్రతిఒక్కరికి గుర్తింపు దక్కాలి. ప్రస్తుత ప్రభుత్వం కంటే ముందే మాజీ ప్రధాని నెహ్రూ యోగాకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చారని..ప్రపంచ స్థాయిలో గుర్తింపు తెచ్చేందుకు నెహ్రూ ప్రభుత్వం కృషి చేసిందని శశథరూర్ గుర్తుచేశారు. యోగాతో మానసిక చైతన్యం పెంపొందిస్తుందని నేను ఎప్పటినుంచో చెబుతున్నాను. ఐక్య రాజ్యసమితి ద్వారా యోగా విశిష్టతను ప్రపంచానికి తెలియజెప్పడం గొప్ప విషయం అని శశిధరూర్ ట్వీట్ చేశారు.

## ట్రాక్టర్‌ను ఢీకొన్న ఆర్టీసీ బస్సు

హైదరాబాద్,జూన్21(ప్రజామంటలు) : రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. ఆర్టిసి బస్సు , ట్రాక్టర్ ను ఢీకొట్టింది. ఈ ఘటన జిల్లాలోని ఇల్లంతకుంట మండలం వల్లంపట్ల గ్రామ శివారులో చోటు చేసుకుంది ఇల్లంతకుంట నుంచి సిరిసిల్లకు వెళ్తున్న క్రమంలో ఎదురుగా వస్తున్న ట్రాక్టర్ ను బస్సు ఢీకొని బోల్తా పడింది. ఈ ఘటనలో 60 మంది తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం మేరకు ఘటనా స్థలికి చేరుకున్న పోలీసులు గాయపడిన వారిని చికిత్స నిమిత్తం స్థానిక ఆసుపత్రికి తరలించారు. బస్సు డ్రైవర్ నిర్లక్ష్యం కారణంగానే ప్రమాదం జరిగినట్లు స్థానికులు తెలిపినట్లు పోలీసులు తెలిపారు.ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు విచారణ చేపట్టారు.ఈఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## ఆచార్య జయశంకర్ను స్మరించుకున్న కెసిఆర్

హైదరాబాద్,జూన్21(ప్రజామంటలు) : ఆచార్య ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతి సందర్భంగా ఆయన సేవలను ముఖ్యమంత్రి కేసీఆర్ స్మరించుకున్నారు. రాష్ట్ర సాధనోద్యమంలో ఆయన చేసిన కృషి అజరామరమైనది అని పేర్కొన్నారు. దశాబ్ది ఉత్సవాలు జరుపుకుంటున్న తరుణంలో జయశంకర్ లేకపోవడం బాధాకరం అని అన్నారు. జయశంకర్ ఆకాంక్ష తెలంగాణ ప్రగతిలో అనునిత్యం ప్రతిబింబిస్తూనే ఉంటుందన్నారు. తెలంగాణ అమరుల స్ఫూర్తితో ప్రగతి ప్రస్థానం కొనసాగుతుందని కేసీఆర్ పేర్కొన్నారు.

## దేశ ప్రజల జాగృతి కోసం పోరాటం

### కవి గోపికి జయశంకర్ పురస్కారం

హైదరాబాద్,జూన్21(ప్రజామంటలు) : తెలంగాణ జాగృతి దేశంలో ఉన్న ప్రజలను జాగృతం చేసేందుకు భారత జాగృతిగా రూపుదిద్దుకుందని ఎమ్మెల్సీ కవిత తెలిపారు. హైదరాబాద్ అబిడ్స్‌లోని తెలంగాణ సారస్వత పరిషత్తులో భారత జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవిత అధ్యక్షతన తెలంగాణ సాహిత్య సభలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఆచార్య ఎన్ గోపికి ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ విశిష్ట సాహితీ పురస్కారం-2023ను ఎమ్మెల్సీ కవిత అందించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నందిని సిధారెడ్డి, డాక్టర్ గోరేటి వెంకన్న, డాక్టర్ తిరునగరి దేవకిదేవి, డాక్టర్ గోగు శ్యామల, నమస్తే తెలంగాణ దినపత్రిక ఎడిటర్ తిగుళ్ల కృష్ణమూర్తి, డాక్టర్ ఏనుగు నరసింహ రెడ్డి, పలువురు ప్రముఖ కవులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం సాధించుకోవడం ఎంత ముఖ్యమో మన సంస్కృతి, సంప్రదాయాలు కాపాడుకోవాలని జాగృతి ఉద్యమం చేసిందని గుర్తు చేశారు. ప్రతి సంవత్సరం సాహిత్య సభలు జరపాలని ఈ కార్యక్రమం రూపొందించామని తెలిపారు. రెండురోజుల పాటు కొనసాగే ఈ సాహిత్య సభల్లో అన్ని అంశాల మీద కూలంకషంగా చర్చలు జరుగుతాయన్నారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత తెలుగు మహాసభలు ఘనంగా నిర్వహించుకున్నామని గుర్తు చేశారు. అందరిని భాగస్వామ్యం చేస్తూ ఈ సాహిత్య సభలు విజయవంతం చేసుకుందాం అని చెప్పారు. ఎవరి భాష వారికుంటది.. ఇదే మాట్లాడాలి అని అంటే తీవ్రంగా వ్యతిరేకిస్తామన్నారు.

## వచ్చే ఎన్నికల్లో మాది ఒంటరి పోరాటం: బిఎస్పీ

హైదరాబాద్,జూన్21(ప్రజామంటలు) : రానున్న తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో బిఎస్పీ ఒంటరిగానే పోటీ చేస్తుందని బహుజన్ సమాజ్ పార్టీ(బిఎస్‌పి) తెలంగాణ అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ స్పష్టం చేశారు. కాంగ్రెస్‌తో పొత్తు పెట్టుకోనున్నట్లు వస్తున్న వార్తలను ప్రవీణ్ కుమార్ కొట్టివేశారు. తెలంగాణకు చెందిన కాంగ్రెస పార్టీ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్‌తో తాను పొత్తులపై చర్చించినట్లు కొన్ని పత్రికలలో నేడు వార్తలు వచ్చాయని, ఇవన్నీ తప్పుడు వార్తలని బుధవారం ప్రవీణ్ కుమార్ స్పష్టం చేశారు. ఎన్నికల గురించి తాము కాంగ్రెస్ నాయకులు ఎవరితోనూ చర్చించలేదని, తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలలో తమ పార్టీ ఒంటరిగానే పోటీచేస్తుందని ఆయన తెలిపారు. తమ పార్టీ జాతీయ అధ్యక్షురాలు మాయావతి ఆదేశాల మేరకు నడుచుకుంటామని ఆయన ట్వీట్ చేశారు.

# అద్భుత కట్టడంగా అమరుల స్మారక చిహ్నాం

### నేడు ప్రారంభించనున్న సిఎం కెసిఆర్

### అమరలు కుటుంబాలకు సన్మానం

హైదరాబాద్,జూన్21(ప్రజామంటలు) : రాజధాని హైదరాబాద్ నడిబొడ్డున, సచివాలాయానికి ఎదురుగా సువిశాల స్థలంలో నిర్మితమైన తెలంగాణ స్మారకాన్ని సిఎం కెసిఆర్ గురువారం ప్రారంభించనున్నారు. ఇపటపికే పనులు పూర్తికాగా,తుది మెరుగులు దిద్దుతున్నారు. పనులను మంత్రి వేముల ప్రశాంతరెడ్డి దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు. భారీస్థాయి కోడిగుడ్డు ఆకారం, అద్దంలా మెరిసిపోయే ఫినిషింగ్, పైభాగంలో ఎరుపు-పసుపు కలగలిసిన రంగులో మండుతున్న జ్వాల ఆకృతిలో ..తెలంగాణ రాష్ట్రసాధనలో అమరులైన వారికి గుర్తుగా రాష్ట్ర ప్రభుత్వం నిర్మిస్తున్న ప్రతిష్ఠాత్మక అమరవీరుల స్మారకచిహ్నం అందుబాటులోకి రానుంది.. హైదరాబాద్ నడిబొడ్డున.. ఓ వైపు హుస్సేన్‌సాగర్, మరోవైపు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయానికి మధ్యలో దీన్ని నిర్మించారు. ఈ నెల 22న ప్రారంభానికి సిద్ధమవుతున్న ఈ స్మారకానికి రూ.177.50 కోట్లు ఖర్చు చేశారు. ప్రపంచంలోనే అతిపెద్దదైన, అతుకులు లేని స్టెయిన్‌లెస్ స్టీల్‌తో నిర్మితం కావటం దీని ప్రత్యేకత. 3.29 ఎకరాల విస్తీర్ణంలో నిర్మించిన ఈ భవనం లోపల ఓ మ్యూజియంతోపాటు సుమారు 100మంది కూర్చునే సామర్థ్యం ఉన్న ఆడియో-విజువల్ హాలు, 650 మంది కూర్చునే విధంగా కన్వెన్షన్ సెంటర్, పర్యాటకుల కోసం ఓ రెస్టారెంట్‌తోపాటు ఇతర సౌకర్యాలు, 350 కార్లు, 600 బైకులకు సరిపడా పార్కింగ్ సౌకర్యం ఉన్నది. భవనం



నిర్మాణ వైశాల్యం 2.88 లక్షల చదరపు అడుగులు. హుస్సేన్‌సాగర్ అందాలు, బుద్ధవిగ్రహం, బిర్లామందిర్, అంబేద్కర్ విగ్రహం, సచివాలయం తదితర నిర్మాణాలు వీక్షించేందుకు వీలుగా టెర్రస్‌పై రెస్టారెంట్‌ను ఏర్పాటు చేశారు. అమరుల స్మారకం నిర్మాణ పనులు దాదాపు పూర్తికాగా, ప్రస్తుతం ఫినిషింగ్ పనులు, ప్రధాన ద్వారం, గ్రీనరీ తదితర పనులు కొనసాగుతున్నాయి.అమరులకు గౌరవ సూచికంగా కొవ్వొత్తులు, దీపాలు వెలిగించడం ప్రపంచవ్యాప్తంగా ఆనవాయితీ.. ఈ క్రమంలోనే వెలుగుతున్న దీపం ఆకృతిగల నిర్మాణాన్ని సీఎంకేసీఆర్ ఎంపికచేశారు. చుట్టూ స్టీలు వలయం ఉన్నప్పటికీ భవనం వేడెక్కకుండా ఉండేలా దీన్ని డిజైన్ చేశారు. పఫ్ మెటీరియల్, సపోర్టింగ్ జీఆర్సీ షీట్‌లు లోపల ఉష్ణోగ్రతను నియంత్రించటంలో సహాయపడతాయి. అమరుల స్మారకానికి సంబంధించి పాలిష్ చేయబడి ఉబ్బినట్లుగా ఉన్న బాహ్యభాగం పశ్చిమ చైనీస్ నగరమైన కరామేలోని 'క్లౌడ్ గేట్', చికాగోలోని 'బీన్' నిర్మాణాలను పోలి వుంటుంది. ఇది ప్రత్యేక రాష్ట్రసాధన ఉద్యమ అమర వీరులకు నివాళులర్పించే సంప్రదాయ మట్టి నూనె దీపాన్ని పోలి ఉండటం విశేషం. 161అడుగుల ఎత్తు, 158 అడుగుల వెడల్పుతో ప్రపంచంలో ఇంత పెద్ద అతుకులు లేని స్టెయిన్‌లెస్ స్టీల్ నిర్మాణం మరెక్కడా లేదు.హుస్సేన్‌సాగర్ తీరంలో నిర్మించిన 125 అడుగుల అత్యంత ఎత్తైన అంబేద్కర్ విగ్రహం పర్యాటకులను విశేషంగా ఆకర్షిస్తుండగా, అమరుల స్మృతి చిహ్నం మరో పర్యాటక కేంద్రంగా మారనున్నది. ఓ వైపు అత్యంత ఆకర్షణీయ సచివాలయం, మరోవైపు, ఆహ్లాదకర హుస్సేన్‌సాగర్ పరిసరాలు, బుద్ధుని విగ్రహం, లుంబినీ పార్క్, ట్యాంక్‌బండ్, నె÷-లకెస్‌రోడ్‌కుతోడు అమరుల స్మారక చిహ్నం హైదరాబాద్ నగరానికి మరింత వన్నె తేనుంది. ప్రారంభోత్సవం సందర్భంగా తుపాకులతో అమరవీరులకు గన్ సెల్యూట్ సమర్పించే కార్యక్రమంలో సీఎం కేసీఆర్ కూడా పాల్గొంటారు.అనంతరం తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ, అమరజ్యోతిని సీఎం కెసిఆర్ ప్రారంభిస్తారు. భలో ప్రముఖ ఉద్యమకారుడు, ఎమ్మెల్సీ దేశపతి అమరులకు నివాళులర్పిస్తూ గేయాన్ని ఆలపిస్తారు.సభలో 10వేల మంది క్యాండిల్ లైట్స్ ప్రదర్శిస్తూ అమరులకు నివాళులర్పిస్తారు. సభలో ఎంపికచేసిన ఆరుగురు అమరుల కుటుంబాలకు సన్మానం. డ్రోన్లతో షో, అమరవీరులకు జోహార్ అనే అక్షరాలతో స్మారకంపై లేజర్ షో నిర్వహిస్తారు.

## బీసీలకు బిచ్చమ్ కాదు రాజ్యాధికారం కావాలి

### బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు: ఎన్నం ప్రకాష్

కరీంగర్ జూన్ 21 (ప్రజామంటలు): బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఈ రోజు సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో ఉమ్మడి జిల్లా అధ్యక్షులు ఎన్నం ప్రకాష్ మాట్లాడుతూ బీసీలకు లక్ష రూపాయల స్కింను ప్రకటించడం మరియు అందులో 14 కులాలకు మాత్రమే కేటాయించడం బీసీలకు బిచ్చమ్ వేసినట్టు ఉంది. జనాభాలో 50 శాతంకు పైగా ఉన్న బీసీలు మొత్తంగా 96 కులాలలో కేవలం సంచారజాతులకు మాత్రమే ఇవ్వడం సిగ్గు చేటు అని ప్రభుత్వం ను హెచ్చరిస్తున్నాం. బీసీ మంత్రి గారేమో ప్రతి నెల దరఖాస్తులు చేసుకోవచ్చు అని చెపుతారు ప్రభుత్వ అధికారులు మాత్రం నిన్నటికి సైట్ క్లోజ్ అయింది అని చెపుతారు. ఈ రోజు బీసీలకు లక్ష రూపాయలు ఇవ్వడంలో ప్రభుత్వ అంతర్యమేమిటి దీనిని లక్ష రూపాయల నుండి 10 లక్షల కు పెంచాలని డిమాండ్ చేస్తున్నాం. రైతు బందుకు, దళిత బందుకు, మిగితావాటికి లేని కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు ఒక బీసీలకే ఎందుకు అని ఎన్నం ప్రకాష్ ప్రశ్నించారు. గత ఎన్నికల్లో కూడా బీసీలకు లోన్లు అని ప్రకటించి నామమాత్రంగా లేచి చేతులు దులుపుకొన్నారు. ఇప్పుడు కూడా ఎన్నికల వరకు మాత్రమె బీసీల ఓట్లు వేసే వరకు మాత్రమే కావున బీసీలందరు ఈ పథకాన్ని తిరస్కరించి బీసీలలో ఉన్న మొత్తం కులాలకు మరియు 10 లక్షల రూపాయల పెంచే వరకు ఉద్యమం చేపడుదమని బీసీలందరిని కోరుచున్నాం. తెలంగాణ ప్రభుత్వం కు



బీసీల ద్వారా వస్తున్న టాక్సు కానీ ఇంకమ్ ద్వారానే నడుస్తోంది. అందులో పావుల మందం ఇచ్చిన బీసీలు బాగుపడుతారు. తెలంగాణ ప్రభుత్వం ఎన్నికల్లో బీసీల ఓట్ల కొరకే ఇలా లక్ష రూపాయల స్కీమును ఎరా వేసి బీసీల ఓట్లు సంపాదించడానికి పెద్ద ఎత్తున ప్రణాళికలు సిద్ధం చేసినట్లు అందరికి అర్థం అవుతుంది. కాబట్టి బీసీ బంధు ప్రకటించే వరకు లేదా లక్ష రూపాయల నుండి 10 లక్షల రూపాయలు పెంచేంతవరకు మరియు అన్ని బీసీలలో ఉన్న ప్రతి కులానికి ఇచ్చేంత వరకు పార్టీలకతీతంగా బీసీ లందరిని ఏకం చేసి సాధించే వరకు పోరాటం చేస్తామని ప్రభుత్వం ను హెచ్చరిస్తున్నాం. ఈ సమావేశంలో పాల్గొన్నవారు రాష్ట్ర ఉపాధ్యక్షురాలు వరాల జ్యోతి, కార్యదర్శి శనగొండ శ్రీనివాస్, జిల్లా ప్రధానకార్యదర్శి దొగ్గలి శ్రీధర్, ఉపాధ్యక్షులు మంతెన కిరణ్, ఎడ్ల సురేందర్, బియ్యని తిరుపతి, బోయిని ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి బాలికల కిక్ బాక్సింగ్

### మెడల్ సాధించిన జగిత్యాల విద్యార్థిని దుబ్బాక శ్రీజ



హర్యానా రాష్ట్రంలో జరుగుతున్న జాతీయ స్థాయి బాలికల కిక్ బాక్సింగ్. సబ్ జూనియర్ స్థాయి పోటీల్లో సిల్వర్ మెడల్ సాధించిన మల్యాల ఆల్ఫోర్స్ స్కూలుకు చెందిన జగిత్యాల విద్యార్థిని దుబ్బాక శ్రీజ మెడల్ సాధించగా జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలవగా శ్రీజ ను అభినందించి శాలువాతో సత్కరించిన ఎమ్మెల్యే. ఈ కార్యక్రమంలో కో ఆప్షన్ సభ్యులు శ్రీనివాస్, ఏఎంసి వైస్ చైర్మన్ అసిఫ్, ఆటో యూనియన్ అధ్యక్షులు తొలిప్రేమ శ్రీను, నాయకులు హరీష్, కూతురు శేఖర్, రాజేష్, జహంగీర్, తదితరులు పాల్గొన్నారు.

## ఘోర రోడ్డు ప్రమాదం



రాజన్న సిరిసిల్ల జూన్ 21 (ప్రజా మంటలు): జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. టిఎస్ ఆర్టిసి బస్సు , ట్రాక్టర్ ను ఢీకొట్టింది. ఈ ఘటన జిల్లాలోని ఇల్లంతకుంట మండలం వల్లంపట్ల గ్రామ శివారులో బుధవారం ఉదయం చోటు చేసుకుంది ఇల్లంతకుంట నుంచి సిరిసిల్లకు వెళ్తున్న క్రమంలో ఎదురుగా వస్తున్న ట్రాక్టర్ ను బస్సు ఢీకొని బోల్తా పడింది. ఈ ఘటనలో 60 మంది తీవ్రంగా గాయపడ్డారు. స్థానికుల సమాచారం మేరకు ఘటనా స్థలికి చేరుకున్న పోలీసులు గాయపడిన వారిని చికిత్స నిమిత్తం స్థానిక ఆసుపత్రికి తరలించారు. బస్సు డ్రైవర్ నిర్లక్ష్యం కారణంగానే ప్రమాదం జరిగినట్లు స్థానికులు తెలిపినట్లు పోలీసులు తెలిపారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు విచారణ చేపట్టారు. ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## నార్సింగ్‌లో యువతిపై కత్తితో దాడి

### తనకు గణెళిశ్‌లో ఎలాంటి అఫైర్ లేదన్న వాసవి

హైదరాబాద్,జూన్21(ప్రజామంటలు) : కత్తిపోటుకి గురైన వాసవి అనే యువతి అసలు గణెళిష్‌కి.. తనకి మధ్య ఏం జరిగిందో మీడియాకు వివరించింది. గణెళిష్ తనతో మాట్లాడాలంటూ నార్సింగి టీ గ్రిల్ హోటల్ వద్దకు తీసుకువచ్చాడని తెలిపింది. ఈ రోజు ఇలా అటాక్ చేశాడని తెలిపింది. గణెళిష్ అంటే తనకు ఇష్టం లేదన్నారు. ఇదే విషయం చాలా సార్లు గణెళిష్‌కు చెప్పానని తెలిపింది. గణెళిష్‌తో పదేళ్లుగా పరిచయం ఉందని.. తనను ప్రేమ పేరుతో వేధించాడని.. చివరకు ఇలా అటాక్ చేశాడని వాసవి తెలిపింది. అయితే వాసవి చెబుతున్న దానికి.. తొలుత వచ్చిన న్యూస్‌కి చాలా తేడా ఉంది. గండిపేట మండలం నార్సింగి పోలీస్ స్టేషన్ పరిధిలో దారుణం చోటు చేసుకుంది. ప్రియురాలిని ఓ యువకుడు కత్తితో పొడిచిన ఘటన సంచలనం రేపింది. గుంటూరు జిల్లా పిడుగురాళ్లకు చెందిన వాసవి, గణెళిష్‌లు హైదరాబాద్‌కు ఉద్యోగాల నిమిత్తం వచ్చారు. వాసవి సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ కాగా.. గణెళిష్ జొమాటోలో పని చేస్తున్నాడు. వీరిద్దరూ కొన్ని సంవత్సరాలుగా ప్రేమించుకుంటున్నారు. ప్రతిరోజు సాయంత్రం వీరిద్దరూ కలుసుకుంటూ ఉంటారు. గత రాత్రి నార్సింగి టీ గ్రిల్ హోటల్ వద్దకు వాసవిని గణెళిష్ పిలిచాడు. ఆమె హోటల్ వద్దకు వచ్చింది. ఏమైందో ఏమో కానీ ఇద్దరి మధ్య తీవ్ర వాగ్వాదం నడిచింది. దీంతో గణెళిష్ ఒక్కసారిగా తన బ్యాగ్‌లో నుంచి కత్తిని తీసి ఆమెను పొడిచి పారిపోయాడు. వాసవి మెడ, చేతులకు తీవ్ర గాయాలయ్యాయి. ఆ తరువాత భయంతో 100కి ఫోన్ చేసి హాస్పిటల్‌కి తరలించాడు. నార్సింగి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## వచ్చే ఎన్నికల్లో గెలుపే లక్ష్యం

(మొదటిపేజీ తరువాయి)

అని అన్నారు. దీనికి ఏ కమిటీ, ఏ నివేదిక అవసరం లేదన్నారు. ఎనిమిదేళ్ల గా గిరిజనులు లక్షలాది అవకాశాలు కోల్పోయారని, ఇందుకు కేసీఆరే కారణమని రేవంత్ విరుచుకుపడ్డారు. తెలంగాణలోని అన్ని జిల్లాల నుంచి రిజర్వ్ డ్ నియోజకవర్గాలకు చెందిన నాయకులు వారి ప్రాంతాలలో పార్టీని బలోపేతం చేసేందుకు కృషి చేయాలని ప్రయత్నం చేస్తున్నారు. రిజర్వుడ్ నియోజకవర్గాల్లో కాంగ్రెస్ బలహీన పడిందని ఏఐసీసీ ఎస్సీ సెల్ కూడా గుర్తించింది. తెలంగాణలో ఉన్న 31 రిజర్వుడ్ స్థానాల్లో కాంగ్రెస్ కేవలం 6 స్థానాల్లో మాత్రమే గెలిచింది. ప్రతీ రిజర్వుడ్ నియోజకవర్గంలో మూడు వేల మందితో నాయకత్వం తయారు చేయాలని గతంలోనే నేతలకు సూచించారు. మొత్తం తెలంగాణలో లక్ష మంది సైనికులు తయారు కావాలన్నారు. బిజెపి కూడా ఇదే పద్ధతిలో ఆలోచిస్తోంది. ఇటీవల ఎస్టీ,ఎస్టీ నియోజకవర్గాలపై దృష్టి సారించి కార్యాచరణ సిద్ధం చేశారు.

## కాంగ్రెస్‌లో చేరికల కదలిక

(మొదటిపేజీ తరువాయి)

అధికారంలోకి వచ్చేంత వరకూ కలిసే ఉంటామని రాహుల్ గాంధీని ప్రధానమంత్రిని చేసుకుంటామన్నారు. ఐక్యంగా పని చేస్తూ ముందుకు వెళ్తామని స్పష్టం చేశారు. ఇటీవల ప్రియాంకా గాంధీని కోమటిరెడ్డి వెంకటరెడ్డి కలిశారు. ఖమ్మం, నల్లగొండ జిల్లాల్లో నిర్వహించనున్న బహిరంగసభలకు రావాలని ఆహ్వానించారు. ఈ క్రమంలో పార్టీ వ్యవహారాలపై చర్చ జరిగినట్లుగా తెలుస్తోంది. తనకు ఎవరితోనూ వివాదాల్లేవని.. రేవంత్ రెడ్డితో కలిసి పని చేస్తున్నానని.. కోమటిరెడ్డి.. ప్రియాంకా గాంధీకి చెప్పినట్లుగా తెలుస్తోంది.కర్ణాటక ఎన్నికల్లో విజయంతో కాంగ్రెస్ కు జోష్ రావడంతో చేరికల కోసం విస్తృతంగా ప్రయత్నిస్తున్నారు. పొంగులేటి, జూపల్లి కృష్ణారావులు పార్టీలో చేరేలా మంతనాలు పూర్తి చేశారు. వీరితో పాటు నాగర్ కర్నూల్ బీఆర్ఎస్ ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి, కొడంగల్ మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నేత గుర్నాథ్ రెడ్డి సైతం హస్తం పార్టీకి టచ్‌లోకి వచ్చారు. తాండూరు నియోజకవర్గంలో ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డితో విభేదాలు ఉన్న పట్నం మహేందర్ రెడ్డి సైతం కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లేందుకు సిద్ధంగా ఉన్నట్లు సమాచారం. ఇలా బీఆర్ఎస్‌కు ఎదుర్కోవాలంటే కాంగ్రెస్ పార్టీ వల్లే అవుతుందనే సంకేతం.. ఇతర పార్టీల్లోని నాయకులకు పంపిస్తోంది. మరోవైపు రాహుల్‌తో గురువారం రేవంత్ సమావేశమవుతారని... తెలంగాణలో పర్యటనపై క్లారిటీ వస్తుందని అంటున్నారు. ఈ నెలాఖరుకల్లా చేరికలపై క్లారిటీ వస్తుందని చెబుతున్నారు. ఇది ఆలస్యమైతే రాహుల్ గాంధీతో పొంగులేటి బ్యాచ్ కలిసే ఛాన్స్ ఉందని ప్రచారం నడుస్తోంది. ఆ భేటీ తర్వాత అధికారక ప్రకటన రావచ్చని టాక్ నడుస్తోంది. డికె శివకుమార్- సిద్ధరామయ్యల స్ఫూర్తితో సీనియర్ లీడర్లు అంతా కలిసి పని చేస్తున్నారు. సీఎల్పీ నేత భట్టి విక్రమార్క చేపట్టిన పాదయాత్రలో రేవంత్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అలా లీడర్లు అంతా కలిసి పాల్గొంటున్నారు. ఆపరేషన్ కమలం పెద్దగా వర్కౌట్ కాకపోవడంతో ఆపరేషన్ హస్తం స్పీడ్ అందుకుంది. పొంగులేటి, జూపల్లి కృష్ణారావులు పార్టీలో చేరేలా మంతనాలు పూర్తి చేశారు.

## కాళేశ్వరం నుంచి రంగనాయక సాగర్‌కు నీరు

(మొదటిపేజీ తరువాయి)

పంటల కోసం కోసం స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి నిజాం సాగర్ ప్రాజెక్టు నుంచి 1500 క్యూసెక్కుల నీటిని బుధవారం ఉదయం విడుదల చేసారు. అంతకుముందు మంత్రి యోగా డే లో పాల్గొన్నారు. ప్రజలు హాస్పిటల్‌కు వెళ్లకుండా ఉంటేనే ఆరోగ్య తెలంగాణ సాకారవుతుందని మంత్రి హరీశ్ రావు అన్నారు. పెద్దపెద్ద హాస్పిటల్స్ కట్టడం ఆరోగ్య తెలంగాణ కాదని చెప్పారు. ఆరోగ్యం కోసం మనం ప్రతిరోజూ ఒక్క గంట సమయం కేటాయించి యోగ , ప్రాణాయామం చేస్తే మంచి జీవితాన్ని పొందొచ్చని సూచించారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా సిద్దిపేట క్రికెట్ స్టేడియంలో ఘనంగా నిర్వహించారు. వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి హరీశ్ రావు యోగాసనాలు వేశారు. అనంతరం మాట్లాడుతూ.. నిత్య జీవితంలో యోగా భాగమైందని, చిన్న పెద్ద వయసుతో సంబంధం లేకుండా ప్రజలందరూ యోగ అలవర్చుకోవాలన్నారు. కొంతమంది రోగాల బారినపడిన తర్వాత ఆరోగ్యం కోసం చేసేది యోగా అని అపోహలో ఉన్నారని చెప్పారు. యోగా అనేది రోజూ సాధన చేయడం ద్వారా రోగాల బారిన పడకుండా దీర్ఘాయుష్షు లభిస్తుందని మంత్రి హరీశ్ అన్నారు. కొంతమంది నిర్లక్ష్యం చేయడం వల్ల అనారోగ్యం పాలవుతున్నారని, ఆధునిక ప్రపంచం



ఆహార అలవాట్లు కూడా మనుషులను రోగాలపాలు చేస్తున్నాయని తెలిపారు. అన్నింటికీ పరిష్కారం యోగా ఒక్కటేనని వెల్లడించారు. అనవసర విషయాలు సెల్‌ఫోన్‌లో మాట్లాడడానికి సమయం ఉంటుంది కానీ.. యోగా చేయడానికి ఉండటం లేదన్నారు. చిన్న వయసులోనే ప్రజలు అనేక రోగాలతో ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. యోగా అనేది ఒక్క శరీరానికే కాదు మనసుకు కూడా ఆరోగ్యం ఇస్తుంది. ప్రపంచ దేశాలు మన భారతదేశం నుంచి యోగా నేర్చుకుని ఆరోగ్యాన్ని పొందుతున్నారని చెప్పారు. అన్ని దవాఖానల్లో గర్భిణీలకు, వారికి అనువైన యోగాసనాలు నేర్పిస్తున్నామని, దాని ద్వారా ఆరోగ్యమైన సుఖప్రసవం అవ్వడానికి అవకాశాలున్నాయని అన్నారు. గ్రీన్ కవర్ పెంపకంలో తెలంగాణ దేశంలో మొదటి స్థానంలో నిలిచిందని చెప్పారు.

## భీమదేవరపల్లి మండల ప్రెస్ క్లబ్

### అధ్యక్ష కార్యదర్శులుగా జాన రమేష్, ఎర్రబెల్లి రమణారెడ్డి



భీమదేవరపల్లి జూన్ 21 (ప్రజావంటలు): మండలంలోని ముల్కనూరులో బుధవారం రోజున భీమదేవరపల్లి మండల ప్రెస్ క్లబ్ ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగాయి. మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షునిగా జాన రమేష్, (ఆంధ్రజ్యోతి), ఉపాధ్యక్షులుగా కొండ్రాజ్ ప్రవీణ్ కుమార్, (మన తెలంగాణ), ప్రధాన కార్యదర్శిగా ఎర్రబెల్లి రమణారెడ్డి (ఆంధ్రప్రభ), కోశాధికారిగా నల్లగొండ నాగరాజు (జనం సాక్షి), గౌరవ అధ్యక్షులు అరకాల అజయ్ కుమార్, గౌడ బాలాజీ లు ఏకగ్రీవంగా ఎన్నిక య్యారు. ఈ కార్యక్రమంలో మాదుగుల రాజ్ కుమార్, ఉప్పుల సంపత్ కుమార్, మాదుగుల సంతోష్ కుమార్, జక్కుల మల్లికార్జున్, గుడికందుల కిషోర్, సుంచు ఐలయ్య, అలుగు రమేష్ పాల్గొన్నారు.

## గడప గడపకు ధర్మసమాజ్ పార్టీ

బుగ్గారం జూన్ 21 (ప్రజామంటలు): జగిత్యాల జిల్లా బుగ్గారం మండలంలో ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు పరివర్తనలో భాగంగా బుగ్గారం గ్రామంలో గడప గడపకు ధర్మ సమాజ్ పార్టీ పరిచయ కార్యక్రమంలో బుధవారం చిరు వ్యాపారస్తులకు ధర్మ సమాజ్ పార్టీ రాజకీయ ప్రస్థానం గురించి వివరించి పరిచయం చేయడం జరిగింది. అధినేత డా.విశారదన్ మహారాజు వ్యూహాత్మక భవిష్యత్ కార్యాచరణ సబ్బండ కులాలకు బిసి, ఎస్టి, ఎస్సి లకు రాజ్యాధికారం సాధించడం, తద్వారా మహనీయులకు ఇచ్చే గొప్ప వారసత్వపు నిర్మాణం కోసం సాంస్కృతిక, సామాజిక, రాజకీయ సంస్కృతి అని వివరించరు. ఇటీవలే ఏప్రిల్ 30న డాక్టర్ విశారదన్ మహారాజు లక్షల మంది బీసీ ఎస్సీ ఎస్టీ %ఁ% ఓ సి ప్రజల సమక్షంలో తెలంగాణ రాష్ట్రంలో పీడిత ప్రజల బాధలు తొలగించడం కోసం నూతనంగా ఏర్పడిన ఈ ధర్మ సమాజ్ పార్టీని గడప గడపకు కరపత్రాలు పంచి డిఎస్పి పరిచయ కార్యక్రమం ప్రారంభించరు, అదేవిధంగా ఉపాధి హామీ కూలీలకు వారు పనిచేస్తున్న ప్రదేశానికి వెళ్లి, వారికి భారత రాజ్యాంగంలోని చట్టం ద్వారా అందరికీ పని హక్కు అమలు చేయడం ప్రభుత్వాల బాధ్యత అని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ధర్మసమాజ్ పార్టీ మండల ప్రచార కమిటీ సభ్యులు రాజేష్, పోషరాజ్, తిరుపతి, చంద్రమౌళి, వంశీ, విష్ణు, తదితరులు పాల్గొన్నారు.



# రామాయణాన్ని అపహాస్యం చేసేలా ఆదిపురుష్

## దేశవ్యాప్తంగా వెల్లువెత్తుతున్న విమర్శలు

## ఐదోరోజుకే ఢమాల్‌మన్న కలెక్షన్లు

ఆదిపురుష్ చిత్రీకరణ, సంభాషణలపై దేశవ్యాప్తంగా చర్చ సాగుతోంది. సాంప్రదాయవాదుల పండిత పామరులు సామాన్య ప్రజలు కూడా ఈ సినిమాని విమర్శిస్తున్నారు. తాము ఊహించినది వేరు. పెద్ద తెరపై కనిపించింది వేరు! దీనిని చాలామంది డైజెస్ట్ చేసుకోలేక విమర్శలు ఎక్కుపెడుతున్నారు. ముఖ్యంగా దర్శకుడు ఓంరౌత్ కి పీడకలల్ని మిగిల్చేలా అతడిని వెంబడిస్తూ మీమ్ లతో చెలరేగుతున్నారు. రామాయణం టీవీ షో నటులు అరుణ్ గోవిల్- సునీల్ లహ్రీ- దీపికా చిక్లియా నుండి మహాభారతం ముఖేష్ ఖన్నా వరకు అందరూ ఆదిపురుష్ చిత్రాన్ని విమర్శించారు. ఇదిలావుండగా ఆల్ ఇండియన్ సినీ వర్కర్స్ అసోసియేషన్ అనే వాణిజ్య సంస్థ ప్రధాని నరేంద్ర మోదీకి లేఖ రాస్తూ ఆదిపురుష్ ని నిషేధించాలని డిమాండ్ చేసింది. ఈ చిత్రాన్ని శ్రీరాముడు రామాయణంపై మా విశ్వాసానికి పూర్తి వినాశనం.. అని అసోసియేషన్ పేర్కొంది. ప్రభు శ్రీ రామ్ భారతదేశంలోని ప్రతి ఒక్కరికి దేవుడు. ఏ మత విశ్వాసం నుండి వచ్చినా ఈ చిత్రం లార్డ్ రామ్ - రావణుని కథను తెరపైకి తెచ్చింది. ఇది వీడియో గేమ్ పాత్రలా కనిపిస్తుంది. దేశంలోని ప్రతి భారతీయుడిని బాధించే డైలాగులు రాసారు అంటూ సదరు అసోసియేషన్ మండిపడింది. అయితే ప్రజలకు నచ్చనిదేదో జరుగుతోంది. ఇలాంటి తప్పిదమేదో జరుగుతోందని ప్రభాస్ చాలా ముందే ఊహించి తాను సరికాదని ఓంరౌత్ ని వారించాడా? అంటే అవుననే ఈ త్రోబ్యాక్ వీడియో చెబుతోంది. ఇతర సినిమాల విషయంలో తప్పు జరగడం వేరు. రామాయణం కథతో తీస్తున్న ఈ సినిమా విషయంలో తప్పు జరగడం వేరు. ఇది సరికాదని ఓంరౌత్ ని ప్రభాస్ వారించినట్టు ఈ వీడియోలో వెల్లడైంది. నాలుగు రోజుల షూటింగ్ అనంతరం తాను జరుగుతున్న తప్పును గ్రహించానని కూడా ప్రభాస్ అనడం స్పష్టంగా కనిపిస్తోంది. అయితే ఎన్ని విమర్శలు ఎదురైనా ఆదిపురుష్ ఇప్పటికే 370కోట్లు వసూలు చేసింది. కానీ సోమ-మంగళవారాలు కలెక్షన్లు దారుణంగా పడిపోయాయి. ఉత్తరాదిన పూర్తి డివైడ్ టాక్ పెద్ద దెబ్బ కొట్టింది. ఆదిపురుష్ బాక్సాఫీస్ డే 5 వసూళ్లు రూ.10.8 కోట్లు. భారతదేశంలోని అన్ని భాషల్లో కలెక్షన్లు దాదాపు రూ.10 కోట్ల నికర స్థాయికి తగ్గడంతో మంగళవారం డౌన్ ఫాల్ కొనసాగింది. సినిమాకు వ్యతిరేకంగా వచ్చిన నెగిటివ్ మౌత్ టాక్ కారణంగానే జనం తక్కువ సంఖ్యలో థియేటర్లకు వచ్చినట్లు తెలుస్తోంది. ఆదిపురుష్ సంభాషణలపై విమర్శలు కూడా నెగెటివ్ ఫలితానికి కారణమైంది. ఆరంభ రోజు 100కోట్లు వసూలు చేసన ఆదిపురుష్ కేవలం ఐదోరోజుకే 10 కోట్ల రేంజుకు డౌన్ ఫాల్ అవ్వడం ఊహించనిది. ఇది కేవలం నెగెటివ్ మౌత్ టాక్ విసిరిన పంచ్ అని విశ్లేషించాలి.ఒక నివేదిక ప్రకారం.. ఈ చిత్రం



మంగళవారం భారతదేశంలోని అన్ని భాషలలో కేవలం రూ.10.80 కోట్లను మాత్రమే వసూలు చేసింది. దేశీయ బాక్సాఫీస్ వద్ద వారాంతంలో రూ.220 కోట్ల తర్వాత ఈ చిత్రం సోమవారం కేవలం రూ.20 కోట్లు మాత్రమే వసూలు చేసింది. సోమవారం వరకు సిరీస్ ప్రకారం.... ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా రూ.375 కోట్ల గ్రాస్ వసూలు చేసింది.

# యానిమల్ చిత్రంలో రణ్‌బీర్‌కు జోడీగా రష్మిక



టాలీవుడ్ స్టార్ హీరోయిన్ రష్మిక మందన ఈ మధ్య హిందీ లో వరుస ఆకాశాలు అందుకుంటూ స్పీడ్ పెంచుతున్నది. ఇప్పటికే బాలీవుడ్ లో రెండు సినిమాలు కంప్లీట్ చేసిన ఈ బ్యూటీ రణబీర్ కపూర్ కి జోడీ గా యానిమల్ లో ప్రస్తుతం నటిస్తోంది. సందీప్ రెడ్డి వంగా దర్శకత్వంలో తెరకెక్కుతోన్న ఈ చిత్రాన్ని టి-సిరీస్ నిర్మిస్తోంది. ఇక ఈ మూవీ షూటింగ్ ప్రస్తుతం జరుగుతోంది. తాజాగా రష్మిక యానిమల్ షూటింగ్ కి సంబంధించి తన లాస్ట్ డేని కంప్లీట్ చేసింది. ఈ విషయాన్ని ఇన్ స్టాగ్రామ్ లో ఫోటోలు షేర్ చేసుకొని పంచుకుంది. రణబీర్ కపూర్ సందీప్ రెడ్డి వంగా తో పాటు మొత్తం యానిమల్ టీమ్ తో కలిసి దిగిన ఫోటోలని రష్మిక పంచుకున్నారు. ఈ ఫోటోలు ఇప్పుడు నెట్టింట వైరల్ గా మారాయి. యానిమల్ షూటింగ్ లో నైట్ షూటింగ్ తో నా లాస్ట్ డే కంప్లీట్ చేసినట్లు రష్మిక మందన అందు లో రాసుకొచ్చింది.తనకి సంబందించిన సీక్వెన్స్ అన్ని పూర్తయినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో 50 రోజుల షూటింగ్ షెడ్యూల్ ని ఫినిష్ చేసుకొని ఆమె యానిమల్ టీమ్ కి సెండాఫ్ చెప్పేసి హైదరాబాద్ తిరిగి వస్తోంది. ప్రస్తుతం సుకుమార్ దర్శకత్వంలో అల్లు అర్జున్ చేస్తోన్న పుష్ప 2 మూవీ షూటింగ్ లో ఆమె జాయిన్ కానుంది. ఈ సినిమాకి సంబందించిన బన్నీ రష్మిక మధ్య కీలక ఎపిసోడ్స్ షూటింగ్ చేయడానికి సుకుమార్ ఎ÷-లాన్ చేస్తున్నారు. ఇక యానిమల్ సినిమాకి ప్యాకప్ చెప్పిన సందర్భంగా ఫోటోలు పంచుకోవడం తో ఆసక్తికరంగా ఆమె పోస్ట్ కూడా పెట్టారు. ఇప్పటి వరకు యానిమల్ మూవీ కోసం 50 రోజుల షూటింగ్ చేశాను. ఈ రోజుతో నా పార్ట్ అంతా కంప్లీట్ అయ్యింది. యానిమల్ టీమ్ ని వదిలేస్తూ ఉంటే చాలా లోన్లీగా ఫీల్ అవుతున్నా. ఇన్ని రోజులు చాలా ఇష్టంగా వారి తో కలిసి పని చేశాను.టీమ్ అంతా నన్ను అద్భుతంగా రిసీవ్ చేసుకున్నారు. అందరికి నా గుండెల్లో ప్రత్యేక స్థానం ఉంటుంది. సందీప్ రెడ్డి వంగా గురించి ప్రత్యేకంగా చెప్పుకోవాలి. అతని మేకింగ్ విజన్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. చాలా నిబద్ధతతో పని చేస్తారు. నటులకి కావాల్సినంత స్వేచ్ఛ ఇస్తారు. కచ్చితంగా యానిమల్ లో నా పాత్ర మీ అందరికి నచ్చుతుంది అంటూ రష్మిక రాసుకొచ్చారు. ఈ ఫోటోలు పోస్ట్ ఇప్పుడు సోషల్ మీడియా లో వైరల్ అవుతోంది.

# విజువల్ వండర్‌గా మిషన్ ఇంపాజిబుల్-7

## అద్భుతం అంటూ టామ్ క్రూజ్‌కు అభినందనలు

గాల్లోనే శత్రువు లతో పోరాటాలు.. విమానం పై నుంచి విమానం పైకి జంప్ లు.. కొండ శిఖరం పై నుంచి బైక్ జంప్ లు.. భయానక కార్ ఛేజ్ లు.. పారాచూట్ తో అద్భుత సాహసవిన్యాసాలు.. గగుర్పొడిచే ట్రైన్ ఎపిసోడ్.. ఒకటేమిటి అరివీర సాహస విన్యాసాలతో రక్తి కట్టించడంలో టామ్ క్రూజ్ తర్వాతే. అతడు నటించే ప్రతి సినిమా దేనికదే యాక్షన్ అడ్వెంచర్ కేటగి రీలో క్లాసిక్స్‌గా నిలుస్తున్నాయి. టాప్ గన్ మూవరిక్ తర్వాత అతడు నటించిన ఎంఐ 7 విడుదల కు సిద్ధమవుతోంది. మిషన్ ఇంపాజిబుల్ సిరీస్ అంటేనే గగుర్పొడిచే యాక్షన్ విన్యాసాల తో భయానక పోరాటా లతో సాగే గూఢచారి సిరీస్ గా ప్రజల అభిమానం చూరగొంది. ఇప్పటికే ఈ ఫ్రాంఛైజీ లో తొలి ఆరు సినిమాలు బ్లాక్ బస్టర్లుగా నిలిచాయి. టామ్ క్రూజ్ 60 ఏళ్ల వయసులో గగుర్పొడిచే సాహసాలతో షాక్ లిస్తున్న తీరు నిరంతరం చర్చనీయాంశంగా మారుతోంది. మిషన్: ఇంపాజిబుల్ సిరీస్ ఏడవ భాగం జూలై 12న విడుదల కానున్న సందర్భంగా సరిగ్గా 20 రోజుల ముందే భారతదేశం లో విపరీతమైన క్యూరియాసిటీ నెలకొంది. మోస్ట్ అవైటెడ్ 'మిషన్: ఇంపాజిబుల్ 7' స్టార్-స్టడెడ్ వరల్డ్ ప్రీమియర్ రోమ్‌లో వీక్షించిన వారంతా సమీక్షల్లో చాలా అద్భుతం అంటూ కొనియా డారు. ఊహించిన విధంగానే ప్రీమియర్ ల నుండి సానుకూల స్పందన లభించింది.

# కెప్టెన్ మిల్లర్‌గా ధనుష్




తమిళ హీరోల్లో ధనుష్‌కు కూడా తెలుగులో మంచి పాపులారిటీయే ఉంది. ఆయన సినిమాలో ఓ భారీ రేంజ్ లో హిట్లు కాకపోయినా.. ఉన్నంతలో కాస్త బెటర్‌గానే పర్‌ఫార్మ్ చేస్తాయి. ఇక కెరీర్ ప్రారంభం నుంచే ఆయన నటించిన సినిమాలు తమిళంతో పాటు తెలుగులోనూ అడపా దడపా రిలీజవుతూ వచ్చాయి. అయితే ఎనిమిదేళ్ల క్రితం వచ్చిన రఘువరన్ బిటెక్‌తో మంచి పాపులారిటీ తెచ్చుకున్నాడు. ఆ తర్వాత ఆయన నటించిన సినిమాలన్ని తమిళంతో పాటు తెలుగులోనూ విడుదలవుతూ వస్తున్నాయి. ఇక ఇటీవలే సార్‌తో వంద కోట్ల మార్క్‌ను అవలీలగా కొట్టేశాడు. ప్రస్తుతం ధనుష్ కేప్టెన్ మిల్లర్ సినిమా చేస్తున్నాడు. అరుణ్ మతేశ్వరణ్ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాలో సందీప్ కిషన్ కీలక పాత్ర పోషిస్తున్నాడు.ఇక ఈ సినిమా తర్వాత ధనుష్ ఆనంద్ ఎల్‌రాయ్ దర్శకత్వంలో ఓ సినిమా చేయబోతున్నాడు. ఇప్పటికే ప్రీ ప్రొడక్షన్ పనులు కూడా స్టార్ట్ అయినట్లు సమాచారం. కాగా ఈ సినిమాకు సంబంధించిన ఓ వార్త నెట్టింట తెగ వైరల్ అవుతుంది. ఈ సినిమా ఏయిర్ ఫోర్స్ బ్యాక్‌డ్రాప్‌లో తెరకెక్కనుందట. దీనికే లవ్ టచప్ ఇచ్చినట్లు తెలుస్తుంది. అంతేకాకుండా ఈ సినిమా కోసం అత్యంత ఖర్చుతో ఏయిర్‌ఫోర్స్ సెట్‌ను రూపొందిస్తున్నారట. ఇక ధనుష్‌కు జోడీగా బాలీవుడ్ తారను ఎంపిక చేసే ప్లాన్‌లో ఉన్నారట. ఈ సినిమా షూటింగ్ వచ్చే ఏడాది ప్రారంభంలో మొదలు కానుందట. గతంలో వీళ్ల కాంబినేషన్లో వచ్చిన అత్రంగీ రే సినిమాకు ప్రేక్షకుల నుంచి సూపర్ రెస్పాన్స్ వచ్చింది.

# ఓటిటిలో ఇక సందడే సందడి విడుదలవుతున్న పలు కొత్త సినిమాలు




ప్రతివారం థియేటర్స్‌లో సినిమాలు రిలీజ్ అవుతూ ఉంటాయి. డేట్స్ బట్టి టైమ్ బట్టి ఒక్కోసారి పెద్ద సినిమాలు వస్తూ ఉంటాయి. ఒక్కోసారి చిన్న చిత్రాలు రిలీజ్ అవుతాయి. జూన్ 16న ఆదిపురుష్ సినిమా రిలీజ్ అయ్యి ఆవరేజ్ టాక్ తెచ్చుకున్న సంగతి తెలిసిందే. ఇక రానున్న శుక్రవారం కావాల్సినంత సందడి థియేటర్స్ లో కనిపించబోతోంది. అలాగే ఓటీటీ లో కూడా ఇంటరెస్టింగ్ సినిమాలు వెబ్ సిరీస్ లు ఈ వారం ప్రేక్షకుల ని అలరించడా నికి రెడీ అవుతున్నాయి. వాటిని ఓ సారి చూసు కుంటే శివ కందుకూరి హీరో గా తెరకెక్కిన మను చరిత్ర,వాసంతి రవి విమలా రామన్ నటిస్తోన్న హర్రర్ థ్రిల్లర్ అస్విన్స్,అవికా గోర్ నటించిన హిందీ మూవీ 1920: హారర్స్ ఆఫ్ ది హార్ట్,ఫహద్ ఫాసిల్ హీరోగా నటిస్తోన్న పవన్ ఒడయార్ దర్శకత్వంలో తెరకెక్కిన ధూమం,తమిళ్ మూవీ రెజీనా సినిమాలు జూన్ 23న రిలీజ్ కాబోతున్నాయి. వీటిలో ధూమం సినిమా పై హెవీ ఎక్స్ పెక్టేష న్స్ ఉన్నాయి. ఇక ఓటీటీ ఎంటర్టంల్గన్మెంట్ లోకి వెళ్తే సినిమాలు వెబ్ సిరీస్ లు చాలానే ఉన్నాయి. అమెజాన్ ప్రైమ్ లో నరేష్ పవిత్రా లోకేష్ మళ్ళీ పెళ్లి మూవీ జూన్ 23 నుంచి స్ట్రీమింగ్ కాబోతోంది. నవాజుద్దీన్ సిద్దిఖ్ నటిస్తోన్న టికు వెడ్స్ షేరు అనే హిందీ మూవీ జూన్ 23 నుంచి టెలికాస్ట్ కాబోతోంది. ఆహాలో నరేష్ పవిత్ర లోకేష్ మళ్ళీ పెళ్లి జూన్ 23 నుంచి ప్రసారం కాబోతోంది. రాహుల్ రామకృష్ణ నవ్య స్వామి జోడీ గా నటిస్తోన్న ఇంటింటి రామాయణం జూన్ 23న రిలీజ్ అవుతోంది.డిస్నీ ప్లస్ హాట్స్టార్ మలయాళీ వెబ్ సిరీస్ కేరళ క్రైమ్ జూన్ 23 నుంచి స్ట్రీమింగ్ కానుంది.జీ5లో సల్మాన్ ఖాన్ కిసీ కా భాయ్ కిసీ కి జాన్ మూవీ జూన్ 23 నుంచి ప్రసారం అవ్వనుంది.

# వరల్డ్ కప్ సాధించే సత్తా ఉందా

- టీమిండియాకు అంత సులభం కాదేమో
- ప్రస్తుత జట్టు సభ్యులు ఆటతీరుపై విశ్లేషకుల అభిప్రాయం



ముంబై,జూన్21 : సొంత గడ్డపై జరిగే వన్డే ప్రపంచకప్ టీమిండియాకు సవాల్ వంటిదేనని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. అనుభవజ్ఞులైన ఆటగాళ్లు లేకపోవడమే కారణమన్న అభిప్రాయం వస్తోంది. మొన్నటికి మొన్న డబ్ల్యూటిసి ఫైనల్లో చెత్త ప్రదర్శన చూపారు. ఆస్ట్రేలియా మంచి దూకుడు మీదుంది. భారత్‌తో పాటు, ఇంగ్‌ండ్‌తో యాషిస్ సీరిస్‌లో తొలి టెస్ట్ విజయాన్ని సాధించింది. ఈ క్రమంలో జట్టు కూర్పునకు ఇప్పటి నుంచే కసరత్తు చేయాల్సి ఉంటుంది. 2011 భారత్‌లో జరిగిన వన్డే విశ్వకప్‌లో భారత్ ఛాంపియన్‌గా నిలిచింది. ఆ తరవాత ఇక కప్పు దక్కలేదు. అయితే ఈసారి మాత్రం ట్రోఫీని సాధించడం టీమిండియా కు అంత తేలికేం కాదనే చెప్పాలి. అప్పట్లో సచిన్, సెహ్వాగ్, గంభీర్, యువరాజ్‌లకు తోడు మహేంద్ర సింగ్ ధోనీ రూపంలో మిస్ట ర్ కూల్ కెప్టెన్ ఉండేవాడు. అయితే ఈసారి స్టార్ క్రికెటర్లతో పాటు ధోనీ వంటి అత్యుత్తమ సారథి టీమిండియాకు అందుబాటులో లేకుండా పోయాడు. యువరాజ్, సురేశ్ రైనా, గంభీర్, సచిన్, ధోనీ వంటి మ్యాచ్ విన్నర్లు కూడా జట్టులో లేరు. ప్రస్తుతం విరా ట్ కోహ్లి, కెప్టెన్ రోహిత్ శర్మలు మాత్రమే అనుభవజ్ఞులైన ఆటగాళ్లుగా ఉన్నారు. మిగతావారు ఉన్నా వారికి తగినంత అనుభవం లేదు. ఇలాంటి స్థితిలో వరల్డ్‌కప్ వంటి మెగా టోర్నమెంట్‌లో ట్రోఫీని సాధించడం టీమిండియాకు శక్తికి మించిన పనిగానే చెప్పక తప్పదు. అంతేగాక చాలా ఏళ్లుగా భారత్ ఐసిసి టోర్నమెంట్‌లలో పేలవమైన ప్రదర్శనతో నిరాశ పరుస్తోంది. రెండు టి20 వరల్డ్‌కప్‌లతో పాటు వన్డే ప్రపంచకప్‌లో కూడా చెత్త ఆటతో ఉసురు మనిపించింది. తాజాగా ఇటీవలే ఆస్ట్రేలియాతో జరిగే డబ్లూటిసి కప్ ÷నైల్లో కూడా పేలవమైన ఆటను కనబరిచింది. ఘోర పరాజయంతో కోట్లాది మంది అభిమానుల ఆశలపై నీళ్లు చల్లింది. ఐపిఎల్ రాకతో టీమిండియా ఆటగాళ్లలో దూకుడు పెరిగింది. అయితే టెస్టులు, వన్డే ఫార్మాట్‌లకు వచ్చే సరికి ఈ దూకుడు ప్రతికూలంగా మారుతోంది. టి20లలో యువ ఆటగాళ్లు బాగానే ఆడుతున్నా వన్డే లు, టెస్టులకు వచ్చే సరికి తేలిపోతున్నారు. ఇది జట్టుకు అతి పెద్ద సమస్యగా మారింది. టి20 ఫార్మాట్‌లో ఆకాశమే హద్దుగా చెలరేగి పోతున్న సూర్యకుమార్ యాదవ్ వన్డేలకు వచ్చే సరికి పూర్తిగా తేలిపోతున్నాడు. వరుస అవకాశాలు లభిస్తున్నా దాన్ని సద్వినియోగం చేసుకోలేక పోతున్నాడు. వన్డేల్లో అతని ఆట తీరు అంతంత మాత్రంగానే ఉంది.

ఇక కోహ్లి, కెఎల్ రాహుల్, శ్రేయస్ అయ్య ర్, కెప్టెన్ రోహిత్ శర్మ, అక్షర్ పటేల్ తదితరులు కూడా పెద్దగా ప్రభావం చూపలేక పోతున్నారు. వరల్డ్‌కప్ మరి కొన్ని నెలల సమయం మాత్రమే ఉన్న పరిస్థితుల్లో టీమిండియా ప్రదర్శన జట్టు యజమాన్యానికి కలవర పరుస్తోంది. మరోవైపు జట్టు ఆటతీరుపై గవాస్కర్, సెహ్వాగ్, కపిల్‌దేవ్, గంభీర్, గంగూలీ, వెంగ్‌సర్కార్ వంటి మాజీ దిగ్గజాలు సయితం ఆందోళన వ్యక్తం చేస్తున్నారు ఇప్పటికైనా.

# విజయాన్ని ఎంజాయ్ చేసిన కమిన్స్

## బ్యాటూ,హెల్మెట్ వదిలేసి గంతులు



బర్మింగ్‌హామ్,జూన్21 : ఇంగ్లండ్‌తో జరిగిన తొలి యాషెస్ టెస్టులో ఆస్ట్రేలియా ఉత్కంఠ విజయాన్ని నమోదు చేసింది. అయిదో రోజు చివరి సెషన్‌లో కెప్టెన్ ప్యాట్ కమ్మిన్స్( ఖజీబి అబీపప తిని) అద్భుతమైన ఆటతీరుతో ఆకట్టుకున్నాడు. దాదాపు ఓటమి ఖాయం అనుకున్న సమయంలో.. కమ్మిన్స్ అసాధారణ రీతిలో ఆసీస్‌కు విక్టరీని అందించాడు. కమ్మిన్స్, లియాన్ ఇద్దరూ కలిసి 9వ వికెట్‌కు అజేయంగా 55 రన్స్ జోడించి అనూహ్య విజయాన్ని రికార్డు చేశారు. విన్నింగ్ రన్ కొట్టిన కమ్మిన్స్ ఆ సంబరాన్ని ఫుల్ ఎంజాయ్ చేశాడు. విక్టరీ రన్ తీసిన సమయంలో.. కమ్మిన్స్ తన చేతుల్లో ఉన్న బ్యాట్‌ను వదిలేశాడు. హెల్మెట్‌ను కూడా తీసి పడేశాడు. ఆ జోష్‌లోనే లియాన్‌ను తన చేతులతో ఎత్తుకున్నాడు. అపూర్వ శైలిలో విజయాన్ని నమోదు చేసిన కమ్మిన్స్ తన సంతోషాన్ని పంచుకున్నాడు. కమ్మిన్స్ విక్టరీ రన్ తీస్తూ ఎంజాయ్ చేసిన వీడియో ఇదే.

# ఆసియా క్రీడల్లో సహజకు చోటు



న్యూఢిల్లీ,జూన్21 : ప్రతిష్ఠాత్మక ఆసియా క్రీడల్లో పాల్గొనే భారత టెన్నిస్ జట్టులో తెలుగమ్మాయి సహజ యామ్లపల్లి చోటు దక్కించుకుంది. ఈ ఏడాది సెప్టెంబర్‌లో హాంగ్జూ వేదికగా ఆసియా గేమ్స్ జరుగనుండగా.. దీని కోసం అఖిల భారత టెన్నిస్ సమాఖ్య (ఐటా) మంగళవారం 12 మందితో కూడిన బృందాన్ని ప్రకటించింది. పురుషుల విభాగంలో వెటరన్ ప్లేయర్ రోహన్ బోపన్నతో పాటు సుమిత్ నాగల్, శశికుమార్, రామ్‌కుమార్, యూకీ బాంబ్రీ, సాకేత్ మైనేనీ జట్టులో చోటు దక్కించుకున్నారు. మహిళల విభాగంలో అంకితారైనా, కర్మన్‌కౌర్, రుతుజ, వైదేహీ, ప్రార్థనతో కలిసి సహజ బరిలోకి దిగనుంది. 2018 జకార్తా ఆసియా క్రీడల టెన్నిస్‌లో మనవాళ్లు మూడు పతకాలు (ఒక స్వర్ణం, 2 కాంస్యాలు) సాధించిన విషయం తెలిసిందే.

# యాషెస్ సీరిస్‌లో ఆసిస్ తొలి విజయం

- ఓటమి నుంచి గెలుపు బాట పట్టించిన కమిన్స్
- రెండు వికెట్ల తేడాతో ఇంగ్లండ్‌కు షాక్
- ఆసీస్ రెండో ఇన్నింగ్స్ 282/8



బర్మింగ్‌హామ్,జూన్21 : అసలు సిసలు టెస్టు మజా అంటే ఏమటో ఆస్ట్రేలియా రుచిచూపిస్తోంది. మొన్నటికి మొన్న ఇండియాపై నెగ్గిన ఈ జట్టు తన హవాను కొనసాగించది. యాషెస్ తొలి మ్యాచ్ సంచలన రీతిలో ఆరంభమై.. అదే రీతిన ముగిసింది. 281 పరుగుల భారీ ఛేదనలో ఆసీస్ 227 పరుగులకే 8 వికెట్లు కోల్పోయిన వేళ.. ఇక ఓటమి ఖాయమేననిపించింది. ఎందుకంటే అప్పటికి మరో 54 పరుగులు చేయాల్సి ఉండగా.. క్రీజులో ఓ స్పెషలిస్ట్ బ్యాటర్ కూడా లేదు. అటు ఇంగ్లండ్ ఆటగాళ్లు కూడా తమదే విజయమనే భావనలో కనిపించారు. కానీ ఆసీస్ కెప్టెన్ ప్యాట్ కమిన్స్ (73 బంతుల్లో 4 ఫోర్లు, 2 సిక్సర్లతో 44 నాటౌట్) మాత్రం ఆశలు వదులుకోలేదు. తొమ్మిదో వికెట్‌కు లియాన్ (16 నాటౌట్)ను అండగా చేసుకుని ఏకంగా 55 పరుగులు సాధించడంతో ఎడ్జ్‌బాస్టన్ మైదానంలో అపూర్వ దృశ్యం చోటు చేసుకుంది. గెలుపు ఖాయమనుకున్న ఇంగ్లండ్‌కు 2 వికెట్ల తేడాతో ఓటమిపాలు కాగా.. 1-0తో సిరీస్‌లో ఆసీస్‌కు ఆధిక్యం దక్కింది. మరోవైపు తొలి ఇన్నింగ్స్‌ను అనూహ్యంగా మొదటి రోజే డిక్లేర్ చేయడం ఇంగ్లండ్‌ను చావుదెబ్బ తీసింది. ఖవాజా (66), గ్రీన్ (28) రాణించడంతో ఆసీస్ రెండో ఇన్నింగ్స్‌లో 8 వికెట్లకు 282 పరుగులు చేసి గెలిచింది. మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్‌గా ఖవాజా నిలిచాడు. ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్‌లో 393/8 స్కోరుతో డిక్లేర్ చేయగా.. రెండో ఇన్నింగ్స్‌లో 273 పరుగులు చేసింది. ఆసీస్ తొలి ఇన్నింగ్స్‌లో 386 పరుగులు చేసింది. అంతకుముందు వర్షం కారణంగా తొలి సెషన్ పూర్తిగా తుడిచిపెట్టుకుపోయింది. ఈ కారణంగా మ్యాచ్‌కు 67 ఓవర్లే మిగిలాయి. 107/3 ఓవర్‌నైట్ స్కోరుతో ఆసీస్ రెండో ఇన్నింగ్స్ ఆరంభించగా.. ఖవాజా నిలకడగా ఆడాడు. మరో ఎండ్‌లో బోలాండ్ (20), హెడ్ (16) వికెట్లను త్వరగానే కోల్పోవడంతో టీబ్రేక్ సమయానికి జట్టు 183/5తో నిలిచింది. చివరి సెషన్‌లో ఆసీస్ విజయానికి మరో 98 పరుగుల దూరంలో నిలిచింది. అప్పటికి క్రీజులో ఖవాజా, గ్రీన్ సైతం ఉన్నారు. దీంతో ఆట మరింత ఆసక్తిని రేపింది. కానీ సెషన్ ఆరంభమైన కాసేపటికే గ్రీన్ వికెట్‌ను రాబిన్సన్ తీయడంతో పాటు ఓపిగ్గా క్రీజులో నిలిచిన ఖవాజాను స్టోక్స్ బౌల్డ్ చేశాడు. ఆరో వికెట్‌కు వీరి మధ్య 49 పరుగుల భాగస్వామ్యం జత చేరింది. అటు అలెక్స్ క్యారీ (20) 50 బంతులు ఎదుర్కొన్నా రూట్‌కు రిటర్న్ క్యాచ్ ఇవ్వడంతో ఇంగ్లండ్ శిబిరంలో సంబరాలు మిన్నంటాయి. ఇక ఇదే జోరులో చివరి రెండు వికెట్లను టపటపా పడగొట్టవచ్చని భావించారు. కానీ ఇంగ్లండ్ అంచనాలు తప్పాయి. లియాన్ సహకారంతో కెప్టెన్ కమిన్స్ ఒంటరి పోరాటం చేసి వణుకు పుట్టించాడు. ఎక్కువగా తనే స్ట్రయిక్ తీసుకుంటూ వేగంగా పరుగులు రాబట్టాడు. రూట్ ఓవర్‌లో రెండు భారీ సిక్సర్లతో 14 రన్స్ సాధించి ఆటను మలుపు తిప్పాడు. ఇక 84వ ఓవర్‌లో లియాన్ ఇచ్చిన క్యాచ్‌ను స్టోక్స్ వదిలేయగా అదే ఓవర్‌లో కమిన్స్ ఫోర్ బాదాడు. దీంతో సమీకరణం 13 ఓవర్లలో 30 పరుగులకు చేరింది. ఈ దశలో లి యాన్ మరో క్యాచ్‌ను కీపర్ బెయిర్‌స్టో అందుకోలేకపోయాడు. రిస్కీ షాట్ల కు వెళ్లకుండా ఆచితూచి ఆడుతూ ఇద్దరూ లక్ష్యాన్ని కుదిస్తూ వెళ్లారు. అలా గే 90వ ఓవర్‌లో లియాన్ అద్భుత ఫోర్‌తో ఒత్తిడి తగ్గించాడు. దీంతో సమీకరణం ఏడు ఓవర్లలో ఐదు పరుగులకు మారగా.. కమిన్స్ ఓ ఫోర్ తోమ్యాచ్‌ను ముగించడంతో ఆసీస్ శిబిరంలో ఆనందోత్సాహాలు మిన్నంటాయి.

PRINTED AND PUBLISHED BY V.NARSINGAM, ON BEHALF OF CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE.
EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL 2021/81092,PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com

# జిల్లా వ్యాప్తంగా అమరుల సంస్మరణ దినోత్సవం ఘనంగా నిర్వహించాలి

## కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా

జగిత్యాల జూన్ 21 (ప్రజామంటలు): తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా గురువారం జిల్లా వ్యాప్తంగా అమరుల సంస్మరణ దినోత్సవం ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా అన్నారు. బుధవారం రోజున రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఏ.శాంతి కుమారీ జిల్లా కలెక్టర్లు, వివిధ విభాగాల ఉన్నతాధి కారులతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా సి.ఎస్ మాట్లాడుతూ.... గురువారం జరిగే అమర వీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా అన్ని జిల్లాలలో అమర వీరల కుటుంబాలను ఘనంగా సన్మానించాలని, గ్రామాలలో ఉన్న అమర వీరుల స్థూపాల వద్ద శ్రద్ధాంజలి ఘటించాలని సి.ఎస్ తెలిపారు. ఇప్పటి వరకు రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను అధికారులు సమన్వయంతో విజయవంతం చేశారని జిల్లా కలెక్టర్లను, వివిధ విభాగాల అధికారులను, ప్రభుత్వ సిబ్బందిని సి.ఎస్ అభినందించారు. ప్రతి గ్రామంలో ఉదయం 11 గంటలకు సమావేశమై, అమరులకు శ్రద్ధాంజలి ఘటించి, మౌనం పాటించాలని ఆమె పేర్కొన్నారు. ఈ సందర్భంలో అమరుల సంస్మరణ తీర్మానం, ఇదే విధంగా రాష్ట్రంలోని అన్ని



మున్సిపాలిటీలు, మండల పరిషత్తులు, కార్పొరేషన్లు, జిల్లా పరిషత్తులలో శ్రద్ధాంజలి ఘటించి, రెండు నిమిషాలు మౌనం పాటించాలని, నిర్ణీత ఫార్మాట్ లో అమరుల సంస్మరణ తీర్మానాలు చేయాలని ఆమె తెలిపారు. రాష్ట్రంలోని అన్ని విద్యాలయాల్లో ప్రార్థనా సమావేశంలో అమరుల స్మృతిలో 2 నిమిషాలు మౌనం పాటించి, వారి త్యాగాలను ప్రస్తుతించాలని సి.ఎస్. తెలిపారు. అనంతరం జిల్లా అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ%ా% స్థానిక అమరవీరుల స్థూపం వద్ద గురువారం ఉదయం 11 గంటలకు సంస్మరణ దినోత్సవం కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు చేయాలని, జిల్లాలోని ప్రజా ప్రతినిధులు, అధికారులు, ఉద్యోగులు, ప్రభుత్వ, ప్రైవేటు విద్యా సంస్థల విద్యార్థులు, ప్రజలు, అమర వీరుల కుటుంబాలు ఇట్టి కార్యక్రమంలో పాల్గొనే విధంగా ఆహ్వానించాలని అన్నారు. మునిసిపాలిటీ, మండల పరిషత్తు, జిల్లా పరిషత్తు లలో శ్రద్ధాంజలి ఘటించి, రెండు నిమిషాలు మౌనం పాటించాలని అందుకు ఏర్పాట్లు పూర్తి చేయాలని అన్నారు. అమరుల సంస్మరణ తీర్మానాలు చేయాలని తెలిపారు. ఉదయం 9 గంటలలోపే పూర్తిచేయాలని సూచించారు. పాఠశాలలు, కళాశాలలు, యూనివర్సిటీలు, సంక్షేమ హాస్టళ్లు, కేజిబివీ పాఠశాలల విద్యార్థులచే మౌనం పాటించి, సందర్భాన్ని వివరించాలని తెలిపారు. ఇట్టి కార్యక్రమాలలో ప్రతీ ఒక్కరినీ భాగస్వాములు చేయాలని అన్నారు. ఈ టెలీ కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్లు మంద మకరంద, బి.ఎస్. లత, డీఈఓ జగన్ మోహన్ రెడ్డి, డి అర్ డి ఓ లక్ష్మి నారాయణ, డిపిఓ దేవరాజు, జెడ్పి సిఈఓ రామాంజనేయులు, కలెక్టరేట్ పరిపాలన అధికారి నాగార్జున, మునిసిపల్ కమీషనర్స్, తదితరులు పాల్గొన్నారు.

## దశాబ్ది ఉత్సవాల పేరిట కోట్ల రూపాయల ప్రజాధనం వృధా



జనగామ జూన్ 21 (ప్రజామంటలు): దశాబ్ది ఉత్సవాల పేరిట కోట్ల రూపాయల ప్రజా ధనాన్ని వృధా చేస్తున్నారని ఎన్.ఎస్.యు.ఐ. జనగామ జిల్లా అధ్యక్షులు చిలువేరు అభిగౌడ్ అన్నారు. గాడిపల్లి శిరీష అరవింద్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన ఎన్.ఎస్.యు.ఐ. ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అభిగౌడ్ మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్రంలో అస్సలు విద్యా వ్యవస్థను సర్వ నాశనం చేశారని అన్నారు. తెలంగాణ ఎడ్యుకేషనల్ డే అనే పేరుతో విద్యార్థులని మోసం చేస్తూ కార్యక్రమం నిర్వహించడం చాలా సిగ్గు చేటన్నారు. కాంగ్రెస్ పార్టీ హయాంలో అన్ని వర్గాల ప్రజలకి మేలు జరిగిందని, ఇప్పుడున్న ప్రభుత్వాలు ప్రజలకు మేలు చేయకపోగా ప్రజలని దోచుకు తింటున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీని భారి మెజారిటీతో గెలిపించి సామాజిక బాధ్యత వహించలన్నారు. విద్యార్థులలో ప్రతిభ బయటకి తీసుకురావడానికి హైదరాబాద్ యూత్ డిక్లరేషన్ స్ఫూర్తిగా ఏర్పాటు చేసిన రాజీవ్ గాంధీ యూత్ ఆన్ లైన్ క్విజ్ కాంపిటీషన్ లో విద్యార్థులు యువకులు అధిక సంఖ్యలో రిజిస్టర్ అయ్యి ఎక్కువ మొత్తంలో బహుమతులు గెలుచు కోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు బిర్రు నర్సింహులు, ఉపాధ్యక్షులు బండ విజయ్, యూత్ నాయకులు ఎర్ర ప్రశాంత్, ఎన్.ఎస్.యు.ఐ. నాయకులు మచ్చ కార్తిక్, అఖిలేష్, సంపత్, అజయ్, కిరణ్, సృజన్, వినయ్ పాల్గొన్నారు.

## పద్మారావు నగర్ పార్కులో యోగా డే సెలబ్రేషన్స్



సికింద్రాబాద్ జూన్ 21 (ప్రజామంటలు): పద్మారావునగర్ 9వ ఇంటర్నేషనల్ యోగా దినోత్సవం సందర్భంగా పార్కులో యోగా డే వేడుకలను నిర్వహించి, యోగా గురువులు కృష్ణ, గాంధీ, కృష్ణ యాదవ్ లను శిష్యులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పార్కులో భారతీయ యోగ సంస్థాన్, ఇతర యోగా శిక్షణ బృందాల ఆధ్వర్యంలో యోగ సాధన జరిగింది. కార్యక్రమంలో స్థానిక నాయకులు గుర్రం పవన్ కుమార్, వెంకటేశన్ రాజు, ఏసూరి మహేశ్, ముక్క శ్రీనివాస్, బాల్ రెడ్డి పాల్గొన్నారు.

## దశాబ్ది దగా నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

### డీసీసీ అధ్యక్షుడు లక్ష్మణ్ కుమార్ పిలుపు

ధర్మపురి జూన్ 21 (ప్రజామంటలు): ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ పిలుపు మేరకు గురువారం తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న దశాబ్ది ఉత్సవాలకు నిరసనగా దశాబ్ది దగా నిర్వహించ నున్న నిరసన కార్యక్రమాన్ని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పార్టీ శ్రేణులు పాల్గొని విజయవంతం చేయాలని జగిత్యాల జిల్లా డిసిసి అధ్యక్షులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పిలుపు నిచ్చారు. బుధవారం ఆయన క్యాంప్ కార్యాలయం లో ఏర్పాటు చేసిన మీడియా ప్రతినిధుల సమావేశంలో లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ.... గురువారం ఉదయం 9 గంటలకు నంది విగ్రహం నుండి గాంధీ విగ్రహం మీదుగా ఎమ్మార్వో ఆఫీస్ వరకు ర్యాలీగా వెళ్లి నిరసన తెలపడం జరుగుతుంద న్నారు. తెలంగాణ ప్రభుత్వం దశాబ్ది ఉత్సవాల పేరిట ప్రభుత్వ సొమ్మును దుర్వినియోగం చేస్తున్నదని, పండించిన ధాన్యాన్ని అమ్ముకోవడానికి కేంద్రాల వద్ద రైతులు నానా ఇబ్బందులు పడుతుంటే దశాబ్ది ఉత్సవాల పేరిట సంబరాలు చేసుకుంటున్నారని విమర్శించారు. మిల్లర్లు కటింగ్ పేరిట రైతుల కష్టాన్ని దోచుకుంటున్నా, మంత్రి కొప్పుల ఈశ్వర్ కనీసం స్పందించరన్నారు. తలాపున గోదావరి ఉండి ధర్మపురి ప్రజానీకానికి తాగడానికి నీళ్ళు అందకున్నా, విద్యుత్ సరఫరా విషయంలో ప్రజలు ఇబ్బందులు పడుతున్నా వాటి గురించి మంత్రి పట్టించుకోరన్నారు. వరదలకు రోల్లవాగు కట్టతేగి రైతులు నష్టపోతే వారికి ఇప్పటి వరకు



ఎటువంటి నష్ట పరిహారం ఇవ్వలేదని, బి.ఆర్.ఎస్ నాయకుల రోల్ల వాగు పర్యటన కేవలం విహార యాత్ర లాగా మాత్రమే కనిపిస్తున్న దన్నారు. మంత్రి ఈశ్వర్ ఇథనాల్ ప్రాజెక్టు గురించి ఐదు గ్రామల ప్రజలతో సభను నిర్వహించి అభిప్రాయ సేకరణ చేపట్టాలని డిమాండ్ చేశారు. ధర్మపురి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సంగనబట్ల దినేష్, బ్లాక్ కాంగ్రెస్ 1 అధ్యక్షులు కుంట సుధాకర్, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సింహారాజు ప్రసాద్, ధర్మపురి మండల యూత్ అధ్యక్షులు రాందెని మొగిలి, ధర్మపురి మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు వేముల రాజేష్, కస్తూరి శ్రీనివాస్, సీపతి సత్యనారయణ, రఫియొద్దిన్, సుముక్ అశెట్టి శ్రీనివాస్, స్తంభం కాడి గణేష్, అయ్యోరీ మహేష్, అప్పం తిరుపతి, అప్పం శ్రవణ్, శ్రీహరి యూత్ సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

## ఆరె కుల సంక్షేమ సంఘం విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు



ఎల్కతుర్తి జూన్ 21 (ప్రజామంటలు): మండల కేంద్రంలోని ఆరెకుల సంక్షేమ సంఘం మండల కమిటీ, ఆధ్వర్యంలో, ఎల్కతుర్తి లోని ఎస్ ఏం ఆర్ గార్డెన్ లో ,ఆరెకుల సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు కుడితాడి రాజు అధ్యక్షతన మండలంలోని పదవ తరగతి మరియు ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులైన ఆరెకుల సంక్షేమ సంఘం విద్యార్థిని,విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలతో సత్కరించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా జిల్లా అధ్యక్షులు హిం గే శివాజీ, జిల్లా ఉపాధ్యక్షులు సుకిని సుధాకర్ రావు హింగే భాస్కర్ పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా హింగే భాస్కర్ మాట్లాడుతూ, చదువుకు ఆర్థిక స్తోమత అడ్డుకాకూడదు అని, ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని ముందుకు సాగాలని, అందుకు తమవంతు సహకారం అందిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. విద్యార్థులు చదువుతోపాటు సంస్కారంను కూడా అలవాటు చేసుకొని, తల్లిదండ్రులను గౌరవిస్తూ, ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు. ఈ సందర్భంగా మండలంలోని విద్యార్థిని, విద్యార్థులను శాలువా మెమెంటో లతో సత్కరించారు. ఈ సమావేశంలో మండల ప్రధాన కార్యదర్శి, హింగే రవీందర్, గ్రామ శాఖ అధ్యక్షులు రవి, ఫిరోజ్, నర్సింగరావు, మల్లయ్య, కిషన్ రావు, ఎనుకమూరి బిక్షపతి, సూపినే రామచంద్రరావు, మరియు గ్రామాలలోని అధ్యక్ష, కార్యదర్శులు, విద్యార్థిని, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నేతల ముందస్తు అరెస్టు



హైదారాబాద్ జూన్ 21 (ప్రజామంటలు): నగరంలో మంత్రి కేటీఆర్ పర్యటన నేపథ్యంలో పలువురు కాంగ్రెస్ నేతలను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసి, ముందుగా వన్ టౌన్, టూ టౌన్, 3 టౌన్ లకు తరలించి అనంతరం పిటిసి లో నిర్బందించడం జరిగింది. పోలీసులు అరెస్టు చేసి పిటిసి కి తరలించిన వారిలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు వైద్యుల అంజన్ కుమార్, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పడాల రాహుల్, కరీంనగర్ అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అబ్దుల్ రెహమాన్, మాచర్ల ప్రసాద్, ఖలీం ఉన్నారు.

## కొండగట్టు దేవస్థాన చోరీ కేసులో నిందితులపై పీడి యాక్ట్ అమలు

### చర్లపల్లి జైల్లో నిందితులకు పిడి యాక్ట్ ఉత్తర్వులు అందజేసిన మల్యాల సి.ఐ బిళ్ళ కోటేశ్వర్

జగిత్యాల సిరిసిల్ల జూన్ 21 (ప్రజామంటలు): జిల్లా మల్యాల మండలం, కొండగట్టు దేవస్థానంలో కొద్ది నెలల క్రితం చోరికి పాల్పడిన నిందితులపై బుధవారం పిడి అక్ట్ అమలు చేయడం జరిగింది. కర్ణాటక రాష్ట్రానికి చెందిన రామ్ శెట్టి జాదవ్, బాలాజీ రాథోడ్, విఠల్ రావులపై పిడి అక్ట్ నమోదు చేసి ఉత్తర్వుల కాపీ ని మల్యాల సి.ఐ. బిళ్ళ కోటేశ్వర్, ఎస్.ఐ. అశోక్ పీడీ యాక్ట్ ఉత్తర్వుల కాపీని నిందితులకు చర్లపల్లి జైలు అందజేయడం జరిగింది. పై నిందితులు దొంగతనాలకు పాల్పడుతూ సాధారణ ప్రజల మనసుల్లో భయాందోళనను సృష్టిస్తూ శాంతిభద్రత లకు విగాధం కలిగిస్తూ ప్రజా జీవనంపై ప్రతికూల ప్రభావం కలిగిస్తూ మరియు ప్రజల మనసుల్లో భయాందోళనలు సృష్టించి శాంతి భద్రతలకు మరియు సామాజిక శాంతికి భంగం కలిగిస్తున్నారు. ఇట్టి నిందితులపై గతంలో దొంగతనం కేసులు నమోదు కావడం జరిగింది. భవిష్యత్తులో ఇంకా ఎవరైనా దొంగతనాలు చేసినా జనాలను భయభ్రాంతులకు గురిచేసిన వారిపై పిడి యాక్ట్ అమలు చేయడం జరుగుతుందని మల్యాల సిఐ




కోటేశ్వర్ తెలిపారు. నియంత్రణ చట్టం 1986 (చట్టం సంఖ్య 1/1986), తెలంగాణా నియంత్రణ చట్టం ( సవరణ చట్టం సంఖ్య 13/2018) ప్రకారం వీరు నేరాలకు పాల్పడే నేరస్తునిగా నిర్ధారించి, వీరి బారి నుండి ప్రజలను రక్షించాలన్న ఉద్దేశ్యంతో తేది 21-06-2023 రోజున ఇతని పై గౌరవ జగిత్యాల జిల్లా కలెక్టర్ గారి ఉత్తర్వుల ప్రకారం పి.డి. యాక్ట్ పెట్టడం జరిగింది. చర్లపల్లి జిల్లా జైలు అధికారి సమక్షంలో మల్యాల సి.ఐ కోటేశ్వర్, మల్యాల ఎస్.ఐ. అశోక్ పిడి యాక్టు ఉత్తర్వులు అందించడం జరిగింది. ఈ పీడీ యాక్ట్ ను అమలు చేయడంలో కీలక పాత్ర పోషించిన అధికారులను జిల్లా ఎస్పీ ఎగ్గడి భాస్కర్ అభినందించారు.

## జగిత్యాల ప్రెస్ క్లబ్ కు వాటర్ కూలర్ అందించిన గల్ఫ్ గంగపుత్ర సంఘం




జగిత్యాల జూన్ 21 (ప్రజామంటలు): తెలంగాణ లో ఎన్నో సేవా కార్యక్రమాలతోపాటు గల్ఫ్ బాధితుల సమస్యలపై పోరాడుతున్న తెలంగాణ గల్ఫ్ గంగపుత్ర ఐక్యత సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జగిత్యాల ప్రెస్ క్లబ్ కు వాటర్ కూలర్ ను అందజేశారు. తెలంగాణ గల్ఫ్ గంగపుత్ర ఐక్యత సంక్షేమ సంఘం వ్యవస్థాపకులు సముద్రాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి జగిత్యాల ప్రెస్ క్లబ్ లో అధ్యక్షులు ఛీటి శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి మల్లారెడ్డి లకు అందజేశారు. సముద్రాల శ్రీనివాస్ మాట్లాడుతూ గల్ఫ్ బాధితుల సమస్యలపై తమవంతు పోరాటం చేస్తున్నామని మీడియా ద్వారా ఆయా సమస్యలను ప్రభుత్వానికి చేరేలా సహకరించాలని కోరారు. ఎన్.ఆర్.ఐ.పాలసీ అమలు కోసం పోరాటం ప్రదానమన్నారు. గల్ఫ్ గంగపుత్ర ఐక్యత సంక్షేమ సంఘం ద్వారా ఎన్నో ప్రజా సేవ కార్యక్రమాన్ని చేపట్టామని శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గల్ఫ్ గంగపుత్ర ఐక్యత సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ ఉట్నూరి రవి, బోర విశ్వనాథ్, జెల్ల సంతోష్ తోపాటు పాత్రికేయులు సంపూర్ణచారి, సిరిసిల్ల వేణుగోపాల్, వంశీ, మదన్, రాజుకుమార్, లక్ష్మణ్ రెడ్డి, నారాయణ రెడ్డి, ప్రభాకర్ తోపాటు పలువురు ఉన్నారు.

## భిక్షాటన చేస్తూ నిరసన




కోరుట్ల టౌన్ జూన్ 21 (ప్రజామంటలు): వర్షాకాలం మొదలు అయ్యింది దగ్గర ఉన్న చెరువు నిండి మత్తడి దుంకుతుంది అంతే ఆ వార్డుల ప్రజలకు ఇబ్బందులు మొదల య్యాయి. ఇది కోరుట్ల పట్టణంలోని రైల్వే బ్రిడ్జి వద్ద గల 10, 11 వార్డులలో వర్షాలు ఎక్కువగా కురిసినప్పుడు మద్దుల చెరువు నిండి నీటి ప్రవాహం వార్డులోని ఇళ్లకు చేరి అక్కడ ఉన్న ప్రజలకు ఇబ్బందులు కలుగు తున్నాయని మున్సిపల్ అధికారులకు ఎన్ని సార్లు విన్నవించుకున్నా పట్టించుకోవడం లేదని నిధులు లేవని నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అందువల్ల వార్డ్ ప్రజలం భిక్షాటన చేస్తూ కొంత డబ్బును జమ చేసి ఇస్తున్నామని, ఇప్పటికైనా అధికారులు చొరవ చూపి సమస్యకు పరిష్కారం చూపాలని మున్సిపల్ కమీషనర్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమం లో 11వ వార్డ్ కౌన్సిలర్ దాసరి సునీత, మాడవేణి నరేష్, పెండెం గణేష్, పీసరి నర్సయ్య, పోతుగంటి శ్రీనివాస్, గిన్నెల అశోక్ మరియు వార్డ్ ప్రజలు పాల్గొన్నారు.

## ప్రపంచ అలర్జీ వారోత్సవాల స్ఫూర్తి సూత్రాన్ని విడుదల చేసిన తెలంగాణ రాష్ట్ర డిజిపి అంజనీ కుమార్ ఐపిఎస్

### పావురాల వలన అతి భయంకరమైన ఫంగల్ ఇన్ఫెక్షన్స్

హైదరాబాద్ జూన్ 21 (ప్రజామంటలు): ప్రముఖ ఊపిరితిత్తుల స్పెషలిస్ట్, అలర్జీ సూపర్ స్పెషలిస్ట్ డాక్టర్ వ్యాకరణం నాగేశ్వర్ నేతృత్వంలో జాతీయ స్థాయిలో పావురాల రెక్కలు - పావురాల విసర్జన ఎలర్జీ నిర్ధారణ పరీక్షలు క్యాంపెయిన్ విడుదల చేసిన తెలంగాణ పోలీస్ బాస్.

### పర్యావరణ కాలుష్య వలన పెరుగుతున్న వివిధ రకాల ఎలర్జీ సమస్యలు:

మానవునికి సోకే అతి భయంకరమైన మూడవ ఎలర్జీగా పావురాల రెక్కలు - విసర్జన ఎలర్జీ, పరిశోధనలో నిర్ధారణ. ముందుగా కనుక్కో పోతే మళ్లీ కోలుకోలేని పరిస్థితుల్లో, ఊపిరితిత్తులు సర్వనాశనం.గాలి ఆడక ఉక్కిరి బిక్కిరై, ఊపిరితిత్తులు పని చెయ్యక, ప్రాణాపాయ స్థితిలో పోతున్నా రోగులు. పావురాలతో పెట్రేగుతున్న 40% అలర్జీలు, సర్వ నాశనం అవుతున్న ఊపిరితిత్తులు.... పావురాల విసర్జన (మలం)- పావురాల రెక్కల వలన వచ్చే రోగాలలో అధికులు పిల్లలే.... "పర్యావరణ కాలుష్య వలన ముదురుతున్న ఎలర్జీలు." 2023 ప్రపంచ అలర్జీ వారోత్సవాల దీన్ని పురస్కరించుకొని అంజన్ కుమార్ మాట్లాడుతూ.... పర్యావరణానికి ముప్పు మానవుల అశ్రద్ధ కారణ మని, ప్రతి ఒక్కరూ బాధ్యత తోని తన చుట్టూ తన పర్యావరణాన్ని కాపాడాలని, అది ఒక బాధ్యత తీసుకోవాలని తెలిపారు. పర్యావరణ పరిరక్షణ చేయనట్లయితే, రానున్న రోజుల్లో అధికముగా రోగాలు ప్రబలే అవకాశం ఉంటుందని, దీనివలన మానవాళికి ముప్పు అని వారు ఈ సందర్భంగా తెలిపారు. ప్రపంచ అలర్జీ వారోత్సవాలను పురస్కరించుకొని, హైదరాబాదులోని, అశ్విని ఎలర్జీ సెంటర్ లో, పావురాల వలన కలిగే, ప్రాణాంతకమైన వ్యాధి: హైపర్ సెన్సిటివిటీ నీమోనైటిస్ అలర్జీ. ప్రాథమిక వ్యాధి నిర్ధారణ అలర్జీ పరీక్షలు 1000 కి, ఉచితముగా నిర్ధారణ చేయనున్నట్లు అలర్జీ సూపర్ స్పెషలిస్ట్, పల్మనాలజిస్ట్ డాక్టర్ వ్యాకరణం నాగేశ్వర్ ఒక ప్రకటనలో తెలిపారు.

### పావురాల వలన సంభవించే ఎలర్జీ లక్షణాలు:

ర్ఘకాలంగా ఆయాసము, దీర్ఘకాలంగా దగ్గు తెమడ, ఒంటి పై దురదలు, సైనస్ ప్రాబ్లం, అధికముగా తుమ్ములు,ముక్కు కారడం, కంటి దురద, వంటి లక్షణాలు దీర్ఘకాలంగా బాధపడుతున్నట్లయితే, మందులు వాడిన అనంతరం, వ్యాధి లక్షణాలు మాత్రమే తగ్గి - మళ్లీ పునరావృతం అవుతుందని అయితే, ఇంటి పరిసర ప్రాంతాల్లో పావురాలు తాకిడి ఎక్కువగా ఉన్నట్లయితే, పావురాల వల్ల వచ్చిందని అనుమానించాల్సి ఉంటుందని డాక్టర్ వ్యాకరణం నాగేశ్వర్ తెలిపారు. చాలా మందికి పావురాల వలన అతి భయంకరమైన ఎలర్జీలు సంభవిస్తాయని తెలియదని, ఊపిరితిత్తులు నాశనం అవడమే కాకుండా, పావురాల వలన అతి భయంకరమైన ఫంగల్ ఇన్ఫెక్షన్స్ సోకి, అవి మెదడుకు వ్యాప్తి చెందే అవకాశం లేకపోలేదని డాక్టర్ వ్యాకరణం తెలిపారు. తెలంగాణ డిజిపి కార్యాలయంలో, 21 జూన్ 2023 న జరిగిన ప్రపంచ ఎలర్జీ వారోత్సవాల కార్యక్రమానికి అశ్వినీ అలర్జీ సెంటర్ తరఫున డాక్టర్ వ్యాకరణం నాగేశ్వర్, డాక్టర్ భగీరధి, డాక్టర్ ప్రవలిక, అలర్జీ న్యూట్రిషనిస్ట్ కావ్య శ్రీ, ఇమ్మునలజిస్ట్ స్టీఫెన్ సునీతి తదితరులు పాల్గొన్నారు. తెలంగాణ డిజిపి కి, జాతీయ పావురాల ఎలర్జీ క్యాంపెయిన్ పురస్కరించుకొని మొట్టమొదటి పావురాల రెక్కల- పావురాల విసర్జన పదార్థం ఎలర్జీ టెస్టింగ్ డాక్టర్ వ్యాకరణం నాగేశ్వర్ నిర్వహించారు. ఈ సందర్భంగా పర్యావరణ పరిరక్షణ దిశగా భారతదేశంలో మొట్టమొదటి సారి హ్యూమన్ వేస్ట్ మేనేజ్మెంట్ అండ్ క్లైమేట్ చేంజ్ నిపుణులు శ్రీ అబిజిత్ జయంతి పాల్గొన్నారు. భారతదేశంలో జాతీయ స్థాయిలో పర్యావరణ పరిరక్షణకు కొరకు వివిధ కార్యక్రమాల పై డిజిపి అడిగి తెలుసుకున్నారు. భారతదేశంలో మొట్టమొదటిసారిగా ఇటువంటి పావురాల హైపర్ సెన్సిటివిటీ నీమోనైటిస్ అలర్జీ- జాతీయ క్యాంపెయిన్ హైదరాబాదులో తొలిసారి సారి ప్రారంభం కానున్నది. పావురాల అలర్జీ నిర్ధారణకు నమోదు చేసుకోవాల్సిన వారు 7032000563 నెంబర్ కు వాట్సప్ ద్వారా- పేరు వారి ప్రాంతము - వారి మొబైల్ నెంబర్ పంపినట్లయితే, అశ్విని వైద్య సిబ్బంది, వారికి ఫోను చేసి వైద్య పరీక్ష అపాయింట్మెంట్ నమోదు చేసుకుంటారు.

## అడ్మిషన్ల కోసం ప్రచారం

మెటుపల్లి జూన్ 21 (ప్రజామంటలు): స్థానిక కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బూర్ల చంద్రశేఖర్ ఆదేశాల మేరకు జగిత్యాల జిల్లా మెట్ పల్లి పట్టణంలో గల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో "దోస్త్" ద్వారా అడ్మిషన్ల కోసం బుధవారం రోజున కరపత్రాల ద్వారా ఆ కళాశాల సిబ్బంది విస్తృతంగా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల సిబ్బంది సంయుక్తంగా పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంతో పాటు ప్రైవేట్ ఆటోలపైన, కరెంటు స్తంభాలపైన, టేలాల పైన,ఇతర గోడలపైన ప్రచార కరపత్రాలను అతికించారు.2023-2024 విద్యా సంవత్సరానికి గాను ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అధిక సంఖ్యలో విద్యార్థులు అడ్మిషన్లు తీసుకోవాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది లక్ష్మీ నారాయణ, బాబు తదితరులు పాల్గొన్నారు.

## ఈ-పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్ల ఆక్రమాలు

### స్పందించని అధికారులు

హుజురాబాద్ జూన్ 21 (ప్రజామంటలు): హుజురాబాద్ మండలంలోని 19 గ్రామ పంచాయతీలకు గాను ఐదుగురు ఈ-పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్లను ఎటువంటి నియామక పత్రాలు లేకుండా డిపిఓ, డిఎల్పిఓ వీరిని నియమించడం జరిగింది. ఈ పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్లుగా పనిచేస్తున్న వీరు గ్రామంలో జనన ,మరణ, మ్యారేజ్ సర్టిఫికెట్, నో డ్యు సర్టిఫికెట్స్ బిల్డింగ్ పర్మిషన్ కోసం మరియు ఏదేని సర్టిఫికేట్ కోసం పోతే వారి నుంచి ఒక్కొక్క సర్టిఫికెట్ కు 1000 నుంచి 2000 రూపాయల వరకు వసూలు చేస్తూ ఇష్టం వచ్చినట్లుగా మాట్లాడుతూ.... పంచాయితీ కార్యదర్శుల అండ చూసుకొని ప్రజల నుంచి డబ్బులు వసూలు చేస్తున్నారు ఇట్టి విషయం కూడా గతంలో పై అధికారులకు చెప్పిన కూడా వారి పైనా ఎటువంటి చర్యలు తీసుకోలేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వారిపై చర్యలు తీసుకోవాలని వివిధ గ్రామాల ప్రజలు, భాదితులు కోరుతున్నారు.

## పెందోట బాల సాహిత్య పురస్కారాలు

2022 సం.లో ప్రచురించిన బాల సాహిత్య గ్రంథాల కవులు, రచయితలకు ఆహ్వానం.
వివరాలు: 1. బాల కథా సంపుటి, 2. బాల గేయ సంపుటి, 3. బాల సాహిత్య సంకలనం బాల కవులు రాసినవి పంపగలరు.మొత్తం 6 పురస్కారాలుచివరి తేది: 25-6-2023
2 పుస్తకాలను పెందోట వెంకటేశ్వర్లు, ఇం.నెం. 17-128/3 శ్రీ నగర్ కాలనీ, సిద్దిపేట - 502103 కు పంపగలరు.శ్రీ వాణి సాహిత్య పరిషత్తు పెందోట బాల సాహిత్య పీఠము, సిద్దిపేట. 9440524546.